
నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
ఆదివారం 16-3-2025 పేజీలు 14
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



# విద్యార్థుల అభ్యున్నతికి చదువే మార్గం

-మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపు

-స్మార్ట్ క్లాస్‌రూమ్ కార్యక్రమానికి మంత్రి శ్రీకారం

-జిల్లాలోని 10 మోడల్ పాఠశాలల్లో అమలు



**విజయనగరం బ్యూరో, మార్చి 15 , మేజర్ న్యూస్ :**

ఏ వ్యక్తి అభ్యున్నతికైనా చదువే మార్గమని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. చదువే వారికి చక్కని భవిష్యత్తును అందిస్తుందని చెప్పారు. గంట్యాడ మండలం మధనాపురం మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాల నుంచి స్మార్ట్ క్లాస్ రూమ్ కార్యక్రమానికి ఆయన శనివారం శ్రీకారం చుట్టారు. ఎన్ఐటి పౌండేషన్ ఆధ్వర్యంలో ఇండస్ టవర్స్ లిమిటెడ్ రూపొందించిన ఈ కార్యక్రమాన్ని, జిల్లా వ్యాప్తంగా మొత్తం 10 పాఠశాలల్లో ఇక్కడినుంచే వర్చువల్ విధానంలో మంత్రి ప్రారంభించారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. నాంది పౌండేషన్ సమకూర్చిన స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ చదువు గొప్పదనాన్ని వివరించారు. ప్రభుత్వం విద్యార్థులకోసం ఎన్నో ఆధునిక సదుపాయాలను అందిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. స్మార్ట్ క్లాస్ రూమ్ విధానం ద్వారా డిజిటల్ అక్షరాస్యత, మాస్ కమ్యూనికేషన్, సైబర్ సర్వీసులు వృద్ధి చెందుతాయని చెప్పారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఈ పది పాఠశాలలు శిక్షణా కేంద్రాలుగా రూపొందుతాయని అన్నారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, ఆటలు, ఎన్‌సిసి, స్కౌట్స్ లాంటివాటిపై దృష్టి పెట్టాలని సూచించారు. దీనివల్ల వ్యక్తిగత క్రమశిక్షణ, శారీరక సామర్థ్యం పెరుగుతాయని చెప్పారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాన్ని సాధించాలని, దేశానికి ఒక ఆస్తిగా మారాలని మంత్రి పిలుపునిచ్చారు. ఇండస్ టవర్స్ ఆంధ్రప్రదేశ్ %ఈ% తెలంగాణా సర్కిల్ సిఈఓ దిలీప్ కుమార్ గంటా మాట్లాడుతూ, విద్యావిధానంలో మార్పు తేవడానికి, డిజిటల్ అక్షరాస్యత, సాంకేతిక పరిజ్ఞానాన్ని వృద్ధి చెందించడానికి ఈ విధానం దోహదపడుతుందని అన్నారు. స్మార్ట్ క్లాస్ రూమ్ కార్యక్రమం ద్వారా డిజిటల్ అంతరాన్ని తగ్గించడానికి, భవిష్యత్ తరాలకు సాధికారత కల్పించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఈఓ మాణిక్యంనాయుడు, సమగ్ర శిక్ష ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ రామారావు, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.రామకృష్ణారావు, సంస్థ భాగస్వామి ఆర్.రామ్మోహనరావు, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ ఆర్.రమేష్‌నాయుడు, మండల ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్, తహసీల్దార్ నీలకంటేశ్వర రెడ్డి, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# పేదవారి అవసరాలను గుర్తించడానికే పి4 సర్వే

**విజయనగరం బ్యూరో, మార్చి 15, మేజర్ న్యూస్ :**

పబ్లిక్, ప్రైవేటు , పీపుల్ పార్టిసిపేషన్ -పి 4 పేరుతో నిర్వహిస్తున్న సర్వే కేవలం పేదవారి అవసరాలను గుర్తించడానికే నని, సంక్షేమం ఆగిపోతుందేమోననే అపోహలు వద్దని రాష్ట్ర సెర్ప్ మరియు ఎం.ఎస్.ఎం.ఈ, ఎన్.ఆర్.ఐ వ్యవహారాల శాఖా మంత్రి కొండాల్లి శ్రీనివాస్ తెలిపారు. పి 4 సర్వే ద్వారా జిల్లాలో 20 శాతం పేదవారికి ఎలాంటి అవసరాలు ఉన్నాయో గుర్తించి వారికి చేయూత నివ్వడం జరుగుతుందని తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో పి4 సర్వే, స్వర్ణ ఆంధ్ర ఏ2047 లో భాగంగా నియోజకవర్గం అభివృద్ధికి విజన్ ప్లాన్ తయారీ పై మంత్రి, జిల్లా ప్రత్యేకాధికారి డా.ఏ.బాబు ఆధ్వర్యం లో అధికారులతో చర్చ జరిగింది. ఈ కార్యక్రమం లో మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో పి 4 సర్వే 78 శాతం వరకు పూర్తయ్యిందని , మిగిలిన సర్వే మరో రెండు రోజుల్లో అధికారులు పూర్తి చేయాలనీ తెలిపారు. ప్రభుత్వం ఒంటరిగా అన్ని పనులు చేయలేదని, ప్రజల భాగస్వామ్యంతో పేదల అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోందని తెలిపారు. విజన్ ఆంధ్ర ఏ2047 ప్రణాళిక లో నియోజకవర్గం ప్రణాళిక తయారీ లో గజపతినగరం నియోజకవర్గం పై తయారు చేసిన మోడల్ ప్రణాళికను సి.పి.ఓ వివరించారు. విజన్ ఆంధ్ర ప్రణాళిక లో నున్న 10 సూత్రాలను, నియోజక వర్గం భౌగోళిక రూపం, వనరుల లభ్యత, సామజిక, ఆర్ధిక అభివృద్ధికి దోహద పడే అంశాలు, పంటలు , నీటి వనరులు , భౌతిక, సాంస్కృతిక, పర్యాటక అంశాలు, బలాలు, బలహీనతలు, అవకాశాలు, సవాళ్ళు స్వాట్ విశ్లేషణ తో , ఆర్ధిక ప్రణాళిక అభివృద్ధికి విజన్ ప్లాన్ తదితర అంశాల పై పవర్ పాయింట్ ద్వారా జిల్లా ప్రణాళికా అధికారి బాలాజీ వివరించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ గజపతినగరం నియోజకవర్గంలో ఆయిల్ పామ్ పంట అధికంగా ఉందని, పరిశ్రమ పెట్టడానికి అనేక మంది సిద్ధంగా ఉన్నారని, జిల్లా లో ఆయిల్ పామ్ పై సమగ్ర ప్రణాళిక ను తయారు చేయాలని తెలిపారు. అలాగే మామిడి కూడా ఎక్కువగా ఉందని, ఎన్ని ఎకరాల్లో, ఏ ఏ రకం వేస్తున్నారు, ఎంత ఉత్పత్తి వస్తోంది అనే అంశాల పై సమగ్ర నివేదిక ఇవ్వాలని తెలిపారు. ప్రతి పంటకు ఒక సమగ్ర ప్రణాళిక ఉండాలని అన్నారు. అందుబాటులోనున్న వనరులన్నిటినీ సామజిక, ఆర్ధిక అభివృద్ధికి మరల్చాలని తెలిపారు. ప్రతి



మండల కేంద్రం లో ఒక బిజినెస్ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి 2 ఎకరాల భూమిని గుర్తించాలని, ప్రతి శాఖద్వారా ఎం.ఎస్.ఎం.ఈ అభివృద్ధికి తగు ప్రణాళికలతో ముందుకు రావాలని సూచించారు. అన్ని వనరులను విశ్లేషించుకొని నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలనీ తెలిపారు. జిల్లాలో పర్యాటకాభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా తాటిపూడి జలాశయం వద్ద పర్యాటకుల కోసం సౌకర్యాలను కల్పించవలసి ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ స్పందిస్తూ తాటిపూడి వద్ద బోటు విహార యాత్ర ద్వారా 2 నెలల్లో 35 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందని, బోటింగ్ కు మంచి ఆదరణ లభిస్తోందని తెలిపారు. తాటిపూడి వద్ద నున్న కాటేజీల నిర్వహణకు ప్రైవేటు వారికి ఇచ్చి అభివృద్ధి చేయాలని ప్రణాళిక వేయడం జరిగిందన్నారు. చింతపల్లి బీచ్ వద్ద నున్న 3 కాటేజీలను పిపి మోడల్ లో అభివృద్ధి చేయడానికి , రహదారి అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. అలాగే రామతీర్థం లో టెంపుల్ టూరిజం క్రింద 10 కోట్లతో అభివృద్ధి చేయడానికి కూడా ప్రతిపాదనలు పంపామన్నారు. రామనారాయణం వద్ద నున్నచేరువు ను వి.ఆర్.డి.ఏ ద్వారా సుందరీకరించి, వాకింగ్ ట్రాక్ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు.

..మిగతా 2లో

# ప్లాస్టిక్ వాడొద్దు... క్యాన్సర్ బారిన పడొద్దు...

-స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రముఖుల హితవ



**విశాఖపట్టణం, మార్చి 15 :**

ప్లాస్టిక్ వస్తువులను వాడొద్దు... క్యాన్సర్ బారిన పడొద్దని రాజకీయ, అధికార ప్రముఖులు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర అజెండాలో భాగంగా శనివారం ఉదయం రైల్వే న్యూకాలనీ దరిలోని సుబ్బలక్ష్మి కల్యాణ మండపంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, మేయర్ గొలగాని హరివెంటక కుమారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, డిప్యూటీ మేయర్ కె. సతీష్, కార్పొరేటర్లు ఉష శ్రీ, రాజశేఖర్, ఇతర అధికారులు భాగస్వామ్యమై సామూహికంగా స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వామ్యం అవుతామని హామీ ఇచ్చారు.ఏఏసింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియపరచాలని, వాటి వినియోగాన్ని తగ్గించేందుకు గాను డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వస్త్రంతో లేదా నారతో తయారు చేసిన బ్యాగులను వినియోగించాలని సూచించారు. తను కూడా నార బ్యాగు వెంట తీసుకెళ్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు.ఏఏక్యాన్సర్ బారిన పడకుండా ఉండాలంట

..మిగతా 2లో

# అభివృద్ధి ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్టణం, మార్చి 15 మేజర్ న్యూస్:**

జిల్లాలో చేపట్టబోయే వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కొరకు నిర్దేశించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. జిల్లాలో చేపట్టనున్న రైల్వే, హెచ్.పి.సి.ఎల్, ఇరిగేషన్, విద్యుత్, ఐవోసీఎల్, జాతీయ రహదారులు, అంతర్గత రోడ్లు తదితర ప్రాజెక్టులపై జేసీ, డీఆర్వోలతో కలిసి కలెక్టర్ శనివారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో సమీక్ష నిర్వహించారు. నిర్ణీత కాలంలో అవసరమైన భూములను సేకరించి నివేదించాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్ తదితరులు పాల్గొన్నారు.





# అనకాపల్లి జిల్లాను ప్రగతి పథంలో ముందు నిలుపుదాం

-జిల్లాస్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో

-వ్యవసాయ శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్




**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 15, మేజర్ న్యూస్:**

జిల్లాలో అభివృద్ధికి, పెండింగు ప్రాజెక్టులు పూర్తి చేయుటకు కృషిచేస్తానని జోనల్ పత్యేక అధికారి మరియు వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి. రాజశేఖర్ అన్నారు . స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఎపిఐఐసి అచ్చుతాపురం లో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అధికారి గిరీషా పి. ఎస్., జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, శాసనసభ్యులు సుందరపు విజయకుమార్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి లతో కలిసి పాల్గొన్నారు

..మిగతా 2లో

# ప్రభుత్వ పాలనావ్యవస్థలో రెవెన్యూ శాఖ కీలకం

-జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, మార్చి 15, మేజర్ న్యూస్:**

ప్రభుత్వ పాలనావ్యవస్థలో రెవెన్యూ శాఖ కీలకమని ఇందులో పనిచేసే ఉద్యోగులు రేయింబవళు ్ళ పనిచేస్తూ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్య వైఖరితో ఉంటారని దీన్ని దృష్టిలో పెట్టుకొని శ్రీకాకుళం జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ముందుకు వచ్చి మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం ఎంతో ముదావహం అని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెవిన్యూ అతిథి గృహం అధునీకీకరణ రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు, అమరావతి జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తో కలిసి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖ అధికారులు అంకితభావంతో పనిచేయటం వల్ల భూమి సమస్యలు లేని జిల్లాగా శ్రీకాకుళం జిల్లాను తయారుచేస్తున్నామని అన్నారు. శ్రీకాకుళం జిల్లా సమగ్రాభృద్ధికి బాటలు వేసే మొదటి శాఖ రెవెన్యూ శాఖ అని కొనియాడారు. శ్రీకాకుళం జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ఎన్నో ఏళ్లుగా చక్కని సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని, రాష్ట్రానికి ఒక మోడల్ గా శ్రీకాకుళం జిల్లా రెవెన్యూ శాఖ నిలుస్తుందని అన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని రెవెన్యూ శాఖ కుటుంబ సభ్యులు అంతా వినియోగించికోవాలని కలెక్టర్ కోరారు. 20 రకాల వైద్య పరీక్షలు ఈ క్యాంప్ లో ఏర్పాటు చేయడం వల్ల ప్రతీ ఒక్కరూ విధిగా ఈ క్యాంప్ ను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని ఆయన హితవు పలికార





..మిగతా 2లో

# ఆపద సమయంలో మహిళలు రక్షణకు శక్తి బృందాలు.

-6 గురు పోలీసు సిబ్బందితో ఐదు బృందాలు,ఒక్కొక్క బృందానికి ఎస్సై స్థాయి అధికారి పర్యవేక్షణ.

-ఆపదలో ఉన్నవారిని 10 నిమిషాల్లో రక్షణ కల్పించడమే శక్తి టీం లక్ష్యం.

-జిల్లాలో శక్తి మహిళ పోలీసు సిబ్బందితో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అరికట్టేందుకు డ్రోన్ కెమెరాల వినియోగం.

-శక్తి పెట్రోలింగ్ వాహనాలను లాంఛనంగా ప్రారంభం.

-జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి లి.

**శ్రీకాకుళం, మార్చి 15, మేజర్ న్యూస్**

జిల్లాలో ప్రతి మహిళ, చిన్నారుల రక్షణ,భద్రత మొదట ప్రాధాన్యతని, ఆపదలో ఉన్న వారిని పది నిమిషాల్లో రక్షించడమే లక్ష్యంగా శక్తి టీమ్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మహిళలు భద్రత,రక్షణకు ఆంధ్రపదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ద్వారా ఆపద సమయంలో మహిళలు,బాలికలు రక్షించేందుకు తక్షణమే స్పందించి చేరుకునేందుకు వీలుగా శక్తి బృందాలు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో జిల్లాలో శక్తి బృందాలకు కేటాయించిన 30 శక్తి పెట్రోలింగ్ వాహనాలను శనివారం సాయంత్రం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ, ఆధ్వర్యంలో మహిళ పోలీసు అధికారులు లాంఛనంగా ప్రారంభించారు.

మిగతా 2లో



# వైసీపీలో జగన్ ఏకాకిగా మిగిలిపోతారు

-చంద్రంపాలెం హైస్కూల్ ను చక్కదిద్దుతున్నాం

-ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**మధురవాడ, మార్చి 15, మేజర్ న్యూస్ :**

జగన్మోహన్ రెడ్డిని నమ్మి అవమానాల పాలైన మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి తిరుగుబాటు చేస్తే చంద్రబాబుపై ప్రేమ ఎక్కువైందని విమర్శలు చేయడం వైసీపీ నాయకుల దిగజారుడుతనానికి నిదర్శనమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు.

మిగతా 2లో

# పేదవారి అవసరాలను గుర్తించడానికే పి4 సర్వే

నెల్లిమర్ల శాసన సభ్యులు లోకం నాగ మాధవి మాట్లాడుతూ మామిడి రైతులకు ఉత్పత్తిని పెంచడానికి అవసరమగు శిక్షణ అవసరమని తెలిపారు. చింతపల్లి బీచ్ ను అభివృద్ధి చేస్తే పర్యాటకుల సంఖ్య పెంచవచ్చునని తెలిపారు. ఐదేళ్ళ ప్రణాళికలు ఆచరణాత్మకంగా ఉండాలి %-% జిల్లా ప్రత్యేకాధికారి డా. అహ్మద్ బాబు :జిల్లా ప్రత్యేకాధికారి డా.అహ్మద్ బాబు మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లకు ప్రతి శాఖ వాస్తవ, ఆచరణాత్మకమైన ప్రణాళికలను రూపొందించాలని తెలిపారు. జిల్లాకు చెందిన ప్రోగ్రాం లు, ప్రాజెక్టులు కూలంకుషంగా ప్రణాళికలలో కనపడాలని, ప్రజల ఆలోచనలు కూడా జిల్లా అభివృద్ధికి అవసరమని తెలిపారు. భోగాపురం ఎయిర్పోర్ట్ వస్తున్న నేపథ్యం లో మామిడి వంటి పంటల వలన మంచి వ్యాపారం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ప్రజల నుండి వస్తున్న వినతుల పరిష్కారం ఏ విధంగా జరుగుతోంది, ఎలా మెరుగుపరచాలి అనే అంశాలు, పి 4 , ఇతర సర్వే లు జరుగుతున్న తీరు, పథకాల అమలు , జిల్లా అభివృద్ధి తదితర అంశాల పరిశీలనకు, పర్యవేక్షణ కు ప్రత్యేకాధికారిగా ప్రభుత్వం పంపిందని, అధికారులందరి సహకారం తో జిల్లాను ముందుకు తీసుకు వెళ్ళడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశం లో మార్కెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, ఆర్.డి.ఓ కీర్తి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడొద్దు... క్యాన్సర్ బారిన పడొద్దు...






ప్లాస్టిక్ వస్తువులకు దూరంగా ఉండాలని మేయర్ గొలగాని హరివెంకట కుమారి పేర్కొన్నారు. ప్రభుత్వాలు చేసే ప్రయత్నాలను ప్రజలు అర్థం చేసుకోవాలని, భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఏఏప్లాస్టిక్ వస్తువులకు బదులు ఇతర ప్రత్యామ్నాయాలను వాడాలని, నామోషి అనుకోకుండా ప్రతి ఒక్కరూ నార లేదా వస్త్రంతో తయారు చేసిన బ్యాగులను వాడాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. ప్రతి ఇంటి నుంచీ మార్పు ప్రారంభంకావాల్సి ఉందని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ పాలనావ్యవస్థలో రెవెన్యూ శాఖ కీలక



ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు కె. శ్రీరాములు బి.వి.ఎస్.ఎన్.రాజు, పోధిలాపు శ్రీనివాసరావు, ప్రవల్లిక, కలెక్టరేట్ పరిపాలన అధికారి గుడ్ల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాను ప్రగతి పథంలో ముందు నిలుపుదాం

కార్యక్రమంలో భాగంగా వివిధ కంపెనీల కార్మికులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎపిఐఐసి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన శాఖలపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరుగుతున్న ప్రోజెక్టులు వివరాలను జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ వివరించారు. ముందుగా జిల్లా వివరాలు తెలిపిన తరువాత, రెవన్యూ, పి.జి.ఆర్.ఎస్, ఎపిఐఐసి, గ్రామపంచాయతీ, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటిసరఫరా, రోడ్లు భవనాలు శాఖల ద్వారా చేపడుతున్న పనుల వివరాలను అధికారులు తెలియజేసారు. సమావేశంలో జోనల్ పత్యేక అధికారి మరియు వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి. రాజశేఖర్ మాట్లాడుతూ వేసవిలో మంచినీటి ఎద్దడి రాకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ప్రోజెక్టులకు సంబంధించి సమస్యలను తెలియజేస్తే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అధికారులు సక్రమంగా అమలు చేసి జిల్లా అభివృద్ధికి కృషిచేయాలని తెలిపారు. పండ్లతోటల పెంపకానికి జిల్లాలో అధిక ప్రోత్సాహాన్ని అందించి సాగును పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అధికారి గిరీషా పి.ఎస్., జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, ఆర్ డి ఒ షేక్ ఆయిషా, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కేఎన్ఆర్ పేట ప్రభుత్వ పాఠశాలలో మెడికల్ క్యాంపు.



**అనకాపల్లి, మార్చి 15, మేజర్ న్యూస్:**

మండలంలోని జీవీఎంసీ 84వ వార్డు, కొత్తూరు నరసింగరావు పేట( కే ఎన్ ఆర్ పేట)లోని ప్రభుత్వ పాఠశాలలో కొత్తూరు, సిరసపల్లి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది పాఠశాలలోని ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న పిల్లలకు వైద్య పరీక్షలు శనివారం నిర్వహించారు. వైద్య అధికారి కనీజ్ జహీర మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం నేషనల్ మెడిసిన్ డిఫెన్స్ డిజాబిటర్ కంట్రోల్ ప్రోగ్రాంలో భాగంగా ఏడు జిల్లాలలో ముప్పై గ్రామాలను తీసుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా శిరసపల్లి పాఠశాల, కొత్తూరు ఎన్ పాఠశాలకు వచ్చి మెడికల్ టెస్టులు చేస్తున్నామని, ప్రస్తుతం కొత్తూరు ఎన్ పాఠశాలలో పిల్లలకు వైద్యం చేయగా పాఠశాలలో 18 మందిలో లోపాలు కనిపించగా 9 మందికి యూరిన్, 9 మంది ఇంటి దగ్గర నుండి ఉప్పుని సేకరించి, వైద్య పరీక్షలు నిమిత్తం మా పై అధికారులు ల్యాబ్ కు పంపిస్తాము అన్నారు. ఏప్రిల్ నెలలో వైద్య పరీక్ష వస్తాయని, రిపోర్టులను ఆధారంగా చేసుకుని వారికి ఔషధాలను అందజేస్తామని, పాఠశాలలో పిల్లలు అందరూ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడం మా బాధ్యతని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ కసిరెడ్డి అప్పలకొండ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కె ఎన్ ఆర్ పేట, సిరిసిపల్లి, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, 25వ సచివాలయం హెల్త్ సెక్రటరీ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపద సమయంలో మహిళలు రక్షణకు శక్తి బృందాలు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ మహిళలు, బాలికలు భద్రత,రక్షణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ద్వారా ఆపద సమయంలో మహిళలు,బాలికలు రక్షించేందుకు తక్షణమే స్పందించి చేరుకునేందుకు వీలుగా శక్తి బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉత్తర్వులు,రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లాలో 6 గురు పోలీసు సిబ్బందితో (మహిళ, పురుషుల) ఐదు శక్తి బృందాలు ఏర్పాటు చేశామని,ఒక్కొక్క బృందానికి ఎస్సై స్థాయి అధికారి పర్యవేక్షంలో పనిచేస్తారని తెలిపారు. జిల్లాలో ఉన్న మూడు సబ్ డివిజన్ లకు ఒక్కొక్క సబ్ డివిజన్ కి ఒక్కొక్క శక్తి టీం కేటాయిస్తూ, శ్రీకాకుళం పట్టణానికి అదనంగా రెండు శక్తి టీములు కేటాయించడం జరిగిందని అన్నారు.రానున్న రోజుల్లో మరికొన్ని శక్తి టీములు పెంచుతామని తెలిపారు. అందరికీ శక్తి పెట్రోలింగ్ వాహనాలు అందించిన క్రమంలో ఈ రోజు 30 శక్తి పెట్రోలింగ్ వాహనాలను లాంఛనంగా ప్రారంభించడం జరిగింది అని,అదనంగా కొన్ని ద్విచక్ర వాహనాలు,ఇతర శక్తి వాహనాలును కొనుగులు చేస్తామన్నారు.ఈ శక్తి టీమ్ సిబ్బంది మహిళలు, చిన్నారులు తమకు ఎదురయ్యే వివిధ పిర్యాదులు, ఇబ్బందులపై పోలీసు వారి సహాయం, సహకారం కొరకు శక్తి యాప్ ద్వారా పిర్యాదు అందిన వెంటనే, డయల్ 112 కాల్స్ ను దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరవేస్తే సిబ్బంది తక్షణమే స్పందించి పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి 10 నిమషాల్లో వెళ్లి వారికి తక్షణ సహాయం, సహకారం అందిస్తారునిన్నారు.ఈ శక్తి టీం సిబ్బంది పబ్లిక్ ప్రదేశాలు, మార్కెట్, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్లు ,పార్కులు తదితర ప్రదేశాల్లో విధులు నిర్వహిస్తు అందుబాటులో ఉంటారని తెలిపారు.సదురు ప్రదేశాల్లో ఎటువంటి చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు జరిగినట్లయితే జిల్లాలో మొట్టమొదటిసారిగా మహిళా సిబ్బందితో డ్రోన్ కెమెరాల వినియోగించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు గుర్తించడం జరుగుతుంది తెలిపారు.ముఖ్యంగా సామాజిక మాధ్యమాల వేదికగా మహిళలు,బాలికలు పై తప్పుడు ప్రచారం,ముఖ మార్ఫింగ్, అసభ్యకరమైన ఫోటోలతో హెర్మెంట్ చేసిన వారిని గుర్తించి చట్ట ప్రకారం శిక్షలు తీసుకోవడంతో పాటు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.సంకల్పం కార్యక్రమం పేరుతో జిల్లాలో ఉన్న ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు సిబ్బంది గ్రామస్థాయిలో సందర్శించి శక్తియాప యొక్క ఆవశ్యకత,ప్రాధాన్యత గురించి విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుంది అన్నారు. జిల్లాలో మహిళలు, చిన్నారులు భద్రతకే మొదట ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో జిల్లాలో ఉన్న ప్రతి కళాశాల పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ పై పోలీస్ సిబ్బంది, నైపుణ్యం గల శిక్షకులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు..మహిళలు,చిన్నారుల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ జిల్లాలో ప్రతి ఒక్కరు ముఖ్యంగా ప్రతి మహిళ , బాలికలు మీ యొక్క ఫోన్లో ప్లే స్టోర్ నందు శక్తి యాప్ ను డౌన్లోడ్,ఇన్స్టాల్ మరియు రిజిస్ట్రేషన్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్లు నెంబర్లు నమోదు చేసినట్లయితే శక్తి యాప్ ద్వారా అందించే డయల్ 100,112 లేదా %ంశీం% బటన్ నొక్కడం, ఫోన్ షేక్ చేసి ఫిర్యాదు చేయడం,రిపోర్ట్ మిస్సింగ్ చిల్డ్రన్, నైట్ షెల్టర్లు,చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఫిర్యాదు, ఫ్యామిలీ కౌన్సిలింగ్,సేఫ్ ట్రావెల్ , వాట్సాప్ ద్వారా ఫిర్యాదులు, పోలీసు వారిని సంప్రదించవవలసిన వివరాలు,అత్యవసర సమయంలో వినియోగించి నెంబర్లు,ఇతర వివరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కావున జిల్లాలో ప్రతి ఒక్కరు ఈ శక్తి యాప్ డౌన్లోడ్ మరియు రిజిస్ట్రేషన్ చేసుకొని అత్యవసర సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కెవి రమణ, డిఎస్పీలు వివేకానంద్, శేషాద్రి ,సీఐలు పైడిపు నాయడు, ఈశ్వరరావు,ఎం అవతారం, ప్రసాద్ రావు, సత్య నారాయణ, త్రినేత్రి,ఆర్ఐ నర్సింగరావు, మహిళ ఎస్సైలు ప్రవళిక, హైమవతి, స్వర్ణ లత,ఎస్సైలు, మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## వైసీపీలో జగన్ ఏకాకిగా మిగిలిపోతారు

జీవీఎంసీ 6 వ వార్డులో రూ.3.29 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక మీడియాతో మాట్లాడారు. జగన్ కు ఆత్మగా ఉంటూ జైలు జీవితాన్ని గడిపిన సాయిరెడ్డి సైతం వైసీపీకి దూరమయ్యారని పేర్కొన్నారు. భారీ వలసలతో ఆ పార్టీలో చివరకు జగన్మోహన్ రెడ్డి ఒక్కరే మిగులుతారన్నారు. పనిచేసే ప్రజా ప్రభుత్వానికి అడ్డంకులు సృష్టిస్తున్న వైసీపీ విధానాలు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల నాటికి ఆ పార్టీ పదకొండు స్థానాల నుంచి ఒక స్థానానికి పడిపోతుందని తెలిపారు.రాష్ట్రంలోనే అత్యధిక విద్యార్థులు గల చంద్రంపాలెం హైస్కూల్ ను 2014-19లో విద్యా శాఖ మంత్రిగా ఉన్నత స్థానానికి తీసుకువెళ్లానని, వైసీపీ హయంలో అభివృద్ధి జరగక పోగా విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయిందని చెప్పారు. గంజాయి, మాదక ద్రవ్యాలతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు గ్రూపులు కట్టి పరస్పరం దాడులు చేసుకునే స్థాయికి వెళ్లారని తెలిపారు. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో తాను అసెంబ్లీలో ఉన్నందున తన కుమారుడు రవితేజను వివరాలు తెలుసుకోవాలని హైస్కూల్ కు పంపానని వివరించారు. పోలీస్, జీవీఎంసీ, విద్యా శాఖ ప్రతినిధులతో పాటు రవితేజ కూడా పాల్గొని సమావేశంలో చర్చించిన వివరాలను తనకు తెలియజేశారని వెల్లడించారు. విజువల్స్ ను సైతం చూడకుండా హెడ్ మాస్టర్ కుర్చీలో రవితేజ కూర్చున్నారని తప్పుడు కథనాలు రాయడం సరి కాదన్నారు. టీచర్లంటే తమకు అపారమైన గౌరవముందని, ఎప్పుడూ హెడ్ మాస్టర్ కుర్చీలో కూర్చోలేదని పేర్కొన్నారు. అధికారుల కుర్చీల్లో కూర్చుని వారినే నిలదీసిన చరిత్ర వైసీపీ నాయకులదని గంటా విమర్శించారు. చంద్రంపాలెం హైస్కూల్ ను గాడిలో పెట్టి పూర్వ వైభవం తీసుకు వస్తానని చెప్పారు.మోడల్ నియోజకవర్గంగా భీమిలి2014 - 19 లో భీమిలి అభివృద్ధికి రూ.4,700 కోట్లు ఖర్చు చేసి నెంబర్ వన్ గా నిలబెట్టానని, ఇప్పుడు కూడా అదే స్థాయిలో అభివృద్ధికి పెద్ద పీట వేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని గంటా శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ పరిధిలో రూ.115 కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, శంకుస్థాపనలు చేస్తున్నామని ఆయన చెప్పారు. కొమ్మాదిలో అసంపూర్తిగా ఉన్న కళ్యాణమండపాన్ని వైసీపీ హయంలో పట్టించుకున్న పాపాన పోలేదని, మళ్లీ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని పూర్తి చేయడానికి రూ.80 లక్షలు కేటాయించామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలియజేశారు. ఇచ్చిన హామీలు అమలు చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని చెప్పారు. 6 వ వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, 5 వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, గరే గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో స్వర్ణాంధ్ర .. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**అల్లూరి జిల్లా, కొయ్యూరు మార్చ్ 15మేజర్ న్యూస్:**

మండల కేంద్రం రాజేంద్రపాలెం పంచాయతీ లోను, నడింపాలెం పంచాయితీ లో శనివారం స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో స్పెషల్ ఆఫీసర్ హౌసింగ్ పీడీ, స్థానిక తహసిల్దార్, మండల అడ్మినిస్ట్రేటివ్ అధికారి, ఇన్చార్జి ఇ ఓ ఆర్ డి, స్థానిక సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థినీలు పాల్గొన్నారు. అలాగే నడింపాలెం పంచాయతీ లో పంచాయితీ ఇంచార్జి కార్యదర్శి రమణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పంచాయితీ సూపర్ సర్పంచ్ రాము, టిడిపి ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి చంపా వెంకటరమణ, రమాదేవి,పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎం లు ,ఆశ వర్కర్లు, ఎన్ ఆర్ జి ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ లు, పిషా కమిటీ సింహ చలం, కృష్ణ, ఇతర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగాగ్రామంలో ర్యాలీ నిర్వహించారు. మూడు రోడ్ల కూడాలి వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి , పర్యావరణ పరిస్థితులు గూర్చి వివరించారు. అనంతరం వ్యాపార సముదాయాలకు వెళ్లి ప్లాస్టిక్ వాడకం నిషేధానికి సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని, అందువల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగించారు.

## టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు

- జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్- 134 పరీక్షా కేంద్రాల్లో 29,927 మంది పరీక్షలు రాయనున్న విద్యార్థులు




**ఆరిలోవ, మార్చి 15, మేజర్ న్యూస్**

ఈనెల 17 నుంచి 31 లేదా వచ్చే నెల ఒకటో తేదీ వరకు జిల్లాలో 134 పరీక్ష కేంద్రాల్లో 29,927 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 17 నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 వరకు కొనసాగుతాయని, జిల్లా నుండి 29927 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, వీరిలో 28523 మంది విద్యార్థులు రెగ్యులర్ విద్యార్థులు, 1404 మంది విద్యార్థులు ప్రైవేట్ అభ్యర్థులుగా ఎస్ ఎస్ సి పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. 2124 మంది విద్యార్థులు ఒకేషనల్ ట్రేడ్లో పరీక్షలో రాయనున్నారని తెలిపారు. 28523 మంది రెగ్యులర్ విద్యార్థులలో 15,094 మంది బాలురు అదేవిధంగా 13429 మంది బాలికలు హాజరు కానున్నారని తెలిపారు. ఎక్కడ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామని, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు వారి హాల్ టికెట్స్ చూపిస్తే ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇన్విజిలేటర్స్ మరియు పరీక్ష డ్యూటీ కి సంబంధించిన వ్యక్తిగత వ్యక్తులందరికీ ఎలాంటి ఎలక్ట్రికల్ వస్తువులు మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్ పరీక్ష కేంద్రానికి తీసుకురావద్దని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రశ్నా పత్రాలలో ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్ వ్యవస్థను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులతో చర్చించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, మెడికల్ క్యాంపు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామన్నారు. 134 పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ లో అమలు చేయసామని, పరీక్షా కేంద్రాల దగ్గరలో జెరాక్స్ సెంటర్లో పరీక్ష సమయంలో మూసివేయాలని తెలిపారు. మాస్ కాపింగ్ జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసామని తెలిపారు.

## పరిశుభ్రత పరంగా, ప్లాస్టిక్ రహిత పట్టణంగా నర్సీపట్నం ముందంజలో ఉండాలి . సీఎంఆర్ అధినేత నూకాలమ్మ తల్లికి ఇచ్చిన 10 లక్షలు ఏమయ్యాయి మాజీ ఎమ్మెల్యే పై విమర్శలు. స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన పర్యావరణ రహిత స్టాళ్లను ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు.



**నర్సీపట్నం, మార్చి 15 మేజర్ న్యూస్ ::**

అనకాపల్లి జిల్లాలో పరిశుభ్రత పరంగా, ప్లాస్టిక్ రహిత పట్టణంగా నర్సీపట్నం ముందంజలో ఉండాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. పట్టణం పరిశుభ్రంగా ఉండేలా అధికారులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.నర్సీపట్నంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు , అనంతరం పరిశుభ్రత పాటించాలని అందరితో ప్రమాణం చేయించారు.ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఏర్పాటుచేసిన పర్యావరణ రహిత స్టాళ్లను ప్రారంభించి ఆయన సందర్శించారు .ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, మున్సిపాలిటీ పారిశుద్ధ్యాన్ని గత ప్రభుత్వం గాలికొదిలేసిందని, కంపోస్టు యార్డులో చెత్త తరలించకపోవడం వల్ల ఉత్తరవాహినిలోకి కలుషిత నీరు చేరిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల్లో నర్సీపట్నం పూర్వ వైభవం కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.1,750 వీధి లైట్లు మార్చి, వార్డుల్లో 700 కొత్త వీధిలైట్లు ఏర్పాటు చేసినట్టు వివరించారు. కంపోస్టు యార్డులో పేరుకుపోయిన 400 టన్నుల చెత్తను జిందాల్ విద్యుత్ ప్లాంట్కు తరలించామని, ముందు మరింత పరిశుభ్రతను పాటించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.ఇల్లుతో పాటు గ్రామం శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, చెత్త వేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఊరు పరిశుభ్రంగా ఉంటే అందరి ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.ప్లాస్టిక్ సంచుల వినియోగంపై అధికారులతో పాటు పాలకవర్గం ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు , వీటి నిషేధంపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు.మున్సిపాలిటీలో రూ. 3.06 కోట్లతో 7,066 పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఇంటికీ కొళాయి ఇచ్చే విధంగా రూ. 166 కోట్లతో తాగునీటి ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తున్నామని, రోడ్లు వేయకముందే పైపులైన్లు వేయాలని అధికారులను ఆదేశించారు.టిడ్కో ఇళ్లను పూర్తి చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. రూ. 14.11 కోట్లతో 28 వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు.నూకాంబిక ఆలయ అభివృద్ధికి రూ. 50 లక్షలు కేటాయించామని, గత ప్రభుత్వ హయాంలో నూకాంబిక ఆలయ అభివృద్ధికి సీఎంఆర్ రమణ ఇచ్చిన రూ. 10 లక్షలు ఎక్కడ ఖర్చు చేశారో చెప్పలేకపోతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివి రమణ మున్సిపల్ కమిషనర్ జంప సురేంద్ర , కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, మున్సిపల్ చైర్ పర్సన్ సుబ్బలక్ష్మి. కౌన్సిలర్ చింతకాయల రాజేష్ బాబు, జనసేన పార్టీ నర్సీపట్నం ఇంచార్జ్ రాజన వీర సూర్యచంద్ర , వార్డ్ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు



**నర్సీపట్నం మార్చి 15 మేజర్ న్యూస్:**

నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు సీఎం సహాయనిధి ద్వారా నిరంతరం కృషి చేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాతవరం మండలం ఎంబి పట్నం గ్రామానికి చెందిన నిరుద్యోగి రాజు 1,00,825, నాతవరం గ్రామానికి చెందిన శెట్టి శ్రీనివాసు రావు 53,250, మాకవరపాలెం మండలం సీతన్న అగ్రహారం గ్రామానికి చెందిన పల్ల గౌతం 50,000, మాకవరపాలెం మండలం బూరుగు పాలెం గ్రామానికి చెందిన చిటికెల సత్తిబాబు 24,100 చెక్కులను గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమంలో ముఖ్యమంత్రి సహాయనిధి కీలక భూమిక పోషిస్తుందని, ఆపదలో ఉన్న కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. గత ఆరు నెలల కాలంలో నియోజకవర్గంలోని 22 మందికి సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించగలిగామని వివరించారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాకవరపాలెం మండల అధ్యక్షుడు యర్రా పాత్రుడు, గంగవరం సర్పంచ్ ఎస్.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

## శంకరం పంచాయతీ లో అసైన్డ్ భూములు రీ సర్వే చేయాలి

**-అన్యాక్రాంతం అయిన భూములు తిరిగి గిరిజనులకు అప్పగించాలి, సిపిఎం**




**మేజర్ న్యూస్. వి. మాడుగుల**

శంకరం పంచాయతీలో అసైన్డ్ భూములు రీ సర్వే చేసి అన్యాక్రాంతం అయిన అసైన్డ్ భూములను గిరిజనులకు తిరిగి అప్పగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న మండల కార్యదర్శి ఇరట నరనరసింహామూర్తి కె భవాని డిమాండ్ చేసారు శనివారం,క్రిష్ణం పాలెం బోడ్డ రెవు మామిడి పాలెం తాడి వలస వెలగల పాడు కొత్తవలస తాడివలస గోప్పూరు రాయిపాలెం రాజాం పేట గిరిజన గ్రామాల్లో సిపిఎం పాదయాత్ర నిర్వహించి,గిరిజనులు సమస్యలు అడిగి తెలుసుకున్నారు,అనంతరం వారు మాట్లాడారు,జిల్లాలోని ఎక్కడ లేని విదంగా ధనవంత లు భూస్వాములు కన్ను ఈపంచాయితీ లో అసైన్డ్ భూములపై పడిందన్నారు, గిరిజనులు భూములకు ప్రభుత్వ ఇచ్చిన పట్టాలను డబ్బులు ఆశ చూపించి 99 సంవత్సరాలు లీజు పేరుతో గిరిజనులు భూములు కాజేసి నట్లు సిపిఎం పార్టీ నాయకులు ద్రుష్టికి గిరిజనులు తీసుకు వచ్చనట్లు తెలిపారు, 9/77 ఎక్ట ప్రకారం అసైన్ భూములు అమ్మకాలు కోనుగోలు చేల్లక పోయిన ధనవంతలు అడ్డగోలుగా వ్యహరిస్తున్నారని తెలిపారు బోర్డు,స్టేండింగ్ ఎక్ట ప్రకారం అమ్మకాలు కోనుగోలు చేసిన .ఈపంచాయితీ లో గతంలో రెవెన్యూ అధికారులు తప్పుడు సర్వే నెంబర్లు తో గిరిజనులకు పట్టాలు ఇచ్చారని దీని వలన భూస్వాములు గిరిజనులను మోసం చేయడం సులువైయిందని తెలిపారు, మరోవైపు గిరిజనులు ఓకరి పేరున ఒక్కరికి పేరున మరో ఒక్కరికి పట్టాలు పాస్ బుక్కులు తప్పులు పడ్డాయని తెలిపారు దీనికి సరి చేయవలసిన రెవెన్యూ అధికారులు పూర్తిగా భూస్వాములకు సహకరించి గిరిజనులు గోంతు కోసారని తెలిపారు, ఇప్పటికే ఈ పంచాయితీ లో 70 శాతం గిరిజనులు భూములు అన్యాక్రాంతం అయ్యాయని తెలిపారు,పట్టణ ప్రాంతానికి చేందిన ధన వంతలు రాభందు లు లాగ ఈపంచాయి తీ పై పడినట్లు పాదయాత్ర ద్రుష్టి కి పెదలు తీసుకు వచ్చారని తెలిపారు ఈప్రాంతంలో ని గిరిజనులను ఐదవ షేడ్యూల్డ్ లో చేర్చక పోవడం గిరిజన యువతి యువకులకు ఉపాది ఉద్యోగాల్లో వెనుకబడి పోవడం రోడ్లు మంచి నీళ్ళు విద్యా వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కరువయ్యా ని తెలిపారు, జిల్లా కలెక్టర్ స్వాయా న ఈపంచాయి తీ పై ద్రుష్టి పెట్టి అసైన్డభూములు రీసర్వే జరిపి అన్యాక్రాంతు లు అయిన గిరిజనులు భూములను తిరిగి గిరిజనులకు అప్పగించె విదంగా చర్యలు తీసుకోవాలని. గిరిజనులు సాగులో ఉన్న డి పారం ఫారెస్ట్ పోడు భూములకు భూములకు పట్టాలు ఇవ్వాలని లేదంటే సిపిఎం పార్టీయే ప్రత్యేక్ష ప్రతిఘటనకు పూనుకుందని వారు స్పష్టంచేశారు ఈకార్యక్రమంలో. సోలం మంగ. గిన్నేపల్లి సన్యాసమ్మ. కోర్ర దేవదాసు. సోమల నరసింగరావు ఇరట దేముడు. వంతాల రాజారావు. అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్



**ఆమదాలవలస, మార్చి 15, మేజర్ న్యూస్**

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు నూకరాజు అన్నారు. ఆమదాలవలస పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద శనివారం ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాల మేరకు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల నుంచి పలువురు ప్రజలు తమ వినతలను అందజేశారు. వ్యక్తిగత, ప్రజా సమస్యల కోసం పలువురు దరఖాస్తులు చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని టిడిపి నాయకులు తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సుపరిపాలన అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పనిచేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ఏ సమస్య ఉన్న ప్రజలు నేరుగా ఎమ్మెల్యే కార్యాలయం దృష్టికి వినతుల ద్వారా తీసుకుని వస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

# కేజీబీవీలకు నిధులు విడుదల

**ఆమదాలవలస, మార్చి 15, మేజర్ న్యూస్**



ఆమదాలవలస, బూర్జ మండలాల్లో గల కేజీబీవీ జూనియర్ కళాశాలలకు ప్రభుత్వం నుంచి 320 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ కార్యాలయం నుంచి శనివారం ప్రకటనలో తెలిపారు. జూనియర్ కళాశాలల అదనపు భవన నిర్మాణాల కోసం ఒక్కో కేజీబీవీకు 160 లక్షలు మంజూరైనట్లు వెల్లడించారు. ఈ నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. విద్యార్థుల సౌకర్యం కోసం ఈ నిధుల మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈ నెల 16 నుండి 17 వరకు ఎపిపిఎస్సీ పరీక్షలు

**-హాజరు కానున్న అభ్యర్థులు -ఎఫ్ఆర్ఒ పరీక్షకు 546 మంది అభ్యర్థులు-ఎన్టీఆర్ వైద్య యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్లు పరీక్షకు 152 మంది అభ్యర్థులు -పగడ్బంధీగా ఏర్పాట్లు చేయాలి -జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు**

**శ్రీకాకుళం,మార్చి,15, మేజర్ న్యూస్:**

ఎపిపిఎస్సీ పరీక్షలు నిర్వహణకు పగడ్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలోని డిఆర్ఓ చాంబర్ లో ఎపిపిఎస్సీ పరీక్షలు ఈ నెల 16 నుండి 17 వరకు నిర్వహణ పై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారెస్టు రేంజ్ అధికారి పరీక్షకు 546 మంది హాజరు కానున్నారని, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ లో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్లకు 152 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఉదయం 8 నుండి 9 గంటల వరకు మాత్రమే (గ్రేస్ పిరియడ్ తో కలిపి) పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారని చెప్పారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్ తో పాటు ఏదైనా ఒక గుర్తింపు కార్డులు తీసుకురావాలని పేర్కొన్నారు. పరీక్షలో మైనస్ మార్కులు ఉంటాయని, అభ్యర్థులు సరిగా చూసుకోవాలని వివరించారు. ఫారెస్టు రేంజ్ అధికారుల పరీక్ష ఒక పూట మాత్రమే ఉంటుందన్నారు. ఎన్టీఆర్ యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్లకు ఒక్క కోర్ కళాశాలలో మాత్రమే పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9.30 నుండి 12 గంటల వరకు ఉంటుందని, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5 గంటల వరకు ఉంటుందని ఎపిపిఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ కె. శ్రీనివాసరావు వివరించారు. మధ్యాహ్నం పరీక్షకు 1.00 గంట నుంచి 2 గంటల వరకు మాత్రమే (గ్రేస్ పిరియడ్ తో కలిపి) పరీక్షా కేంద్రంలో అనుమతిస్తారని వివరించారు. పిహెచ్ అభ్యర్థులు ఉంటే వారికి స్క్రైబ్ ను అనుమతించాలని, మొబైల్ అనుమతించరాదని, ఇన్విజిలేటర్లు వద్ద కూడా మొబైల్ వుండరాదని చెప్పారు. ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని చెప్పారు. శ్రీ వెంకటేశ్వర కళాశాల, శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాల, కోర్ కళాశాలలో ఎఫ్ఆర్ఓ పరీక్షలు ఆన్ లైన్ లో జరుగుతాయన్నారు. హాల్ టికెట్ లలో ఉన్న సూచనలు అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని కోరారు. పరీక్ష కేంద్రాలు వద్ద ప్రధమ చికిత్స ఏర్పాట్లు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఎపిఈపిడిసియల్ ఎఈని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎపిపిఎస్సీ సెక్షన్ ఆఫీసర్ మల్లిఖార్జున రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, సెక్షన్ ఇన్చార్జ్ లు, తదితరులు పాల్గొన్నారు.

## పాలిథిన్ నిర్మూలనకు అందరూ సహకరించాలి




**ఆమదాలవలస, మార్చి 15, మేజర్ న్యూస్**

పర్యావరణ పరిరక్షణ కోసం పాలిథిన్ నిర్మూలించాలని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత అన్నారు. ఆమదాలవలస మున్సిపల్ కార్యాలయంలో ఎస్ హెచ్ జి గ్రూపులకు శనివారం గుడ్డ సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, డిస్పోజస్, వాటర్ బాటిల్స్ తదితర వాటిని నిర్మూలించి స్వర్ణాంధ్రకు బాటలు వేయాలన్నారు. ప్లాస్టిక్ వలన పర్యావరణానికి హాని కలిగించడమే కాకుండా అనారోగ్యానికి గురవుతామని తెలియజేశారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ పాలిథిన్ వినియోగించకుండా సహజ సిద్ధమైన గోగు, గుడ్డ సంచులను వినియోగించాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్, శానిటరీ సెక్రెటరీ బమ్మిడి సింహాచలం, టిడిపి నాయకులు బోర గోవిందరావు, సంపతి రావు మురళి, ఇంజరాపు విశ్వనాథం, బోయిన సునీత, రెడ్డి రాంబాబు, నాగళ్ళ మురళి, పాతిన రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు

## వినియోగదారుల రక్షణ చట్టాన్ని పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.



**విజయనగరం టౌన్, మార్చి 15 , మేజర్ న్యూస్ :**

దేశంలో ని అన్నివర్గాల ప్రజలకు పూర్తి స్థాయిలో అండగా నిలిచే వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నీరు కార్చే ప్రయత్నాలు చేస్తున్నాయని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు మార్చి 15 ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌర వేదిక కార్యాలయంలో వినియోగదారుల రక్షణ చట్టం దాని ఉపయోగాలు అనే కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ మార్కెట్ లో అంతులేని మోసాలు జరుగుతున్నాయని ముఖ్యంగా ఆన్లైన్ లో జరిగే మోసాలకు వినియోగదారులు పెద్ద సంఖ్యలో బలయిపోతున్నారని అన్నీ రకాల మోసాలను అరికట్టేందుకు ప్రజలముందుకు 1985 వినియోగదారుల రక్షణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి జిల్లా, రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో వినియోగదారుల ఫోరాలని ఏర్పాటు చేసిందని,2019 లో మరోసారి చట్టంలో మార్పులు కూడా చోటు చేసుకున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిసెంబర్ 24 జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా గాని, మార్చి 15 ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా గాని విస్తృతంగా ప్రచారం చెయ్యకుండా విలువైన చట్టానికి తూట్లు పొడుస్తుందని భీశెట్టి ఆరోపించారు,వినియోగదారుల పరిరక్షణకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రజలను చైతన్యవంతులను చెయ్యాలని కోరారు,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వినియోగదారుల చైతన్యం కోసం రాష్ట్రంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భీశెట్టి కోరారు,ఈ సమావేశంలో పౌర వేదిక ప్రతినిధులు జలంత్రి రామచంద్ర రాజు,పిడకల ప్రభాకరరావు,తుమ్మగంటి రాంమోహన్ రావు,ఇప్పలవలస గోపి తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి సి ఎం చంద్రబాబు ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట మార్చి 15, మేజర్ న్యూస్:**

సీయం చంద్రబాబు పేదల పక్షపాతి అని పేదలు, ఆపదలో ఉన్నవారి అండగా నిలబడటమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు ముఖ్య మంత్రి సహాయ నిధి (%జవీ=ఖీ%) ద్వారా వేలాది మంది పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని ఆమె అన్నారు శనివారం ఎల్ కోట పార్టీ కార్యాలయములో ఎస్.కోట నియోజకవర్గంలోని 19 మంది పేదలకు ?12.98 లక్షల రూపాయల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేసారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య చికిత్సకు పేదరికం అడ్డంకి కాకూడదని సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పం అని పేదలు ఆరోగ్య సమస్యలతో బాధపడకుండా ప్రభుత్వ సహాయాన్ని అందించడం మా బాధ్యత గా ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత గా ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్ర శేఖర్ మండల పార్టీ అధ్యక్షులు జీ.ఎస్ నాయుడు,చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ కొల్లి రమణ మూర్తి మరియు కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షించాలి



**నెల్లిమర్ల, మార్చి 15, మేజర్ న్యూస్:**

పర్యావరణం పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని తహశీల్దార్ సుదర్శనరావు కోరారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. అలాగే పరిసరాలను పరిశుభ్రపరిచారు. ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ప్లాస్టిక్ వస్తువులను వినియోగించరాదని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ డిటి రవిశంకర్, ఆర్ఐ వేణుగోపాల్, మండల సర్వేయర్ దివ్య మానస, విఆర్ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

**-ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు-**

**నెల్లిమర్ల పట్టణంలో 'స్వచ్ఛ ఆంధ్ర' ర్యాలీ**




**నెల్లిమర్ల, మార్చి 15, మేజర్ న్యూస్:**

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. నెల్లిమర్ల నగరపంచాయతీలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్రతి మూడో శనివారం గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లక్ష్యాన్ని సచివాలయ కార్యదర్శులు ప్రజలకు వివరించాలన్నారు. కమిషనర్ కె అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చైర్ పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ, టీడీపీ రాష్ట్ర పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, కలిశెట్టి కన్నం నాయుడు, రెడ్డి వేణు, నగర పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అధికారం దిశగా బీజేపీ అడుగులు

**-జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ**



**నెల్లిమర్ల, మార్చి 15, మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో అధికారం దిశగా బీజేపీ అడుగులు వేస్తోందని, ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేష్ వర్మ అన్నారు. నెల్లిమర్ల మండలం సతివాడ, ఒమ్మి గ్రామాలకు చెందిన 20 మంది వైసీపీ కార్యకర్తలు శనివారం బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి స్థానిక పార్టీ కార్యాలయంలో రాజేష్ వర్మ, నియోజకవర్గ కన్వీనర్ బూర్లే శ్రీధర్ కండువాలు వేసి, ఆహ్వానించారు. మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సభలో రాజేష్ వర్మ మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాశ్రేయస్సు కోసం పనిచేయాలన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి పథకంలోనూ కేంద్రం వాటా ఉందని చెప్పారు. గ్రామాల్లో సమస్యలను మండల కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను కార్యకర్తలకు అందేలా దృష్టి సారించాలన్నారు. బీజేపీది అధికార పక్షమని, అధికారులతో పనులు చేయించుకుందామని చెప్పారు. కార్యక్రమంలో , ప్రధాన కార్యదర్శులు చందక గోవింద్, ఆల్తి నల్లిబాబు, నడిపేన నారాయణమూర్తి, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం





**బాడంగి, మార్చి 15, మేజర్ న్యూస్:**

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీపీ భోగి గౌరీ ఆధ్వర్యంలో వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం జరిగింది మల్లంపేట గ్రామ డీలరు వైజాగ్ లో ఉంటున్నారని వాళ్ళ స్థానంలో వారి కుటుంబ సభ్యులు ప్రతినెల గ్రామంలో రేషన్ సరుకులు ఇవ్వడం సమంజసమా అని గ్రామ సర్పంచ్ పద్మావతి సిఎస్ డిటిహెచ్ స్వర్ణలతను నిలదీశారు రేషన్ డిపోలో పంచదార కు 20 రూపాయలు తీసుకుంటున్నారని దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపి వారిపై చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు మండలంలో గ్రామాల్లోనా సక్రమంగా సరుకులు అందజేయడం లేదని పలువురు ప్రజా ప్రతినిధులు నిలదీశారు బాడంగి గ్రామంలో గతంలో నాలుగు ఇల్లుకు రిజిస్ట్రేషన్ అయిందని వారు అప్పుడు గృహాలు నిర్మించ లేదని ఇప్పుడు నూతన గృహాలు నిర్మించుకోవడానికి వారు దరఖాస్తు చేసుకోగా వారి పేరు మీదుగా రిజిస్ట్రేషన్ అవ్వడం లేదని పాత రిజిస్ట్రేషన్ ను రద్దుచేసి అంతంత మాత్రమే ఆర్థిక స్తోమత ఉండి వేరే ఇంటిలో తలదాచుకుంటున్న వారికి నూతన గృహాలు మంజూరు చేయాలని సర్పంచ్ కండి రమేష్ కోరారు గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు మాట్లాడుతూ ఎరుకులపాకల గ్రామంలో నూతన విద్యా విధానం ద్వారా మరల పాత పద్ధతిలోనే పాఠశాలలు నడవడం సంతోషకరమని తద్వారా తమ గ్రామంలో సుమారుగా 20 మంది విద్యార్థులు ఉంటారని అదనంగా మరో ఉపాధ్యాయుని నియమించాలని కోరారు అధికారులు ఓటర్లను ఎంత పట్టిష్టంగా సర్వే చేపట్టి రెండు దగ్గర్ల ఉన్న వారిని తొలగించారో ఆ విధంగానే రేషన్ కార్డులను కూడా ఇంటింటికి వెళ్లి సర్వే చేసి పెళ్లి అయిపోయిన మహిళలు భర్తతో కలిసి వేరే ప్రాంతంలో అత్తవారి ఇంటి వద్ద ఉంటున్న వారిని రేషన్ కార్డు నుండి తొలగించి అర్హులైన పేదవారికి నూతన రేషన్ కార్డులను మంజూరు చేయాలని కోరారు రేషన్ కార్డులో పెళ్లి అయినా ఆడపిల్లలు ఉండడం వలన వారి భర్తలు ఉద్యోగస్తులయితే రేషన్ కార్డులో ఉన్న యజమాని పేదవాడైనప్పటికీ కూడా ఆయనకు సంక్షేమ పథకాలు ఆగిపోతున్నాయని కావున ప్రభుత్వము దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి పేదవారికి న్యాయం చేయాలని కోరారు రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు మాట్లాడుతూ వాడాడ నుండి కోడూరు గ్రామం కు (సుమారుగా 4.5 కిలోమీటర్లు) లిఫ్ట్ ఇరిగేషన్ ను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు జర్మనీ సహకారంతో ఏపీ తలపెట్టిన ఆర్గానిక్ వ్యవసాయం రైతులందరూ చేయడం వలన మేలు అని ఐ జి జి ఎ ఎ ఆర్ ఎల్ ఇనిస్టిట్యూట్ శిక్షణకు మండలం నుండి ఇద్దరును ఎంపిక చేసి పంపించ వలసి ఉన్నప్పటికినీ ఎం ఏ ఓ ఏ కారణం చేత పంపించలేదని నిలదీశారు ఉపాధ్యాయులంతా ఎనిమిది కిలోమీటర్లు లోపు నివాసం ఉండాలని జీవో ఉన్నప్పటికీ వారు ఏ కారణం చేత ఉండడం లేదని మండల విద్యాశాఖ అధికారిని నిలదీశారు ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఎమ్మార్వో చెప్పడం లేదని సమాధానాలు అన్ని దాటవేసే దోరణి లో ఉన్నాయని ఆయన విమర్శించారు ఎంపీడీవో ఎస్ రామకృష్ణ పనితీరు చాలా బాగుందని మండలం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని సమస్యలను పరిష్కరించడంలో ఆయన ముందుంటున్నారని ప్రజా ప్రతినిధులు ఎంపీడీవోను అభినందించారు ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎంపీడీవో ఎస్ రామకృష్ణ మండలంలోని అన్ని డిపార్ట్మెంట్స్ కు చెందిన అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాల పై గంగుబూడి లో పోలీసుల అవగాహన సదస్సు

**లక్కవరపుకోట మార్చి 15, మేజర్ న్యూస్:**



సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అపరిచితులకి మీ బ్యాంకు సమాచారం ఏ టి ఎం సమాచారం వంటివి ఫోన్ ద్వారా అడిగినా నేరుగా అడిగా చెప్పకూడదు అని ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ ప్రజలకు సూచించారు శనివారం గంగుబూడి గ్రామం లో ఎస్ ఐ సైబర్ క్రైం పై అవగాహనా సదస్సు ఏర్పాటు చేసారు కొందరు మోసగాళ్లు అమాయకుల్ని టార్గెట్ చేసి వారి అకౌంట్లోని నగదు కాజేసేందుకు వివిధ రూపాలలో ప్రయత్నిస్తున్నారని ఫోన్ పే ను ఇతర ఆన్ లైన్ ఫ్లాట్ ఫార్మ్ ని వాడుకునే వారి సమాచారాన్ని సేకరించి ఫేక్ మెస్సేజెస్ ద్వారా డబ్బును ఆస చూపి మొత్తం అకౌంట్ లో డబ్బులు కాజేస్తున్నారని అందుకే ప్రతి చోట అప్రమత్తంగా ఉండాలన్నారు ఈ మధ్య మీకు వచ్చిన పార్సెల్ లో లేదా మీకు సంబందించిన వాహనాలలో స్మగ్లింగ్ జరిగినట్లు కేసు నమోదు అయ్యిందని కేసు మాఫి కావాలంటే డబ్బులు కట్టాలని ఇలా అనేక రకాల మోసాలు జరుగుతున్నాయని వీటిని మీరు నమ్మవద్దని మీకు ఎటువంటి మెస్సేజెస్ బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చినా స్పందించవద్దని అవసరం అయితే దగ్గరలోని పోలీస్ స్టేషన్ కి వెళ్లి విషయం చెప్పొచ్చని మీ అకౌంట్ వున్నా బ్యాంకు కి వెళ్లి మీ అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

# వేసవిలో పశువులు కోళ్ల సంరక్షణ పై శ్రద్ధ పెట్టాలి డాక్టర్ గాయత్రీ



**లక్కవరపుకోట మార్చి 15, మేజర్ న్యూస్:**

ప్రస్తుత వేసవి లో రానున్న రోజులో వేసవి ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున పశువుల యజమానులు తమ పశువులను వేసవి వీడి నుంచి కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎల్ కోట ప్రభుత్వ పశు వైద్యురాలు డాక్టర్ కె గాయత్రీ తెలిపారు అలాగే పలు సూచనలు చేసారు వీలైనంత వరకు ఉదయం మరియు సాయంత్రం మాత్రమే మేతకోసం బయటకు తీసుకువెళ్ళాలి అన్నారు పాకలు/కొట్టాలు లేనివారు చెట్ల నీడలలో పశువులను ఉంచాలి అని పగటి సమయాలలో కొట్టాలు/ షెడ్లకు గోనె సంచులు కట్టి తడపడం వల్ల కాని, ఫ్యాన్లు, ఫాగర్స్ ఏర్పరచుకొని ఉష్ణోగ్రతను తగ్గించి చల్లగా ఉండేటట్లు చూడాలి అన్నారు .వీలైనంత ఎక్కువగా పచ్చిమేత అందించాలి. దాణా తడిపి ఇవ్వడం వలన పశువులు బలహీన పడకుండా, తొందరగా డీహైడ్రేషన్కు గురికాకుండా కాపాడవచ్చునని పసుగ్రాస వసతి ఉండే షెడ్లలో/ పాకలలో మేపడమే మంచిది అని పాకలు/కొట్టాలు షెడ్ చుట్టు ప్రక్కల నీడ నిచ్చే చెట్లను పెంచాలి అని అన్నారు .తగినంత పరిశుభ్రమైన చల్లని త్రాగునీరు అందుబాటులో ఉంచాలి. ప్రతి పశువుకు రోజుకు సుమారు 60–70 లీ? త్రాగునీరు అవసరం అని కోళ్ళఫారాలలోని కోళ్ళకు ఉదయం పూట దాణా ఇవ్వడం మానివేయాలి అని రాత్రిపూట 11.00 – 2.00 గం?ల మధ్య దాణా అందుబాటులో ఉంచాలి అన్నారు . లేయర్లుకు 20 మిల్లీ గ్రా/లీ, బ్రాయిలర్ కి 40 మిల్లీ గ్రా/లీ ఒక కోడి తాగే నీటిలో విటమిన్–సి కలిపి మధ్యాహ్నం సమయంలో ఇవ్వాలి అని సూచించారు

# పేదవారి అవసరాలను గుర్తించడానికే పి4 సర్వే

**విజయనగరం బ్యూరో, మార్చి 15, మేజర్ న్యూస్ :**

పబ్లిక్, ప్రైవేటు , పీపుల్ పార్టిసిపేషన్ –పి 4 పేరుతో నిర్వహిస్తున్న సర్వే కేవలం పేదవారి అవసరాలను గుర్తించడానికే నని, సంక్షేమం ఆగిపోతుందేమోననే అపోహలు వద్దని రాష్ట్ర సెర్ప్ మరియు ఎం.ఎస్.ఎం.ఈ, ఎన్.ఆర్.ఐ వ్యవహారాల శాఖా మంత్రి కొండాల్లి శ్రీనివాస్ తెలిపారు. పి 4 సర్వే ద్వారా జిల్లాలో 20 శాతం పేదవారికి ఎలాంటి అవసరాలు ఉన్నాయో గుర్తించి వారికి చేయూత నివ్వడం జరుగుతుందని తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో పి4 సర్వే, స్వర్ణ ఆంధ్ర ఏ2047 లో భాగంగా నియోజకవర్గం అభివృద్ధికి విజన్ ప్లాన్ తయారీ పై మంత్రి, జిల్లా ప్రత్యేకాధికారి డా.ఏ.బాబు ఆధ్వర్యం లో అధికారులతో చర్చ జరిగింది. ఈ కార్యక్రమం లో మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో పి 4 సర్వే 78 శాతం వరకు పూర్తయ్యిందని , మిగిలిన సర్వే మరో రెండు రోజుల్లో అధికారులు పూర్తి చేయాలనీ తెలిపారు. ప్రభుత్వం ఒంటరిగా అన్ని పనులు చేయలేదని, ప్రజల భాగస్వామ్యంతో పేదల అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోందని తెలిపారు. విజన్ ఆంధ్ర ఏ2047 ప్రణాళిక లో నియోజకవర్గం ప్రణాళిక తయారీ లో గజపతినగరం నియోజకవర్గం పై తయారు చేసిన మోడల్ ప్రణాళికను సి.పి.ఓ వివరించారు. విజన్ ఆంధ్ర ప్రణాళిక లో నున్న 10 సూత్రాలను, నియోజక వర్గం భౌగోళిక రూపం, వనరుల లభ్యత, సామజిక, ఆర్ధిక అభివృద్ధికి దోహద పడే అంశాలు, పంటలు , నీటి వనరులు , భౌతిక, సాంస్కృతిక, పర్యాటక అంశాలు, బలాలు, బలహీనతలు, అవకాశాలు, సవాళ్ళు స్వాట్ విశ్లేషణ తో , ఆర్ధిక ప్రణాళిక అభివృద్ధికి విజన్ ప్లాన్ తదితర అంశాల పై పవర్ పాయింట్ ద్వారా జిల్లా ప్రణాళికా అధికారి బాలాజీ వివరించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ గజపతినగరం నియోజకవర్గంలో ఆయిల్ పామ్ పంట అధికంగా ఉందని, పరిశ్రమ పెట్టడానికి అనేక మంది సిద్ధంగా ఉన్నారని, జిల్లా లో ఆయిల్ పామ్ పై సమగ్ర ప్రణాళిక ను తయారు చేయాలని తెలిపారు. అలాగే మామిడి కూడా ఎక్కువగా ఉందని, ఎన్ని ఎకరాల్లో, ఏ ఏ రకం వేస్తున్నారు, ఎంత ఉత్పత్తి వస్తోంది అనే అంశాల పై సమగ్ర నివేదిక ఇవ్వాలని తెలిపారు. ప్రతి పంటకు ఒక సమగ్ర ప్రణాళిక ఉండాలని అన్నారు. అందుబాటులోనున్న వనరులన్నిటినీ సామజిక, ఆర్ధిక అభివృద్ధికి మరల్చాలని తెలిపారు. ప్రతి మండల కేంద్రం లో ఒక బిజినెస్ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి 2 ఎకరాల భూమిని గుర్తించాలని, ప్రతి శాఖద్వారా ఎం.ఎస్.ఎం.ఈ అభివృద్ధికి తగు ప్రణాళికలతో ముందుకు రావాలని సూచించారు. అన్ని వనరులను విశ్లేషించుకొని నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలనీ తెలిపారు. జిల్లాలో పర్యాటకాభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా తాటిపూడి జలాశయం వద్ద పర్యాటకుల కోసం సౌకర్యాలను కల్పించవలసి ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ స్పందిస్తూ తాటిపూడి వద్ద బోటు విహార యాత్ర ద్వారా 2 నెలల్లో 35 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందని, బోటింగ్ కు మంచి ఆదరణ లభిస్తోందని తెలిపారు. తాటిపూడి వద్ద నున్న కాటేజీల నిర్వహణకు ప్రైవేటు వారికి ఇచ్చి అభివృద్ధి చేయాలని ప్రణాళిక వేయడం జరిగిందన్నారు. చింతపల్లి బీచ్ వద్ద నున్న 3 కాటేజీ లను పిపి మోడల్ లో అభివృద్ధి చేయడానికి , రహదారి అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. అలాగే రామతీర్ధం లో టెంపుల్ టూరిజం క్రింద 10 కోట్లతో అభివృద్ధి చేయడానికి కూడా ప్రతిపాదనలు పంపామన్నారు. రామనారాయణం వద్ద నున్నచేరువు ను వి.ఆర్.డి.ఏ ద్వారా సుందరీకరించి, వాకింగ్ ట్రాక్ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. నెల్లిమర్ల శాసన సభ్యులు లోకం నాగ మాధవి మాట్లాడుతూ మామిడి రైతులకు ఉత్పత్తిని పెంచడానికి అవసరమగు శిక్షణ అవసరమని తెలిపారు. చింతపల్లి బీచ్ ను అభివృద్ధి చేస్తే పర్యాటకుల సంఖ్య పెంచవచ్చునని తెలిపారు. ఐదేళ్ళ ప్రణాళికలు ఆచరణాత్మకంగా ఉండాలి %– % జిల్లా ప్రత్యేకాధికారి డా. అహ్మద్ బాబు :జిల్లా ప్రత్యేకాధికారి డా.అహ్మద్ బాబు మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లకు ప్రతి శాఖ వాస్తవ, ఆచరణాత్మకమైన ప్రణాళికలను రూపొందించాలని తెలిపారు. జిల్లాకు చెందిన ప్రోగ్రాం లు, ప్రాజెక్టులు కూలంకుషంగా ప్రణాళికలలో కనపడాలని, ప్రజల ఆలోచనలు కూడా జిల్లా అభివృద్ధికి అవసరమని తెలిపారు. భోగాపురం ఎయిర్పోర్ట్ వస్తున్న నేపథ్యం లో మామిడి వంటి పంటల వలన మంచి వ్యాపారం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ప్రజల నుండి వస్తున్న వినతుల పరిష్కారం ఏ విధంగా జరుగుతోంది, ఎలా మెరుగుపరచాలి అనే అంశాలు, పి 4 , ఇతర సర్వే లు జరుగుతున్న తీరు, పధకాల అమలు , జిల్లా అభివృద్ధి తదితర అంశాల పరిశీలనకు, పర్యవేక్షణ కు ప్రత్యేకాధికారిగా ప్రభుత్వం పంపిందని, అధికారులందరి సహకారం తో జిల్లాను ముందుకు తీసుకు వెళ్ళడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ సమావేశం లో మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, ఆర్.డి.ఓ కీర్తి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛా ఆంధ్రాలో అందరూ భాగస్వామ్యం కావాలి

## -ఎంపీడీవో ఎస్ రామకృష్ణ



**బాడంగి, మార్చి 15, మేజర్ న్యూస్:**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాఆంధ్ర కార్యక్రమంలో అధికారులు అందరూ ప్రజా ప్రతినిధులతో కలిసి సమన్వయంగా పనిచేసి ప్రజలందరినీ భాగస్వామ్యంగా చేసుకొని విజయవంతం చేయాలని ప్రజలందరూ దీనిలో పాల్గొనాలని కోరుతూ అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలందరి చేతశనివారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ప్రతిజ్ఞ చేయించారు ఎంపీడీవో ఆధ్వర్యంలో హై స్కూల్ విద్యార్థులతో కలిసి అన్ని డిపార్ట్మెంట్లకు చెందిన అధికారులు ప్రజాప్రతినిధులు తో కలిసి బాడంగి మెయిన్ రోడ్డు మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు షాపులను తనిఖీ చేసి ప్లాస్టిక్ పాలిథిన్ కవర్లను క్రయ విక్రయాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు పరిసరాలు పరిశుభ్రం తోనే ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో అన్నారు ఈ కార్యక్రమంలో వారి తోపాటు హైస్కూల్ ఉపాధ్యాయులు సిడిపిఓ కే రాజ్యలక్ష్మి అంగన్వాడి సూపర్వైజర్ ఏ శ్రీదేవి, ఎం ఏ ఓ కే శిరీష , ఆర్డబ్ల్యూఎస్ డి ఎస్ శేఖర్ రావు, తదితరులు పాల్గొన్నారు

# ఎరుకల పాకలు లో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర



**బాడంగి, మార్చి 15, మేజర్ న్యూస్:**

మండలంలోని ఎరుకల పాకలు గ్రామములో గ్రామ సర్పంచ్ పాలవలస పార్వతి మరియు ఎంపీటీసీ పాలవలస గౌరు ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ ప్రజలందరూ కలిసి గ్రామాన్ని సుందరవందంగా తయారు చేశారు, ఈ సందర్భంగా టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో అభివృద్ధి పనులు సరవేగంగా జరుగుతున్నాయని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం అమలు చేసిందని దానిని ఈ గ్రామంలో ప్రతి మూడవ శనివారం తప్పనిసరిగా ఆ కార్యక్రమం ను విజయవంతం చేస్తామని ప్రజలందరి చేత ఆయన ప్రతిజ్ఞ చేయించారు

# గర్భాం లో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర. గ్రామ సభ.!

## -ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడమే గ్రామ సభ ముఖ్య ఉద్దేశం.!-పర్యావరణాన్ని కాపాడండి: ఎంపీడీఒ గొర్లె. భాస్కరరావు.!-పెద్ద ఎత్తున హాజరైన ప్రజా ప్రతినిధులు, ప్రజలు.!



**మెరకముడిదాం మార్చి15 మేజర్ న్యూస్.**

గర్భాం మేజర్ పంచాయతీ లో శనివారం నిర్వహించిన " స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర" గ్రామ సభ మండలానికే ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని చెప్పడం లో సందేహం లేదు.. గ్రామ సభకు ప్రజాప్రతినిధుల హాజరైన తీరు చూస్తుంటే ఒకింత స్థానిక సంస్థల ఎన్నికలు వాతావరణాన్ని తలపించింది. పోటా, పోటీగా ఎన్నడూ లేనివిధంగా మండల కేడరుకు చెందిన ఇరు పార్టీల ప్రజా ప్రతినిధులు గ్రామ సభకు హాజరయ్యారు. అధిక సంఖ్యలో వచ్చిన ప్రజా ప్రతినిధులు హాజరు చూసి ప్రజలు ఆశ్చర్యపోవడం కనిపించింది. ఈ ప్రజా ప్రతినిధుల హాజరు తీరును చూసిన ఆ గ్రామ ప్రజల్లో అప్పుడే ఎన్నికలు వచ్చేసాయా అన్నట్లు గుసగుసలు వినిపించాయి. ఇక విషయానికి వస్తే" స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ" ఆంధ్ర పేరుతో గర్భాం లో ప్రత్యేక గ్రామ సభను మండల అభివృద్ధి అధికారి మరియు స్పెషల్ ఆఫీసర్ గా వ్యవహరించిన గొర్లె.భాస్కరరావు ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు మధ్య నిర్వహించారు. ఎంపీడీఒ ఆదేశాలతో మండలంలో గల 29 పంచాయతీల్లోనూ ప్రత్యేక గ్రామసభలు స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర పై ఆయా పంచాయతీల కార్యదర్శిలు నిర్వహించారు. గర్భాం లో అయితే ఎన్నడూ ఎరగని విధంగా మండల స్థాయి కేడర్ కు చెందిన గర్భాం మేజర్ పంచాయతీ ప్రజా ప్రతినిధులు అందరూ ఈ గ్రామ సభకు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఒ గొర్లె. భాస్కరరావు అధ్యక్షత వహిస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం "స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర " దిశగా పనిచేయుటకు ఇలాంటి గ్రామసభలు ఉపయోగపడతాయని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి , పర్యావరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఒకసారి వినియోగించిన ప్లాస్టిక్ వస్తువులను నిషేధించడం, వాటి స్థానంలో పర్యావరణానికి మేలు చేసే వస్తువులను మాత్రమే వినియోగించాలని గ్రామ సభకు వచ్చిన వారిని కోరారు. అనంతరం ఎంపీడీఒ భాస్కరరావు, సర్పంచ్ గాబ్రియల్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు తాడ్డి సన్యాసినాయుడు, వైయస్సార్ పార్టీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు తాడ్డి. వేణుగోపాలరావు, టిడిపి ఎంపీటీసీ తాడ్డి. చంద్రశేఖర్, టిడిపి మాజీ ఎంపిటిసి తాడ్డి. శ్రీధర్ రావు, వైయస్సార్ పార్టీ నాయకుడు సత్తారు. శ్రీనివాసరావులు తో కలసి అధికారులు గర్భాం వీధులలో షాపులకు వెళ్లి ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఇకనుంచి ప్లాస్టిక్ వస్తువులను వాడితే చర్యలు ఉంటాయని, వాటి స్థానంలో ప్రత్యమ్నాయ వస్తువులను వాడుకోవాలని ఈ సందర్భంగా షాపు యజమానులను ఎంపీడీఒ భాస్కరరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ ఈవో విశ్వనాథం, పంచాయితీ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, మండల ఇంజనీరింగ్ అధికారి హరికృష్ణ, మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, మండల సర్వేయర్ శంకరరావు, గృహ నిర్మాణ శాఖ ఏఈ మురళి, ఏవో సుధాకర్ పట్నాయక్, సీనియర్ బోర్ మెకానిక్ దేవుడు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఆసుపత్రిలో పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన:



**బొబ్బిలి, మార్చి 15: మేజర్ న్యూస్:**

బొబ్బిలి ఫ్లైఓవర్ పైన శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఆసుపత్రికి వెళ్లి ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) పరామర్శించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ గేదెల శశిభూషణ్ మరియు డ్యూటీ డాక్టర్లతో మాట్లాడి గాయపడిన వారి పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే బొబ్బిలి ఆర్డీవో శ్రీ రామ్మోహన్ రావు మరియు లిఎమ్మార్వో ఎం.శ్రీను ఆసుపత్రికి వచ్చి క్షతగాత్రులను పరామర్శించారు.డాక్టర్ల సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం గాయపడినవారిని 108లో విశాఖపట్నం పంపేందుకు అవసరమైన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు.

# 50 మద్యం బాటిళ్లు స్వాధీనం



**రామభద్రపురం, మార్చి 15 (మేజర్ న్యూస్):**

మండల కేంద్రంలోని గ్యాస్ గోదాము వద్ద శనివారం సాయంత్రం 50 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ వెలమలప్రసాద్ తెలిపారు. బాడంగి మండలం విన్నవలస గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఈ బాటిళ్లను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని బాటిళు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అప్పారావు, హెచ్సీ నారాయణ, వీసీ శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలి:

## -స్వచ్ఛాంధ్ర ర్యాలీ ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, మార్చి 15: మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర" కార్యక్రమం ఈరోజు బొబ్బిలి పట్టణంలోని సిహెచ్ సి ప్రభుత్వ ఆసుపత్రి మరియు మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరవ లిఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన మాట్లాడుతూ, ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని, ప్రజల రాకపోకలు సాగించే ప్రాంతాల్లో అడ్డంకులు లేకుండా చేయడం వంటివి ఈ కార్యక్రమంలో భాగమని అన్నారు. ప్రతి నెల ఒక కొత్త అంశం తీసుకొని ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎల్.రామలక్ష్మి, ఎమ్మార్వో ఎం.శ్రీను, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గేదెల శశిభూషణ్, ఆసుపత్రి సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం



**విజయనగరం కార్పోరేషన్, మార్చి 15, మేజర్ న్యూస్:**

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. ఈరోజు గంటస్తంభం నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రదర్శనను జిల్లా ప్రత్యేక అధికారి బాబు, జిల్లా కలెక్టర్ డాక్టర్ అంబేద్కర్, ఆర్డిఓ దాట్ల కీర్తి తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరిసరాల పరిశుభ్రతే ధ్యేయంగా ప్రజలలో మరింత అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది అన్నారు. ఈ నెల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై విస్తృత ప్రచారం కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ మహమ్మారి అధికంగా వ్యాపిస్తుందని అన్నారు. అందువల్లనే ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండి ప్లాస్టిక్ వాడకాన్ని గణనీయంగా తగ్గించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రమణమూర్తి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గోట్టాపు

**విజయనగరం టౌన్, మార్చి 15, మేజర్ న్యూస్:**



రాష్ట్ర గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి గుమ్మడి సంధ్యారాణి ని శనివారం కొప్పుల వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్ గోట్టాపు చిన్నం నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గుమ్మడి సంధ్యారాణి గిరిజనుల , స్త్రీ శిశు సంక్షేమ శాఖా ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ సంక్షేమ నాయకులు బొత్స వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ వ్యర్థాలు.. వాటిని మలిచి తయారు చేస్తే గృహాలంకరణ వస్తువులు



**పూసపాటిరేగ, మార్చి 15,మేజర్ న్యూస్:**

ప్లాస్టిక్ వ్యర్థాలు అనర్థాలు అనే భావన సమాజంలో వెంటాడుతుండేది. అటువంటి ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టడం రాష్ట్ర ప్రభుత్వం యంత్రాంగానికి సవాలుగా మారింది. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తోంది. అందులో భాగంగా పూసపాటిరేగ మండలంలోని ప్రతి మూడవ శనివారం గ్రామాల్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తోండగా తాజాగా శనివారం మండల కేంద్రమైన పూసపాటిరేగలో మండల స్థాయి అధికారులు వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. పాలిథిన్ కవర్లు,ప్లాస్టిక్ గ్లాసులు వంటి వాటిని సేకరించి వాటి ద్వారా అందమైన గృహాలంకరణ వస్తువులను తయారుచేసి అబ్బురపరిచారు.20 నుంచి 30 వరకు వివిధ రకాల మనసులను దోచే విధంగా గృహాలంకరణ వస్తువులను తయారుచేసి మహిళలు ఔరా అనిపించారు. ప్లాస్టిక్ వేదాలతో తయారుచేసిన ఈ గృహాలంకరణ వస్తువులను ఎంపీడీవో రాధిక ఆధ్వర్యంలో మండల స్థాయి అధికార సిబ్బంది తయారుచేసిన గృహాలంకరణ వస్తువులను మండల కేంద్రమైన పోషపాటిరేగ జాతీయ రహదారి కూడలిలో ప్రత్యేక స్టాల్స్ ను ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వ్యర్థాలు వాటి వలన కలిగే అనర్థాలతోపాటు వ్యర్థాలతో అందమైన గృహాలంకరణ వస్తువులను కూడా తయారు చేసుకోవచ్చు అని అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై ఈ సందర్భంగా మండలాధికార సిబ్బంది అంతా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి జ్ఞానేశ్వర్రావు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సన్మార్గంలో జీవించకుంటే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు

## - విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,



**విజయనగరం క్రైమ్, మార్చి 15, మేజర్ న్యూస్:**

జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలో నివసిస్తున్న రౌడీ షీట్లు మరియు ఇతర బ్యాడ్ క్యారక్టరు షీట్లు కలిగిన వ్యక్తులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో సంబంధిత పోలీసు అధికారులు మార్చి 15న జిల్లాలోని ఆయా పోలీసు స్టేషన్లకు పిలిచి, మంచి ప్రవర్తన కొరకు కౌన్సిలింగు నిర్వహించారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - రౌడీ షీట్లు కలిగిన వ్యక్తుల ప్రవర్తన, వారు నిర్వర్తించే పనులు, ప్రస్తుత వారి జీవన విధానం పట్ల నిఘా పెట్టాలని అధికార్లను జిల్లా ఎస్పీ ఆదేశించారు. రౌడీ షీటర్ల దురుసుగా ఉంటూ, మళ్ళీ నేరంకు పాల్పడే అవకాశం ఉన్నట్లుగా వారి ప్రవర్తన ఉన్నట్లయితే వారిపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలని, వారిని మంచి ప్రవర్తన కొరకు బైండోవరు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. నేర ప్రవృత్తిని విడనాడకుంటే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించాలన్నారు. అదే విధంగా వివిధ బ్యాడ్ క్యారక్టరు షీట్లు కలిగిన వ్యక్తులను వారు నివాసం ఉంటున్న పరిధిలో పోలీసు స్టేషనుకు పిలిచి, కౌన్సిలింగు నిర్వహించాలని అధికారులను జిల్లాఎస్పీ ఆదేశించారు. ముఖ్యంగా వారి జీవనోపాధికి చేస్తున్న వృత్తులు, ఎక్కడ పని చేస్తున్నదన్న విషయాలపై ఆరా తీయాలన్నారు. బిసి షీట్లు కలిగిన వ్యక్తులకు లేటెస్ట్ ఫోటోలు తీసి, హిస్టరీ షీట్లులో పొందుపర్చాలని, వారి వివరాలను, ఫోటోలను సిసిటిఎన్ఎస్ లో నిక్షిప్తం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.జిల్లా ఎస్పీగారి ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు తమ స్టేషను పరిధిలోని బిసిలను, రౌడీలను స్టేషనుకు పిలిచి, వారి నేర ప్రవర్తన, గురించి జీవనోపాధి, చేస్తున్న వృత్తులు గురించి ఆరా తీసి, రికార్డుల్లో వివరాలను నమోదు చేసారు.

# కిత్తన పేట లో బోర్ వెల్ రిపేర్



**లక్కవరపుకోట మార్చి 15 (మేజర్ న్యూస్):**

మండలములోని కిత్తన పేట గ్రామం లో పాడయి పోయిన బోర్ వెల్ ని శనివారం క్రాస్ ప్రోగ్రాం లో భాగంగా సర్పంచ్ ఎంపీటీసీ ల ఆధ్వర్యములో రిపేర్ చేసారు ఈ సందర్బంగా పూర్తిగా పాడయి పోయిన బోర్ వెల్ కి కొత్త పరికరాలు టెక్నిసియన్ లు అమర్చారు ఈ సందర్బంగా కార్యదరర్శి శైలజా మాట్లాడుతూ గ్రామములో వేసవి కాలం కారణంగా ప్రజలకు ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు పారిశుద్యం పై ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమము లో సర్పంచ్ దుక్క వెంకటరావు కలవల పల్లి జగ్గన్నదొర వార్డ్ నంబర్స్ పాల్గొన్నారు

# రూ.14 కోట్లతో అంగన్వాడీల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు చర్యలు

## -ఐసీడీఎస్ ఆర్ జేడీ చిన్నయిదేవి



**రామభద్రపురం, మార్చి 15 (మేజర్ న్యూస్):**

అంగన్వాడీ కేంద్రాల్లో మౌళిక సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.14 కోట్లు వెచ్చిస్తుందని ఐసీడీఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ చిన్మయిదేవి తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న అంగన్వాడీ పాల సరఫరా కేంద్రాన్ని శనివారం ఆమె తనిఖీచేశారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ ఈ ఏడాది విజయనగరం, శ్రీ కాకుళం, విశాఖపట్టణం, అల్లూరి సీతారామారాజు, అనకాపల్లి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఉన్న 13 వేల 819 అంగన్వాడీ కేంద్రాల్లో ఈ సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ప్యాన్లు, లైట్లు వంటి సౌకర్యాల కల్పనకు ఈ నిధులు కేటాయించిందని తెలిపారు. మంచినీటి సౌకర్యానికి ఒక్కొక్క కేంద్రానికి రూ.17వేలు, మరుగదొడ్ల నిర్మాణానికి రూ.36వేలు ఖర్చు చేస్తుందని తెలిపారు. అలాగే 850 అంగన్వాడీ సెంటర్లలో ఆట వస్తువులు తదితరవాటి కోసం కోటి రూ.68 లక్షల 30వేలు అందజేస్తుందని తెలిపారు. మోడల్ అంగన్వాడీ సెంటర్ల వద్ద రైన్వాటర్ హార్వెస్టింగ్ ఫిట్స్ నిర్మాణానికి రూ.16వేలు ఖర్చు చేస్తున్నామని అన్నారు. అంగన్వాడీలను బలోపేతం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా 3 వేల 173 మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా అప్గ్రేడ్ చేయడానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 139 అంగన్వాడీ సెంటర్లలో పిఎం జనం కింద కార్యక్రమాలు రూపొందిస్తుందని తెలిపారు. ఈ జిల్లాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపావ ఎని తెలిపారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లల రక్తహీనత నివారణకు వైటమిన్ - ఎ మాత్రలు కూడా అందిస్తున్నామని, వీటితోపాటు పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సరఫరా కేంద్రంలో ఉన్న స్టాకు రిజిష్టర్ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోదాము ఇన్చార్జ్ బండారు నాగరాజు కూడా పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## -పరీక్షా కేంద్రాల వద్ద 144 సక్షన్

**రామభద్రపురం, మార్చి 15 (మెట్రో వాయిస్):**

ఈ నెల 17వ తేదీ నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖాధికారి అమిటి తిరుమల ప్రసాద్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఆయన పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 510 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయనున్నారని, వీరికి 2 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో బెంచీలు, మంచినీటి సౌకర్యం, ప్యాన్లు, మరుగుదొడ్లు, మంచినీరు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9:30 నుంచి 12:40 నిమిషాల వరకు పరీక్షలు జరుగుతాయని, అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు హాజరుకావాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా 144 సెక్షన్ విధించామని తహసీల్దార్ను కోరామని తెలిపారు.

# ఎల్ కోట తహసీల్దార్ కార్యాలయం లో స్వచ్ఛంద్ర పాల్గొన్న తహసీల్దార్



**లక్కవరపుకోట మార్చి 15 (మేజర్ న్యూస్):**

మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం లో స్వచ్ఛంద్ర స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఎల్ కోట తహసీల్దార్ ప్రసాద రావు ఆద్వర్యములో రెవిన్యూ అధికారులు నిర్వహించారు కార్యాలయం లోపల పరిసర ప్రాంతాలను శుభ్రపర్చారు అలాగే మొక్కలను నాటారు ఈ సందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రముగా ఉంచడం ద్వారా అనేక రోగాల నుంచి రక్షింప బడతామని వ్యాధులను కలిగించే క్రిమి కీటకాల వృద్ధి ఆగుతుందని ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పట్ల భాధ్యత కలిగి ఉండాలని అలాగే మొక్కలు నాటి వాటిని చెట్లును చేసే భాద్యత కూడా అందరూ తీసుకుంటే గ్లోబల్ వార్మింగ్ నుంచి మనము మన భవిష్యత్తు తరాలు కాపాడబడతాము అన్నారు ఈ కార్యక్రమం లో డి టి రమేష్ ఆర్ ఐ సన్యాసిరావు మండల సెర్వేయర్ వి ఆర్ ఓ లు జూనియర్ అస్సిస్టెంట్ సీనియర్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు

# మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## -ఆరికతోట పల్లె నింద్రలో సీఐ నారాయణరావు



**రామభద్రపురం, మార్చి 15 (మేజర్ న్యూస్):**

ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున మోసాలు జరుగుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావు కోరార ఎ. పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి ఆరికతోట సచివాలయంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలు తెలుసుకునేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువవుతున్నాయని, వాటిపై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగి కుటుంబాలు వీధిన పడుతున్నాయని, కావున ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే మైనర్లు వాహనాలు నడపడం వలన, సెల్ ఫోన్ మాట్లాడుతుండగా జరిగే ప్రమాదాలను కూడా వివరించారు. గంజాయి, ఇతర మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరిం చారు. మహిళా చట్ట నిబంధనలు, శక్తి యాప్పై అవగాహన కలిగిఉండాలన్నారు. దీనిపై జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. గంజాయి విక్రయించినా, వి నియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్సీ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకం లక్ష్యాలు పూర్తిచేయాలి

## -ఏపీడీ రమామణి



**రామభద్రపురం, మార్చి 15 (మేజర్ న్యూస్):**

మండలంలో ఉపాధిహామీ పథకం లక్ష్యాలు పూర్తిచేయడానికి సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఉపాధి ఏపీడీ రమామణి కోరారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో శనివారం ఆమె టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది ఎన్ని పనులు జరిగాయి, ఇప్పటివరకు ఎన్ని పనులు పూర్తి చేశారని అధికారులను ప్రశ్నించారు. అలాగే ప్రతీ వేతనదారుడికి కనీస వేతనం గిట్టుబాటు అయ్యే విధంగా చూడాలని తెలిపారు. రెండుపూటలు పనులు చేసి నాణ్యమైన పనులు నిర్వహించాలన్నారు. లేబర్ శాతం పెంచాలని సూచించారు. కొత్త పనులు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. పెంట గుమ్ములు, షోక్పట్ల నిర్మాణాలపై దృష్టిసారించాలని, గోకులాల నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి పథకం ఏపీవో గొలగాని త్రినాథరావు, టీఏ ఈదుబిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



**రామభద్రపురం, మార్చి 15(మేజర్ న్యూస్):**

మండల కేంద్రంలోని షిరిడి సాయిబాబా ఆలయ ఆవరణలో శనివారం ఉచిత చల్లని మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని కమిటీ సభ్యులు ప్రారంభించార ఎ. వేసవి తీవ్రత దృష్ట్యా జాతీయ రహదారి గుండా ప్రయాణించే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఎండాకాలమంతా ఈ మజ్జిగ పంపిణీ చేస్తామని నిర్వాహకులు రామకృష్ణ, వసంతుల శశి, గొర్లె తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భారీ ఎత్తున అన్నదానం నిర్వహిస్తున్నారు.

# అనుమతి లేకుండా ఇతరుల భూమిపై వెళితే పోలీస్ కేసులు నమోదు చేస్తాం:

## - సకాలంలో కేసులు పరిష్కారం చేస్తున్న తహసీల్దార్ శ్రీను



**బొబ్బిలి, మార్చి 15: మేజర్ న్యూస్:**

ఇతరుల భూముల పై ఎలాంటి అనుమతులు లేకుండా వెళితే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఎం. శ్రీను తెలిపారు.ఈ మేరకు బొబ్బిలి మండలం రంగరాయపురం గ్రామంలో సర్వే నెంబర్ 109లో 3 ఒక ఎకరం 84 సెంట్లు విస్తీర్ణం గల ప్రభుత్వ భూమి 30 సంవత్సరాల కిందట పైల రాములకు అప్పటి రెవెన్యూ అధికారులు డి డి పట్టా మంజూరు చేశారు. కొంతకాలం సాగుచేసిన తర్వాత ఆయన మృతి చెందడంతో భార్య పైల గెడ్డమ్మకు భర్త రాములు నుండి ఆమెకు రెవిన్యూ అధికారులు భూమిని మార్పిడి చేశారు అంతే. ఆమె కొంతకాలం సాగు చేసి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు అంగీకారంతో ఆమె చిన్న కుమారుడు పైల సన్యాసిరావుకు భూమిని పట్టాదారు పాసుపుస్తకాలు, మంజూరు చేశారు. గత కొంతకాలంగా కునికివాని వలస కు చెందిన చొక్కాపు నర్సింగరావు,యామల రమణ, కునుకు త్రినాధరావు భూమ్మీదకి వెళ్లకుండా దౌర్జన్యంకు పాల్పడుతున్నారని తహశీల్దార్ ఎం శ్రీను కు భూ యజమాని పైల సన్యాసిరావు తహశీల్దార్ కార్యాలయం రెవెన్యూ కోర్టులో ఫిర్యాదు చేయగా శనివారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎం,ఉప తహశీల్దారు సుబ్బారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ కుమార్ లు ఇరువర్గాలను విచారించారు. దౌర్జన్యం గా పాల్పడి బెదిరిస్తున్న వ్యక్తుల వద్ద భూమికి సంబంధించిన ఎటువంటి ఆధారం లేకపోవడంతో భూమ్మీదకి వెళ్లకుండా అడ్డుకున్న వ్యక్తులపై తహశీల్దార్ ఎం శ్రీను ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ యజమాని పైల సన్యాసిరావు కు పూర్తి స్థాయిలో హక్కులు ఉన్నాయని తహశీల్దార్ ఎం శ్రీను తెలిపారు. ఎటువంటి పట్టాలు లేకుండా ప్రభుత్వ భూముల ఆక్రమణ చేసిన పట్టాలి ఇచ్చిన వ్యక్తులని సాగు చేయకుండా అడ్డు తగిలిన కఠిన చర్యలు తప్పవని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# రెండు గడ్డివాములు దగ్ధం



**బాడంగి, మార్చి 15, మేజర్ న్యూస్:**

మండలంలోని గజరాయిని వలస గ్రామానికి చెందిన రెడ్డి నాగేశ్వరరావు యొక్క రెండు గడ్డివాము లు శనివారం దగ్ధమయ్యాయి సుమారుగా 30 వేల రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు మండల అగ్నిమాపక శాఖ అధికారి రామ సూర్యరావు తెలిపారు సకాలంలో అగ్నిమాపక సిబ్బందితో అగ్నిమాపక శకటం సంఘటన స్థలమునకు చేరుకుని మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పిందని ఆయన తెలిపారు ఈ సంఘటన కేర్ లెస్ స్మోకింగ్ వలన జరిగి ఉండవచ్చునని ఆయన అన్నారు

# విద్యార్థులకు నైతిక విలువలు నేర్పించాలి

## -ఎంఈఓలు సూర్యనారాయణ మూర్తి, విజయ్ కుమార్-

## ఘనంగా సరస్వతీ శిశుమందిర్ పాఠశాల వార్షికోత్సవం



**నెల్లిమర్ల, మార్చి 15, మేజర్ న్యూస్:**

విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు నేర్పించాలని ఎంఈఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తి, ఈపు విజయ్ కుమార్ సూచించారు. పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓలు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ధ్యేయంగా సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలను నిర్వహించడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం, నృత్య ప్రదర్శనలు అతిథులను, తల్లిదండ్రులను అలరించాయి. ప్రధానాచార్యులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ పూర్వ అధ్యక్షులు ఉమాబాలాజి, భీమిలి డైట్ కళాశాల అధ్యాపకులు సారిపల్లి త్రినాధ్ రావు, శిశుమందిర్ సమితి ప్రతినిధులు ప్రసాద్, సీతారాములు, సత్యం, రోటరీ క్లబ్ కార్యదర్శి శంకర్ రెడ్డి, అమ్మ సొసైటీ సభ్యులు పురుషోత్తం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెదుళ్ళవలస పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర



**ఆమదాలవలస రూరల్, మార్చి 15, మేజర్ న్యూస్**

ఆమదాలవలస మండలం వెదుళ్ల వలస మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యవంతమైన జీవనం సాగించే సంకల్పంతో ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహణకు పిలుపునిచ్చిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి నారాయణరావు అన్నారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్, పాలిథిన్ కవర్ల నిషేధాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని, వాటి స్థానంలో కాటన్ బ్యాగులను వాడాలని గ్రామస్తులకు సూచించారు. పలువురికి కాటన్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిని, విద్యార్థులు పాల్గొన్నారు

## పరీక్షా ఏర్పాట్లు పరిశీలించిన ఎంఈఓ..



నరసన్నపేట మార్చి 15 మేజర్ న్యూస్ :

17వ తేదీ నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు, నరసన్నపేట మండలం లోని 5 పరీక్షా కేంద్రాలలో 1212 మంది విద్యార్థుల పరీక్షలు రాయనున్నారని, పరీక్ష నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు కల్పన ఐదు పాఠశాలల్లోనూ పూర్తి చేయడం జరిగిందని, విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయడమైనదని, ఐదు పరీక్షా కేంద్రాలలో ఉన్న మౌలిక వసతులపై పరిశీలించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు తెలియజేశారు. విద్యార్థులు భయాందోళన వీడి ఆత్మవిశ్వాసంతో నమ్మకంతో పరీక్షలను సమర్థవంతంగా రాయాలని ఎంఈఓ సూచించారు. పరీక్షల నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని ఎంఈఓ తెలియజేశారు. ఈ పరిశీలనలో నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాల్తీన్ నివారణతో పర్యావరణం పరిరక్షణ.

### -ఎంపిడిఓ.రాజేంద్రప్రసాద్.




దత్తి రాజేరు:(మేజర్ న్యూస్)

పాల్తీన్ వినియోగం నివారణకు ప్రతి ఒక్కరూ క్రుషిచేయాలని తద్వారా పర్యావరణ పరిరక్షణ చేపట్టవచ్చని ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ అన్నారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లోబాగంగా మూడవ శనివారం మండలంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం లోమాట్లాడారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయం నుండి ర్యాలీ చేపట్టారు. అలాగే పలువురు ఉద్యోగులు,విద్యార్థులు తో కలసి పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతిజ్ఞ చేయించారు.ప్రబుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛదివాస్ కార్యక్రమం అమలు చేసిందని ప్రతి గ్రామంలో మూడవ శనివారం చేపట్టాలన్నారు. మండలంలో అన్ని గ్రామాలో పాఠశాలలో, ప్రబుత్వ కార్యలయాలలోస్వచ్ఛ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో తాశిల్దార్ విజయ్ కుమార్, ఎంఈఓ2 సుధాకర్, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ రౌతు గోవింద పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నపుడే శారీరక ఆరోగ్యం, మానసిక ప్రసాంతతత

### -జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,



పార్వతీపురం, మార్చి 15, మేజర్ న్యూస్ :

దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ప్రారంభించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈరోజు పార్వతీపురం మన్యం జిల్లా ఎస్ప ఎస్.వి. మాధవరెడ్డి, అధికారులు ,సిబ్బంది క్యాంపు కార్యాలయం,పార్వతీపురం రూరల్ పోలీస్ స్టేషన్ ప్రాంగణం చుట్టుపక్కల ఉన్న పరిసరాలను స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రం చేశారు. గడ్డపారలు, గుణపాలు చేతపట్టి చుట్టుపక్కల పరిసరాలలో వుండే చెత్తా చెదారం, పిచ్చిమొక్కలను,పచ్చికను తొలగించి పరిశుభ్రం చేశారు. చిన్న చిన్న గుంతలును పూడ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ మన ఇల్లు లాగానే మన కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుందని అందువలన మనసు ప్రశాంతతతో కూడి ఆరోగ్యకర వాతావరణంలో,క్రమశిక్షణగా విధులు నిర్వర్తించొచ్చు అన్నారు. ఎస్పీ పిలుపు మేరకు ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల, ఎస్డిపిఓ, సర్కిల్ కార్యాలయాల అధికారులు సిబ్బంది పాల్గొని వారి స్టేషన్లు కార్యాలయాలు శుభ్రం చేయడంతో పాటుగా చుట్టుపక్కల పరిసరాలలో వుండే చెత్తా చెదారం, పిచ్చిమొక్కలను,పచ్చికను తొలగించి పరిశుభ్రం చేశారు.ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురాన, ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఏఆర్ ఆర్ఐ లు రాంబాబు, ఆర్ఎస్ఐలు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ పారిపెల్లమ్మ అమ్మవారి గోడపత్రిక ఆవిష్కరణ



మునగపాక మార్చి 15 మేజర్ న్యూస్

ఉత్తరాంధ్రాకే ప్రసిద్ధి చెందిన , కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి శ్రీ శ్రీ పారిపెల్లమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం ఈనెల 18 మంగళవారం ఎ.ు ు న ం ంా నిర్వహించడానికి ఏర్పాటు పూర్తి చేశారు, దీనిలో భాగంగా గోడ పత్రిక శనివారం ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్, ప్రగడ నాగేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్ లాలం భవాని, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మండల టిడిపి అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరాహ నర్సింగరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో మద్దాల దొరమ్మ నాయుడు, మల్ల శేషు, సూరిశెట్టి రాము, మల్ల ప్రసాద్, ఆడారి బాలాజీ,మల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛ పార్వతీపురాన్ని తయారు చేసుకుందాం

### -పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి-నేటి స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర క్రమాన్ని విజయవంతం చేయాలి-పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు




పార్వతీపురం, మార్చి 15, మేజర్ న్యూస్ :

పార్వతీపురం పట్టణాన్ని స్వచ్ఛ పార్వతీపురం చేద్దామని పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. నేటి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిసరాలలో పారిశుద్ధ్య కార్మికులచె అపరిశుధ్యన్నే తొలగింపు కార్యక్రమాన్ని శనివారం చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెలగం, అన్న క్యాంటిన్, మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాలలో అపరిశుధ్య నిర్మూలన చర్యలు చేపడుతున్నామన్నారు. అలాగే ములుగు కాలువలలో సిల్ట్ ను తొలగించి, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగింపు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ తొలగించిన చెత్తను గ్రామానికి దూరంగా డంపింగ్ యార్డ్ వద్ద డంప్ చేస్తున్నామన్నారు. అనంతరం గ్రామంలో నీటి గుంటల వద్ద, ములుగు కాలువలో, బోరు బావుల వద్ద, పరిశుద్ధ పరిసరాల వద్ద బ్లీచింగ్ జల్లి క్లోరినేషన్ నేషన్ చేపడుతున్నా మన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలందరికీ ఇంటి చుట్టూ రోడ్డుపైన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను వేసి ఉంచాలన్నారు. ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు దరిచేరకుండా ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ఉంటారని అవగాహన కల్పించారు. గ్రామంలో సీసీ రోడ్ల పైన పశువులను కట్టడం గాని వ్యవసాయతర వ్యర్థాలను రోడ్లు పై వేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. అలాగే భోజనం చేసే ముందు కానీ అనంతరం కాళ్లు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే వినియోగదారు ల హక్కుల పట్ల అవగాహన ఉండాలి

### -పార్వతీపురం వినియోగ దారుల ఫోరం అధ్యక్షులు పెంటపాటి సూర్యా రావు-స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వినియోగదారుల హక్కుల దినోత్సవం-పాల్గొన్న సర్పంచ్ ఇందుమతి, ఎం రామకృష్ణ, ఎన్ మధుసూదనరావు, తదితరులు



గరుగుబిల్లి, మార్చి15, మేజర్ న్యూస్.

విద్యార్థులకు విద్యార్థి దశ నుండే వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని పార్వతీపురం వినియోగదారుల ఫోరం అధ్యక్షులు పెంటపాటి సూర్యారావు కోరారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్స వంను పార్వతీపురం వినియోగ దారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈసందర్భంగా పార్వతీ పురం వినియోగదారుల ఫోరం అధ్యక్షులు సూర్యారావు మాట్లా డుతూ నిత్యము కొనుగోలు చేస్తున్న అనేక రకాల సరుకులపై తూనికలు మరియు కొలతలు విషయంలో వినియోగదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందన్నారు. అదే విధముగా నాణ్యత విషయంలో అనేక రకాలుగా మోసపోతున్నారని వీటిని నివారించుటకు వినియోగ దారుల సంఘాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎటువంటి రుసుము లేకుండా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి మాట్లాడుతూ వినియోగ దారుల సంఘాల సమాఖ్యను ఏర్పా టు చేసి ప్రజలకు మరింత విస్తృతం గా సేవలు అందించాలని కోరారు వినియోగదారుల ఫోరం ప్రధాన కార్యదర్శి మాన్యం రామకృష్ణ మాట్లా డుతూ పార్వతీపురం వినియోగ దారుల ప్రారంభం ప్రారంభించి దాదా పు 30 సంవత్సరాల అవుతుంద న్నారు. అయినప్పటికి ప్రజలు విని యోగదారుల సంఘమును విని యోగించు కోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము కంటి తుడుపుగా చర్యలు తీసుకుం టుందని తెలిపారు. న్యాయవాది ఏ ఎల్ పి రాజు మాట్లాడుతూ ప్రజలు నిత్యం మందులు కొనుగోలు చేస్తా రని మందులు కొనుగోలు విషయం లో ఏం ఆర్ పి మరియు తయారు తేదీ తోపాటు ముగింపు తేదీ తప్పని సరిగా చూసుకోవాలని పేర్కొన్నారు. వినియోగదారులు కొనుగోలు చేస్తు న్న వస్తువులకు విధిగా బిల్లులు తీసుకోవాలని తెలియజేశారు. ప్రతి శనివారం వినియోగదారుల సంఘం సమావేశమును నిర్వహించడం జరుగుతుందని వినియోగదారులు తమ ఫిర్యాదులను తెలియజేయాల న్నారు. వినియోగదారుల ఫోరం సభ్యులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ ఎటువంటి రుసుము లేకుండా వినియోగదారులు న్యాయ సహాయమును పొందవచ్చున్నారు. ఈకార్యక్రమంలో శ్రీసత్యసాయి మహిళా అధ్యక్షురాలు రాణి, ఆర్ రామకృష్ణ, ఎం లక్ష్మణరావు, వి సన్యాసినాయుడు, ఎం ఈశ్వర రావు, వి శ్రీనివాసరావు, బూరగాని రంగ, ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక దేవస్థానం కొత్త ఈవోగా వెంపలి రాంబాబు.



అనకాపల్లి, మార్చి 15, మేజర్ న్యూస్:

ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం కొత్త ఈవోగా సహాయ కమిషనర్, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా వెంపలి రాంబాబు శనివారం బాధ్యతలు చేపట్టారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, కూటమి ప్రజా ప్రతినిధులు, నాయకుల సహాయ సహకారాలతో శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## మొక్కలు మంత్రి సంధ్యారాణి జన్మదిన వేడుకలు

### -రోగులకు పాలు ,పండ్లు పంపిణీ చేసిన పార్టీ అధ్యక్షులు



మక్కువ , మార్చి 15 , మేజర్ న్యూస్ :-

రాష్ట్ర గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి జన్మదిన వేడుకలు మక్కువలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాల నాయుడు ఆధ్వర్యంలో కార్యకర్తలు ,తమ అభిమానులు నాయకురాలు రాష్ట్ర మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి జన్మదిన వేడుకలను శనివారం నాడు ఘనంగా నిర్వహించుకోవడం విశేషం. మంత్రి గుమ్మడి సంధ్యారాణి సొంత మండలం అయిన మక్కువలో ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో గల సీనియర్ తెలుగుదేశం నాయకులు డాక్టర్ పి మల్లేశ్వరరావు ఇంటి వద్ద మండలానికి చెందిన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కేకులు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు మాట్లాడుతూ.. సమాజానికి ఎంతో సేవలు అందిస్తున్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆయురారోగ్యాలతో ఉంటూ రాష్ట్ర ప్రజలకు తమ వంతు మరిన్ని సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మక్కువ పీహెచ్సీలో రోగులకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు తో పాటు నాయకులు కార్యకర్తలు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండలంలో గల తెలుగుదేశం నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై మంత్రివర్యులకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ పంచాయతీలు స్వచ్ఛతతో ఫరిడవిల్లాలి

### -మండల ప్రత్యేకాధికారి ఓ ప్రభాకరరావు వెల్లడి-తడి చెత్త, పొడి చెత్తపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి -స్థానిక సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి-ఒకసారి వినియోగించిన ప్లాస్టిక్ నిషేధం-ఎంపీడీవో జి పైడితల్లి




గరుగుబిల్లి, మార్చి15, మేజర్ న్యూస్:

గ్రామ పంచాయతీలు స్వచ్ఛతతో పరిఢవిల్లాలని మండల ప్రత్యేక అధికారి ఓ ప్రభాకరరావు అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వ హించడంతోపాటు ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ర్యాలీతోపాటు మానవహారం, ప్రతిజ్ఞ, కార్యక్రమము ను చేపట్టారు.అనంతరం జరిగిన సమావేశంలో మండల ప్రత్యేక అధి కారి ప్రభాకరరావు మాట్లాడుతూ వాతావరణ కాలుష్యానికి మరియు ఆరోగ్యానికి ప్లాస్టిక్ సంచులు విని యోగం ఎంత హానికరమో ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. స్థానిక సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగము లేకుండా ప్రజలకు పలు సూచనలు సలహాలను అందించాలని కోరారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు స్పష్టంగా ప్రజలకు తెలియజేయాలని పేర్కొ న్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ మును విజయవంతం చేద్దామని పేర్కొన్నారు.పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దామని తెలిపారు. 70 మైక్రాన్ కంటే తక్కువ గల ప్లాస్టిక్ వినియోగం చాలా ప్రమాదకరమని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రేగిడి విజయభారతి, ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, ఎంపీడీవో కార్యా లయం ఏవో నాలి అర్జునరావు, రెవె న్యూ పరిశీలకులు ఎస్ ఎస్ జి ప్రసాదరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి, అంగన్వాడి వర్కర్లు మహంతి పద్మావతి, పల్ల కృష్ణవేణి, మూడడ్ల స్వాతి, తదితరులు పాల్గొ న్నారు.

## బహిరంగ మలవిసర్జన తో ప్రమాదం

### -స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రలో ఎమ్మెల్యే




పార్వతిపురం రూరల్ మార్చి 15 (మేజర్ న్యూస్):

ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయడం మూలంగానే రోగాలు ప్రబలుతున్నాయని, దీంతో అనేక రోగాలతో పాటు,ప్రమాదాలు సంభవిస్తున్నాయని దీన్ని గ్రామస్థాయిలో అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు.సమాజంలోని ప్రజలంతా బహిరంగ మలవిసర్జనను నియంత్రించి గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపు నిచ్చారు. మండలంలోని బాలగొడబ గ్రామంలో శనివారం జరిగిన స్వర్ణాంధ్ర –స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడి ప్రజలతో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులుఎవరిని బహిరంగ మలవిసర్జనకు వెళ్ళనీయకుండా వారి పిల్లలు బాధ్యత పడాలన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా కొనసాగే అవకాశం ఉందని, అందువల్ల అందరూ ఆరోగ్యంగా ఉండేందుకు విద్యార్థులే గృహ పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. ఇలా చేస్తే ప్రజలకు డయారియా గాని మలేరియా గాని సోకకుండా ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. గృహాల్లోని తడి, పొడి చెత్తను వేరు చేసి ఇంటికి వస్తున్న పారిశుద్ధ కార్మికులకు అందజేసి చెత్త నుంచి సంపదను పొందేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం పై ఆయన ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీవీ రమణమూర్తి తో పాటు పంచాయతీ అధికారులు సిబ్బంది, టిడిపి, జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉల్లిభద్రలో వినతులు స్వీకరించిన కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మధు

**-ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ తోయక జగ దీశ్వరి సూచనల మేరకు వినతులు స్వీకరణ -సమస్యల పరిష్కారంకై పలువురు వినతులు అందజేత -ఎమ్మెల్యే దృష్టి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం... మధు**



**గరుగుబిల్లి, మార్చి15, మేజర్ న్యూస్:**

కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు, మరియు ప్రభుత్వ విప్పు తోయక జగదీశ్వరి సూచనలు మేరకు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజల నుంచి సమస్యలపై వినతులను స్వీకరించడం జరిగింద ని రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు అన్నారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో శనివారం ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈసందర్భంగా మరుపెంట గ్రామము నుంచి సాంబన్నవలస గ్రామం వరకు, అదేవిధంగా ఎస్ఆర్ పేట రహదారి మరమ్మతులకు గురవడం తో ఇబ్బందులకు గురవుతున్నామని ఈమేరకు సమస్యను పరిష్కరిం చేందుకు చర్యలు చేపట్టాలని మధుసూదనరావుకు పలువురు వినతులు అందజేశారు. ఉల్లిభద్ర గ్రామంలో ప్రజా పంపిణీ సరుకులు ఇంటింటికి ఎం డి ఎం ఆపరేటర్ పంపిణీ చేయడం లేదని గ్రామానికి చెందిన పలువురు తెలియజేశారు. ఉల్లిభద్రలో శాసనసభ్యులు తోయక జగదీశ్వరి సూచనలు మేరకు స్వీక రించిన వినతులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుంద న్నారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తమునాయుడు, మరడాన తవిటినాయుడు,అంబటి తవిటి నాయుడు (రాంబాబు),కోట భరత్ కుమార్ (సుమన్), మరడాన నారా యణస్వామి, అంబటి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మన అందరి లక్ష్యం

**-తహాశీల్దార్ షేక్ ఇబ్రహీం పిలుపు -స్వచ్ఛ సుందర మండలం గా మక్కువ మన లక్ష్యం కావాలి-ఎంపీడీవో, డిడి స్వరూప రాణి పిలుపు**



**మక్కువ , మార్చి 15, మేజర్ న్యూస్:-**

పరిసరాలు పరిశుభ్రంగి ఉంచుకోవడం మన అందరి లక్ష్యం అని , స్వచ్ఛ సుందర మండలం గా మక్కువను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని మక్కువ తహాశీల్దార్ షేక్ ఇబ్రహీం , మండల పరిషత్ అభివృద్ధి అధికారి డిడి స్వరూపరాణి పిలుపునిచ్చారు. శనివారం నాడు మండలంలో తహాశీల్దార్ షేక్ ఇబ్రహం , మండల పరిషత్ అధికారి డిడి స్వరూప రాణి వేరువేరుగా స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ తమ రెవిన్యూ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం తమ సిబ్బందితో పాటు నిర్వహించారు. ఇందులో భాగంగా కార్యాలయ ఆవరణలో పేరుకుపోయిన చెత్త తో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు.అనంతరం కార్యాలయం ఆవరణలో మొక్కలు కూడా నాటారు. అలాగే ఎంపీడీవో, డిడి స్వరూప రాణి శనివారం స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర కార్యక్రమములో భాగముగా సన్యాస రాజపురం గ్రామంలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి మక్కువ మండలాన్ని స్వచ్ఛ సుందర మండలం గా తీర్చిదిద్దే లక్ష్యంగా మండలంలో ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ లో వెర్మి కొంపోస్ట్ తయారీకి యంత్రలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లన కృష్ణ మూర్తి , పంచాయతీ కార్యదర్శి బద్నాన్న పోలిరాజు , సచివాలయ సిబ్బందితో పాటు ఎన్ ఆర్ జి ఎస్ సాంకేతిక సహాయకులు ఎం తిరుపతిరావు తదితరులు పోల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి



**పాలకొండ, మేజర్ న్యూస్**

మహిళలు అన్ని రంగాల్లో ని అభివృద్ధి సాధించాలని భాగ్యలక్ష్మి సీనియర్ శాస్త్రవేత్త ఏ. బాగ్యలక్ష్మి తెలిపారు. ఆర్ట్స్ సంస్థ, నాబార్డు సహకారంతో ఏర్పాటు చేసిన వన సహజ రైతు ఉత్పద్దాల కంపెనీ మహిళా దినోత్సవ వారోత్సవకార్యక్రమాలు కడగంటి గ్రామంలో జరిగింది ముఖ్యఅతిథిగా మహిళలు తలుచుకుంటే సాధించలేదేమీ లేదు ప్రతి రంగంలో కూడా మహిళలు ఉన్నారు వ్యవసాయ రంగంలో మహిళలు కీలకంగా పనిచేస్తుంటారు మహిళలు స్వయం ఉపాధి జీవనోపాధి కార్యక్రమాలు నైపుణ్య అభివృద్ధి శిక్షణ నేర్చుకుంటే మంచి ఫలితాలు వస్తాయని ఆర్తి సంస్థల గత 30 సంవత్సరాలుగా ఆదివాసి ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ఆదివాసులను చైతన్యవతం చేయడంలో ఎంత విజయం సాధించారని వారికి అభినందించారు ఈ కార్యక్రమంలో నూక సన్యాసిరావు డైరెక్టర్ ఆర్ట్ సంస్థ మాట్లాడుతూ మహిళలు సంఘటితంగా ఎదిగి అభివృద్ధి సాధించాలని వారిలో పట్టు ధైర్యం ఎంతో అభినందించమని ఈరోజు మహిళలు స్వయం శక్తి సంఘాల్లో ఏర్పాటులో ఎంతో కీలకమని వారి సాధించి విజయాలు ఎంతో సహాయం పొందాలని కనుక మహిళలకు అన్ని రంగాల్లో నైపుణ్యాలు కలిగితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ హేమరిక పవన్ కుమార్ ఐ టీడీపీ కోఆర్డినేటర్ మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడిచి ఆటల పోటీలు నిర్వహించారు ఔత్సాహక పారిశ్రామికవేత్తగా ఎదగాలని పలు అభివృద్ధి కార్యక్రమాలు సాధించాలని సమాజానికి మెరుగు అయినా యువతను అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ సవర రాము గారు జడ్పిటిసి ప్రతి మాట్లాడుతూవన సహజ రైతు ఉత్పత్తి కంపెనీ ద్వారా ఏర్పాటు చేసిన గజిలిలో ఏర్పాటుచేసిన కలెక్షన్స్ సెంటర్ వల్ల మంచి ఉపయోగం జరిగిందని రైతులు తమ పండిన పంటలను నిల్వ చేసుకోవడం ఎంతో ఉపయోగంగా ఉందన దీని సహకరించిన వన సహజ ఉత్పత్తిదాల కంపెనీకి మరియు ఆర్ట్స్ సంస్థ కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను ఈ కార్యక్రమంలో సర్పంచులు కడగండి సర్పంచ్ కుమారి గజ్జలి సర్పంచ్ సువార్త ఎంపీటీసీ ఎస్ శాంతి గారుమహిళలు మరియు పంచాయతీ సచివాల సిబ్బంది ఆర్ట్ సిబ్బంది %ఖీూఉ% కోఆర్డినేటర్ నూక అనూప్ .ఎల్ సందీప్ .యూత్ లీడర్స్ .మా తోట వన సహజ %ఖీూజ% సీఈవో %వీ% రవీంద్రనాథ్ భట్ మన్యం సహజ %ఖీూజ% సీఈవో బి శంకర్రావు . ఎం సోనీ పి కె వై పాల్గొన్నారు

# ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**పాలకొండ,మేజర్ న్యూస్**

ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా శనివారం పాలకొండ నగర పంచాయతీ పరిధిలో నగర పంచాయతీ కమిషనర్ జయరాం మరియు గౌరవ ఛైర్పర్సన్ పల్ల ప్రతాప్ మరియు సిబ్బంది పలు కార్యక్రమాలు నిర్వహించారు. మొదటిగా ఈ నెల మూడవ శనివారంనకు సంబంధించి "ప్లాస్టిక్ నిషేధం" పై కూరగాయలు ,కిరాణ షాపు యజమానులతో మార్కెట్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 120 మైక్రాన్ ల కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లను ఎవరు ఉపయోగించిన వారి షాపులు సీజ్ చేసి లైసెన్స్ లను రద్దు చేస్తామన్నారు . ప్రతి ఒక్కరు చికెన్, మటన్ షాపులు కు వెళ్ళేటప్పుడు తప్పకుండ తమతో పాటు స్టీల్ డబ్బాలు, గుడ్డ సంచులను తీసుకొని వెళ్లాలని సూచించారు. తరువాత పెద్ద కాపు గవర్నమెంట్ స్కూల్ పిల్లలతో ప్రతిజ్ఞ చేయించి వారితో పాటు కార్గిల్ సెంటర్ వరకు ర్యాలిలో పాల్గొన్నారు . తదుపరి అక్కడ మానవ హారం ,స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించి కోటదుర్గ దేవాలయం వరకు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. తరువాత వెంకటరాయ కోనేరు గట్టు వద్ద సిబ్బంది తో శ్రమదానం చేశారు. ఈ కార్యక్రంలో కమిషనర్ ట్.జయరాం , చైర్ పర్సన్ పల్లా ప్రతాప్, గౌరవ కౌన్సిల్ సభ్యులు ,సానిటరీ ఇన్స్పెక్టర్ , మెప్మా సిబ్బంది,వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మక్కువలో మంత్రి సంధ్యారాణి జన్మదిన వేడుకలు

**-రోగులకు పాలు ,పండ్లు పంపిణీ చేసిన పార్టీ అధ్యక్షులు**



**మక్కువ , మార్చి 15, మేజర్ న్యూస్:-**

రాష్ట్ర గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి జన్మదిన వేడుకలు మక్కువలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాల నాయుడు ఆధ్వర్యంలో కార్యకర్తలు ,తమ అభిమానులు నాయకురాలు రాష్ట్ర మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి జన్మదిన వేడుకలను శనివారం నాడు ఘనంగా నిర్వహించుకోవడం విశేషం. మంత్రి గుమ్మడి సంధ్యారాణి సొంత మండలం అయిన మక్కువలో ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో గల సీనియర్ తెలుగుదేశం నాయకులు డాక్టర్ పి మల్లేశ్వరరావు ఇంటి వద్ద మండలానికి చెందిన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కేకులు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు మాట్లాడుతూ.. సమాజానికి ఎంతో సేవలు అందిస్తున్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆయురారోగ్యాలతో ఉంటూ రాష్ట్ర ప్రజలకు తమ వంతు మరిన్ని సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మక్కువ పీహెచ్సీలో రోగులకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు తో పాటు నాయకులు కార్యకర్తలు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండలంలో గల తెలుగుదేశం నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై మంత్రివర్యులకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జీడి పిక్కలు రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలి.



**సీతానగరం, మార్చి 15 మేజర్ న్యూస్ :**

జీడి పిక్కలు రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు . ఈ మేరకు డైట్ సంఘం నాయకులు మాట్లాడుతూ గిరిజన ఉత్పత్తులను జీడిపెక్కలను రైతు భరోసా కేంద్రాల ద్వారా 80 కేజీల బస్తా 16 వేల రూపాయలకు కొనుగోలు చేయాలని, గతంలో ఐటీడీఏ వారు గిరిజన్లో సాంప్రదాయక వ్యవసాయాన్ని వదిలిపెట్టి ఉద్యానవన్న పంటలైన జీడి మామిడి పంటలతో భరోసా, జీడిపిక్క బతుకుపక్కా అని గిరిజనులతో జీడి తోటలు వేయించింది. కష్టపడి తోటలు పెంచిన గిరిజనుల నుండి జీడిపిక్కలు కొనకుండా వ్యాపారుల దయాదాక్షిన్యాలకు గిరిజనులను వదిలేసింది . ఫలితంగా గిరిజనులు దోపిడీకి గురి అవుతుందని గిరిజన ఉత్పత్తులను గిట్టుబాటు న్యాయమైన ధరలకు కొనుగోలు కోసం సచివాలయాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బొరపరెడ్డి అప్పారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రెడ్డి ఈశ్వరరావు, చందనపల్లి కృష్ణ, జి. వెంకటరమణ పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత.

**-కురుపాం ఆర్డబ్ల్యూఎస్ డీఈ నాగేశ్వరరావు.**



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 15, (మేజర్ న్యూస్).**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని కురుపాం సబ్ డివిజన్ ఆర్డబ్ల్యూఎస్ డీఈ కే. నాగేశ్వరావు పిలుపునిచ్చారు. శనివారం ఆయన స్థానిక ఆర్డబ్ల్యూఎస్ డీఈ కార్యాలయం ఆవరణలో స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం తమ సిబ్బందితో పాటు నిర్వహించారు. ఇందులో భాగంగా కార్యాలయ ఆవరణలో పేరుకుపోయిన చెత్త తో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు.అనంతరం కార్యాలయం ఆవరణలో మొక్కలు కూడా నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ సుందర మండలం గా మక్కువ ను తీర్చిదిద్దాలి

**-కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటిన తహాశీల్దార్ షేక్ ఇబ్రహీం-పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత-ఎంపీడీవో, డిడి స్వరూప రాణి పిలుపు**



**మక్కువ , మార్చి 15, మేజర్ న్యూస్:**

పరిసరాలు పరిశుభ్రంగి ఉంచుకోవడం మన అందరి లక్ష్యం అని , స్వచ్ఛ సుందర మండలం గా మక్కువను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని మక్కువ తహాశీల్దార్ షేక్ ఇబ్రహీం , మండల పరిషత్ అభివృద్ధి అధికారి డిడి స్వరూపరాణి పిలుపునిచ్చారు. శనివారం నాడు మండలంలో తహాశీల్దార్ షేక్ ఇబ్రహం , మండల పరిషత్ అధికారి డిడి స్వరూప రాణి వేరువేరుగా స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ తమ రెవిన్యూ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం తమ సిబ్బందితో పాటు నిర్వహించారు. ఇందులో భాగంగా కార్యాలయ ఆవరణలో పేరుకుపోయిన చెత్త తో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు.అనంతరం కార్యాలయం ఆవరణలో మొక్కలు కూడా నాటారు. అలాగే ఎంపీడీవో, డిడి స్వరూప రాణి శనివారం స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర కార్యక్రమములో భాగముగా సన్యాస రాజపురం గ్రామంలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి మక్కువ మండలాన్ని స్వచ్ఛ సుందర మండలం గా తీర్చిదిద్దే లక్ష్యంగా మండలంలో ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ లో వెర్మి కొంపోస్ట్ తయారీకి యంత్రలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లన కృష్ణ మూర్తి , పంచాయతీ కార్యదర్శి బద్నాన్న పోలిరాజు , సచివాలయ సిబ్బందితో పాటు ఎన్ ఆర్ జి ఎస్ సాంకేతిక సహాయకులు ఎం తిరుపతిరావు తదితరులు పోల్గొన్నారు.

# జీడి మామిడి పంటకు ప్రభుత్వమే క్వింటాకు 20000/- రూపాయలు ధర ప్రకటించాలి.

**-జీడి మామిడి రైతుల సంఘం విజ్ఞప్తి.**



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 15, (మేజర్ న్యూస్).**

జీడి పిక్కలను ప్రభుత్వమే 20000 రూపాయలు చొప్పున ధరను ప్రకటించి కొనుగోలు చేయాలని జీడి మామిడి రైతుల సంఘం డిమాండ్ చేశారు. శనివారం గుమ్మలక్ష్మీపురం మండలం, ఇరిడి సచివాలయం వ్యవసాయ శాఖ అధికారికి జీడి మామిడి పంటకు క్వింటాకు 20 వేల రూపాయలు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాల ద్వారా పంటను సేకరించాలని వినతిపత్రం అందజేశారు. ఇరిడి పంచాయతీ పరిధిలో జీడి మామిడి రైతులు సంతకాల సేకరణ చేసి ఆంధ్రప్రదేశ్ జీడి మామిడి రైతుల సంఘం ఆధ్వర్యంలో విజ్ఞాపన పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా జిల్లా సమితి సభ్యులు పువ్వల ప్రసాద్ మాట్లాడుతూ, వరి, మొక్కజొన్న,చెరకు, తదితర పంటలకు ఏ విధంగా అయితే ప్రభుత్వం మద్దతు ప్రకటిస్తుందో అదే పద్ధతుల్లో జీడి మామిడి పంటను కూడా గుర్తించి ప్రభుత్వం మద్దతు ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు.జీడి మామిడి ప్రాసెసింగ్ యూనిట్లను ప్రాంతాలవారీగా ఏర్పాటు చేసి ఉపాధిని కల్పించాలన్నారు.జీడి మామిడి పరిశోధనా కేంద్రంను పార్వతీపురం మన్యం జిల్లాలో ఏర్పాటు చేసి నాణ్యమైన అధిక దిగుబడి నిచ్చే మొక్కలను అందించాలని,ఉపాధి హామీ పథకాన్ని జీడి మామిడి పంటకు అనుసంధానం చేసి కూలీల సమస్యను పరిష్కరించాలన్నారు.జీడి మామిడి పూత దశలో తేనెమంచు వివిధ కారణాలవల్ల వచ్చే చీడ పీడల వల్లపంటకు నష్టం జరుగుతున్న సమయంలో వాటి నుంచి రక్షణ పొందటానికి కావలసిన మందులను పిచికారి చేసి జల్లుటుకు కావలసిన ఆధునిక యంత్రపరికరాలు (డ్రోన్) కల్పించి యువతకు నైపుణ్యతను పెంచేందుకు శిక్షణ ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆరిక నవీన్, జల్లి సతీష్,జీడి మామిడి రైతుల బీ.రామ్మూర్తి, సత్తిమ్మ, సుశీల, రాధ తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురం జిల్లా కు మూడు అంబులెన్స్ లు వితరణ

**-అంబులెన్సు లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే**



**పార్వతీపురం, మార్చి 15, మేజర్ న్యూస్ :**

పార్వతీపురం న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ పి సి ఐ) పార్వతీపురం మన్యం జిల్లాకు మూడు అంబులెన్స్ లు అందించింది. ఈ అంబులన్స్ పార్వతీపురం ఐటీడీఏ కార్యాలయంలో శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర, కలెక్టర్ శ్యాంప్రసాద్ కలసి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా – కొవ్వాడ అణువిద్యుత్ కేంద్రం ప్రాజెక్టు డైరెక్టర్ రవి కామత్, అసోసియేట్ డైరెక్టర్ కెవిఎస్ బివి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**-నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర**



**పార్వతీపురం, మార్చి 15, మేజర్ న్యూస్ :**

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, పార్వతీపురం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పేర్కొన్నారు. శనివారం టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో.... పట్టణం నుంచి ప్రజానికం, మరియు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే విజయ్ చంద్ర దృష్టికి తీసుకువచ్చారు.అలాగే గిరిజన ప్రాంతాలకు రోడ్లు, కాలువలు,బుదురువాడ గ్రామానికి పంచాయతి భవనం కావాలని ఎమ్మెల్యే విజయ్ చంద్రకు వినతని అందజేశారు. ప్రజల సమస్యలను విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు.

# పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**పార్వతీపురం రూరల్ మార్చి 15 (మేజర్ న్యూస్):**

మండలంలోని 10వ తరగతి పరీక్ష లు నిర్వహణకు సంబంధించి కేంద్రాలకు అన్ని ఏర్పాట్లు జరిగినట్లు చీఫ్ సూపరిడెంట్ రాజేశ్వరరావు తెలిపారు. పరీక్షా కేంద్రాల సందర్శనలో భాగంగా శనివారం మండలంలోని మూడు పరీక్ష కేంద్రాలను సందర్శించి పలు సూచనలు ఇచ్చారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు రావాలని ,అలాగే సమీపంలో ఎక్కడా కూడా జెరాక్స్ కేంద్రాలు తెరవకుండా చూడాలని సూచించారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు ప్రాథమిక చికిత్స వంటివి అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భాగంగా పెద్ద బండపల్లి, డోకి శీల, ఎంఆర్ నగర్ కేంద్రాలను పరిశీలించారు.

## కాలుష్య రహిత సమాజం కోసం పోలితిన్ ను నిషేధించండి

### -ఎమ్మెల్యే విజయ చంద్ర, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, మార్చి 15, మేజర్ న్యూస్**

పాలితిన్ వాడకం వల్ల సమాజానికి ఎంతో నష్టం జరుగుతున్నదని, కాలుష్య రహిత సమాజం కోసం అందరూ ప్లాస్టిక్ కవర్లను నిషేదించాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. పార్వతీపురం పట్టణంలో నెహ్రూ మార్కెట్లో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మన చెంత ఉన్న చెరువులను ఇప్పటికే నాశనం చేసుకున్నామని, వీటిని సంరక్షించే బాధ్యత అందరూ తీసుకోవాలన్నారు. అఖండ జీవరాసులు, మనుషులు భూమిపై ఆధారపడి ఉన్నారని, భూమిని సంరక్షించేందుకు అందరూ పాలిథిన్ కవర్లను భూములోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు. ప్లాస్టిక్ బదులుగా కాగితం కవర్లను వాడాలని ఎమ్మెల్యే కోరారు. ప్రతి ఒక్కరూ గృహాల నుంచి స్టీల్ వస్తువులు గాని, కాగితం సంచులు గాని తీసుకొని మార్కెట్ కి వచ్చి వాటిలో కొనుగోలు చేసిన వస్తువులు వేయాలన్నారు. ఇప్పటినుంచే అందరూ ఉద్యమస్ఫూర్తిగా ప్లాస్టిక్ను నిషేధించేందుకు నడుం బిగించాలని కోరారు. మహిళలు వారి గృహాల్లో నిర్మించుకున్న మరుగుదొడ్లను విధిగా వాడాలని బయటికి వెళ్లే సంస్కృతికి స్వస్తి పలకాలని ఆయన హితవు పలికారు. పార్వతీపురం ను స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర జిల్లాగా మార్చేందుకు జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు, వివిధ శాఖల్లో పని చేస్తున్న కిందిస్థాయి ఉద్యోగులు ముందుకు రావాలని ఆయన సభాముఖంగా కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ శ్యాంప్రసాద్,జిల్లా ప్రత్యేక అధికారి డా. నారాయణ భరత్ గుప్తా, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్పర్సన్ అధికారులు,నాయకులు పాల్గొన్నారు

## అందరి భాగస్వామ్యంతో సాధ్యం

### -డి ఆర్ డి ఎ పిడి సుధారాణి



**పార్వతీపురం రూరల్ మార్చి 15 ( మేజర్ న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర ప్రజల భాగస్వామ్యంతో సాధ్యమని ఇందుకోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని డిఆర్డిఏ పిడి సుధారాణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం పీడీ కార్యాలయంలో పారిశుధ్య పనులను స్వయంగా చేపట్టారు. పరిసరాలను శుభ్రం చేసి వ్యర్థాలను కాల్చారు .చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచేందుకు మొక్కలను నాటారు. అలాగే మిగిలిన కార్యాలయం కూడా శుభ్రంగా ఉంచుకోవాలని ఏపిఎం లకు సూచనలు ఇచ్చారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యవంతమైన జీవనం సాగించవచ్చని అలాగే మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని ఈ సందర్భంగా ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక వెలుగు ఏపిఎం బలగ సన్నీ బాబుతో పాటు డిపిఎం అప్పారావు కార్యాలయ సిబ్బంది సీపీలు ఉన్నారు.

## పోలమాంబ ఆలయ ప్రాంగణంలో పరిసరాల పరిశుభ్రత




**మక్కువ, మార్చి 15, మేజర్ న్యూస్:-**

స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం, శంబర గ్రామంలో గల శ్రీ పోలమాంబ ఆలయ ప్రాంగణంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది చదురు గుడి , వనం గుడి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణ అధికారి వివి సూర్యనారాయణ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రుల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలి

### -ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించాలి : -డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు



**సీతానగరం,మార్చి15 మేజర్ న్యూస్ :**

ఆసుపత్రుల ఆవరణలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సూచించారు. ఈ మేరకు సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు.సిబ్బందితో కలిసి పిహెచ్సీ ఆవరణలో చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు.ఆసుపత్రి చుట్టుప్రక్కల పరిసరాలను పరిశీలించారు.నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని లేదంటే దోమలు వ్యాప్తి చెందుతాయని అన్నారు.అనంతరం పిహెచ్సీ ప్రాంగణంలో మొక్కలు నాటి నీరు పోశారు.పర్యావరణ పరిరక్షణలో మొక్కలు,చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించి అవగాహన కల్పించారు.డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణను ఎంతో ప్రభావితం చేస్తూ మానవాళి, జీవరాసులకు తీవ్రమైన హాని కలిగిస్తుందన్నారు. ఒకసారి మాత్రమే ఉపయోగించే ప్లాసిక్ ఆరోగ్యం,పర్యావరణం పై ఎక్కువ ప్రభావం చూపుతుందన్నారు.ప్లాస్టిక్ లో ఉండే హానికర రసాయనాలు మనలో హార్మోన్ల సమతుల్యత మరియు వ్యాదులకు కారణమవుతాయన్నారు.కొన్ని ప్లాస్టిక్ భాగాలు క్యాన్సర్ కారకాలుగా మారే అవకాశం ఉందని,అలాగే పునరుత్పత్తి వ్యవస్థ,పిల్లల అభివృద్ధిని ప్రభావితం చేస్తుందని అన్నారు. ఈ అంశాలపై ప్రజల్లో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రి టాయిలెట్లు శుభ్రంగా ఉంచాలని,బయోమెడికల్ బిన్స్ వినియోగించాలన్నారు.పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమం పర్యవేక్షణ: స్వచ్ఛ ఆంధ్ర నోడల్ అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక,పట్టణ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తూ ఆయా పరిధిలో కార్యక్రమ వివరాలు స్వచ్ఛ ఆంధ్ర మరియు ఏపి హెల్త్ యాప్ లో వెంటనే అప్లోడ్ చేసేలా మరియు కార్యక్రమం జరిగే తీరుని పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పావని,డిఎస్ఓ శంకర్,సిహెచ్ఓ ఎస్వీ రణమ,సూపర్వైజర్స్ సత్యవతి,శర్మ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెదగుడబ రహదారిపై దుమ్ము ధూళి ఎగరకుండా వాటరింగ్

### -గ్రామస్తులు దూలి,దుమ్ము వల్ల ఇబ్బందులు పడకుండా చర్యలు -ఎస్ ఐ పి రమేష్ నాయుడు



**గరుగుబిల్లి,మార్చి15,మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని పెదగుడబ గ్రామ రహదారి పరిధిలో దుమ్ము,దూళి ఎగరకుండా ఉండేలా ప్రజల సౌక ర్యార్థం వాటర్ ట్యాంకర్ తో రహ దారిపై వాటరింగ్ చేస్తున్నారు. ఈమేరకు పెదగుడబ గ్రామ సమీపం లోని క్వారీ వాహనాలు వల్ల రహ దారిపై దుమ్ము ధూళి ఎగురుతుండ డంతో ప్రజలు ఇబ్బందులకు గురవు తున్న దృష్ట్యా వాటర్ ట్యాంకర్ తో వాటరింగ్ చేయించడం జరుగు తుందని స్థానిక ఎస్ ఐ పి రమేష్ నాయుడు తెలిపారు. దుమ్ము ధూళి ఎగరకుండా ప్రజల సౌకర్యార్థం వాట రింగ్ చేయించడం జరుగుతుందన్నా రు.

## తోటపల్లి ఆలయంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం

### -ఆలయ ప్రాంగణంలో పరిసరాలు పరిశుభ్రం చేసిన సిబ్బంది- దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి వి వి సూర్యనారాయణ




**గరుగుబిల్లి మార్చి 15 మేజర్ న్యూస్**

తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు కోదండరామస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ దివస్ కార్యక్రమమును దేవస్థానం సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని పరిసరాలను సిబ్బంది శుభ్రం చేశారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించడంతో పాటు ప్రతిజ్ఞ చేయడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ తెలిపారు ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది మరిశర్ల బలరాము నాయుడు గంట శ్రీధర్ నాయుడు పెడారపు పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన

### -నాగూరులో షాపుల యజమాను లకు తెలియజేసిన అక్కేన మధు -పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి...- రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు



**గరుగుబిల్లి,మార్చి15, మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని నాగూరు గ్రామంలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించడంతో పాటు ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా షాపుల ముందు పరిసరాలు పరి శుభ్రంగా ఉంచాలని సంబంధిత షాపుల యజమానులకు తెలియ జేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కొప్పల వెలమ వెల్ఫేర్ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణ%శీ%పై ఎంతో ప్రభావితం చేస్తూ మానవాళి, జీవరాసులకు తీవ్రమైన హాని కలిగిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో పలువురు పాల్గొ న్నారు.

## కొయ్యానపేట ఫారం ఫండ్ పనులకు చెల్లింపులు జరగలేదు

### -రైతు స్వార్థం కోసమే యంత్రాలు ఉపయోగించుకున్నారు-ఏ విధమైన బిల్లు చెల్లింపు జరగదు -ఉపాధి హామీ ఏపీవో ఈశ్వరమ్మ స్పష్టీకరణ

**మక్కువ, మార్చి 15, మేజర్ న్యూస్ :**



పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం , కొయ్యనపేట గ్రామంలో జరిగిన ఫారం ఫండ్ సంబంధించి ఏ విధమైన బిల్లులు ఇంతవరకు చెల్లింపులు జరగలేదని ఉపాధి హామీ పథకం ఏపీవో, శంబంగి ఈశ్వరమ్మ వెల్లడించారు. శనివారం నాడు ఒక పత్రికలో యంత్రాలతో ఉపాధి హామీ పనులు జరుగుతున్నట్టు వచ్చిన కథనంపై ఆమె స్పందించారు. మక్కువ మండలం కోయన్నపేట గ్రామపంచాయతీ లో ఫారంపాండ్ పని తాడ్డి అప్పలనాయుడు పేరు మీద మంజూరు అయినది. దీనికోసం ఉపాధి కూలీలు పని చేయడానికి వెళ్ళగా అక్కడ నేల గట్టిగా ఉండటం వలన ఆ పనిని కూలీలు చేయలేకపోయారు. అందువల్ల ఫీల్డ్ అసిస్టెంట్ అక్కడతో ఆ పనిని విడిచిపెట్టడం జరిగింది. దీంతో సదరు రైతు తనకి ఆ పని అవసరంగా భావించి సదరు రైతు తన స్వంత డబ్బులతో యంత్రాల సహాయంతో ఫారం ఫండ్ పని చేసుకున్నట్టు తమ దర్యాప్తులో వెల్లడయింది. ఇందుకు రైతు కూడా అంగీకరించిన జరిగింది. సదరు పనులు సంబంధించి ఇంతవరకు ఏ విధమైన బిల్లులు చెల్లించలేదు. ముందు ముందు కూడా ఏ విధమైన బిల్లులు చెల్లించడం జరగదని ఆమె స్పష్టం చేశారు.

## పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

### - ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవరం.



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 15, (మేజర్ న్యూస్).**

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అనే స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీ వరం అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ.. ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ, మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఎల్విన్ పేట జంక్షన్ లో విద్యార్థులతో నిర్వహించామని అన్నారు. అలాగే కళాశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్త తో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు. విద్యార్థులు కూడా పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చి తమ స్వగ్రామాల్లో కూడా పరిశుభ్రత పై గ్రామస్తులను చైతన్య పరచాలని కోరారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు కూడా నాటారు. అనంతరం స్థానిక ఎల్విన్ పేట సబ్ ఇన్స్పెక్టర్ బి.శివప్రసాదరావు మాట్లాడుతూ, డ్రగ్స్ నియంత్రణ విద్యార్థులు మత్తు పదార్థాలకు లోనవ్వకూడదని అవగాహన పరచారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ మొత్తం పదార్థాలకు లోన్ అవకుండా చదువు పట్ల శ్రద్ధ వహించి పరీక్షల్లో మంచి మార్కులను సాధించుకోవాలని అన్నారు. ఇప్పటినుంచి మొత్తం పదార్థాలకు బానిసైతే జీవితం సర్వ నాశనం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. డీ. రామయ్య, పలువురు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో అక్రమ కట్టడాలపై రెవెన్యూ కొరడా.



గుమ్మలక్ష్మీపురం, మార్చి 15, (మేజర్ న్యూస్).

గుమ్మలక్ష్మీపురం మండలం, షెడ్యూల్ గిరిజన గ్రామం ఎల్విన్ పేటలో నేతేటి ఈశ్వరరావు(చంటి) అనే గిరిజనేతరుడు 1/ 70 చట్టానికి వ్యతిరేకంగా అక్రమ కట్టడంపై గిరిజన సంఘాల ఫిర్యాదు మేరకు గుమ్మలక్ష్మీపురం మండల తాసిల్దార్ ఎం. శివన్నారాయణ గిరిజన చట్టాల ప్రకారం అక్రమ కట్టడం నిర్మిస్తున్న స్థలాన్ని ఖాళీ చేయాలని హెచ్చరిక బోర్డును పెట్టారు. గిరిజనేతరుడు నేతేటి ఈశ్వరరావు గిరిజన చట్టాలను అతిక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వారికి ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు ఎల్విన్ పేట జంక్షన్ లో శనివారం పోస్టర్లను ఎంపీడీవో ఎస్. సాల్మన్ రాజు, ఈవో పి ఆర్ డి నల్లి ధర్మారావు సహా వెళ్లే అతికించారు.

## స్వచ్ఛ ఆంధ్ర దిశగా ప్రతి ఒక్కరూ అడుగు వేయాలి

### - రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తి.



టెక్కలి మేజర్ న్యూస్:15

స్వచ్ఛ ఆంధ్ర దిశగా ప్రతి ఒక్కరూ అడుగు వెయ్యాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రంలో స్థానిక డివిజనల్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రతి ఇంటిలో నిత్యం ఉత్పత్తి అయ్యే తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలను వేరుచేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించడం అత్యవసరమని అన్నారు. తడి వ్యర్థాలను ఇంటి వద్దనే సేంద్రియ ఎరువుగా మారుస్తూ తోటలకు కమ్యూనిటీ గార్డెన్ లకు ఉపయోగించుకోవడం ద్వారా ఆర్థిక లాభం పర్యావరణ పరిరక్షణ ఆరోగ్య జీవనం సాధ్యమవుతాయని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం కూడా సమాజం అందరి బాధ్యతని, ప్లాస్టిక్ను నిర్లక్ష్యంగా కాలువాలలో పడేయడం వల్ల నీరు నిల్వ ఉండిపోవడం దోమలు పెరగడం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆర్డీవో కృష్ణమూర్తి హెచ్చరించారు. స్వచ్ఛ టెక్కలి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. వ్యర్థాలు తడి చెత్త పొడి చెత్త దానిపై ప్రజలకు కల్పించాలని అధికారులకు తెలిపారు. అనంతరం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి, కార్యాలయం సమీపాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, ఎంపీడీవో సిహెచ్ లక్ష్మీబాయి, పంచాయతీ ఈవో జగన్నాధ రావు, అంగన్వాడి ప్రాజెక్టు అధికారి శోభారాణి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మా మంచి ఉపాధ్యాయుడు మాకు కావాలి

### - ప్రధాన ఉపాధ్యాయులు వద్దు అంటూ విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల వద్ద నిరసన. - 3వ రోజుకి చేరిన పెద్దసాన గ్రామంలో ఉద్రేకత.-హెచ్ఎం తీరుపై పెద్దసాన గ్రామస్థుల ఆందోళన



టెక్కలి మేజర్ న్యూస్:15

మా మంచి ఉపాధ్యాయుడు మాకు కావాలంటూ పాఠశాల ఆవరణంలో శనివారం విద్యార్థులు తల్లిదండ్రులు నిరసన తెలిపారు. మండలంలో పెద్దసాన గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఇటీవలే పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని విద్యాశాఖ అధికారులు ఆయనను సస్పెండ్ చేయడం విషయం రెండు రోజులుగా అందరికీ తెలిసినదే. అయితే రోజు రోజుకి పెద్దసాన గ్రామం సమస్య ఒక్క దిక్కు నుండి మరో దిక్కుకు మారుతూ వస్తుంది. గురువారం జరిగిన సంఘటన శుక్రవారం హోలీ సందర్భంగా సెలవు దినం అవడంతో శనివారం పాఠశాల ఒంటిపూట బడులను ప్రారంభించేందుకు ఉపాధ్యాయులు పాఠశాలను తెరవాలని ప్రయత్నించారు. విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాఠశాల తెరవడానికి వీలులేదంటూ నిరసనకు దిగారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారులు ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయడం సరికాదని, ప్రధానోపాధ్యాయులకు సస్పెండ్ అయిన ఉపాధ్యాయుడికి కొన్ని విషయాలలో విభేదాలు వచ్చి ఇలాంటి సంఘటన జరిగిందని విద్యార్థిని తల్లిదండ్రులు అంటున్నారు. అసలు తల్లిదండ్రులకు గ్రామస్తులకు ఎలాంటి విచారణ చేయకుండా సస్పెండ్ చేయడం సరికాదని వాపోతున్నారు. దీనికి అంతటికీ కారణం ప్రధానోపాధ్యాయులు నేతాజీ ఏ కారణమని, ఆయన ప్రవర్తన, మాటతీరు కూడా గ్రామస్తులతో సరిగ్గా లేదని మండిపడుతూ.... పాఠశాల వద్ద ఆయన దిష్టిబొమ్మతో గ్రామస్తులు విద్యార్థులు ర్యాలీ చేసి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఏది ఏమైనప్పటికీ ఈ సమస్య పరిష్కారం అవ్వాలంటే ఉన్నత అధికారులు ఈ విషయంపై స్పందించి ఉపాధ్యాయులు విద్యార్థిని తల్లిదండ్రులు పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో లోతుగా దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకోవాలని విద్యార్థిని తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## ఎదురెదురుగా లారీ బొలెరో ఢీ:

### -ఒకరు మృతి..ముగ్గురికి తీవ్ర గాయాలు:

బొబ్బిలి, మార్చి 15: మేజర్ న్యూస్:



బొబ్బిలి ఫ్లైఓవర్ మీద లారీ- బొలోరో శనివారం ఎదురెదురుగా ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం లో ఒక వ్యక్తి మృతి చెందగా,ముగ్గురు మహిళలకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.బొబ్బిలి నుండి సాలూరు వెళ్తున్న బొలెరో వాహనం,రామభద్రపురం నుంచి బొబ్బిలి వైపు వస్తున్న లారీని బలంగా ఢీకొనడం జరిగింది.ఈ ప్రమాదం లో సాలూరు పట్టణం కు చెందిన సంభాన లక్ష్మణ రావు మృతి చెందారు. అలాగే మరో ముగ్గురు మహిళలు సంభాన సుజాత, శిల్ప, రాజారత్నం గాయపడిన వారిలో ఉన్నారు. సకాలంలో బొబ్బిలి ఇన్స్పెక్టర్ కే సతీష్ కుమార్ ఆదేశాల మేరకు,సిబ్బంది సంఘటన స్థలాన్ని చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేయడం జరిగింది.కేసు నమోదు చేసుకుని పోలీసు వారు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సతీష్ కుమార్ తెలిపారు.

## త్రాగు నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి:

### -మండల పరిషత్ సమావేశం లో పాల్గొన్న ఎంపిపి లక్ష్మి



బొబ్బిలిరూరల్, మార్చి 15: మేజర్ న్యూస్:

గ్రామాల్లో త్రాగు నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపిపి శంభంగి లక్ష్మి తెలిపారు.ఈ మేరకు బొబ్బిలి మండల ప్రజాపరిషత్ జనరల్ బాడీ మీటింగ్ శ్రీమతి సంభ%శీ%గి లక్ష్మి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పలు సమస్యల పై చర్చలు జరిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సంకిలి శాంతి కుమారి, వైస్ ఎంపిపి అరసాడ శంకర్రావు, ఎంపిడిఓ పి.రవికుమార్, ఈఓపిఆర్డీ అల్లు భాస్కరరావు, వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్, పలువురు అధికారులు, ఎంపిటిసి లు, సర్పంచ్ లు పాల్గొన్నారు.

## నరసయ్యపేటలో పెళ్లి వేడుకలకు జడ్పీ చైర్మన్.!



మెరకముడిదాం మార్చి 15 మేజర్ న్యూస్.

మెరకముడిదాం మండలం నరసయ్యపేట గ్రామం లో జరిగిన పెళ్ళి వేడుకులకు జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి. శ్రీనివాసరావు శనివారం హాజరయ్యారు. గ్రామ పంచాయితీ సర్పంచ్ పెనుమజ్జి. అప్పల నారాయణ మావయ్య తాడేల.సన్యాసప్పల నాయుడు కుమారుడు వివాహ వేడుకులకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అప్పల నారాయణ తో పాటు వైయస్సార్ మండల పార్టీ అధ్యక్షుడు కోట్ల . వెంకట రావు, ఎంపిపి ప్రతినిధి తాడ్డి. వేణుగోపాల రావు, కొర్లాం సర్పంచ్ బూర్లె. నరేష్ కుమార్ పలువురు ఎంపీటీసీలు ,సర్పంచులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ జగన్నాధపురం - మనందరి బాధ్యత:

### -స్వచ్ఛ ఆంధ్ర పై ప్రమాణం చేయించిన ఎంపిడిఓ రవికుమార్



బొబ్బిలిరూరల్, మార్చి 15: మేజర్ న్యూస్:

బొబ్బిలి మండలం జగన్నాధపురం గ్రామపంచాయతీలో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం గ్రామ సర్పంచ్ బొద్దల పద్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బొబ్బిలి ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో రవికుమార్, పంచాయతీ అధికారి భాస్కరరావు గారు గ్రామ అభివృద్ధికి సంబంధించి పలు విలువైన సూచనలు, సలహాలు అందించారు. అనంతరం ఎంపిడిఓ రవికుమార్ సంబంధించిన అధికారులు, సిబ్బంది, ప్రజలు తో స్వచ్ఛ ఆంధ్ర పై ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రౌతు తిరుపతిరావు, సర్పంచ్ ప్రతినిధి బొద్దల సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సింహాచలం, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, వెలుగు సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, ఇతర గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొని స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన జగన్నాధపురం నిర్మాణానికి తమ మద్దతు తెలిపారు."స్వచ్ఛత మన హక్కు %-% శుభ్రత మన బాధ్యత" అనే నినాదంతో మన గ్రామాన్ని స్వచ్ఛ జగన్నాధపురంగా తీర్చిదిద్దేందుకు అందరూ కృషి చేయాలని ఈ కార్యక్రమంలో పిలుపునిచ్చారు.మన గ్రామం, మన బాధ్యత – స్వచ్ఛతతో అభివృద్ధి వైపు ముందడుగు!

## "స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర" లో ప్రజల భాగస్వామ్య ముఖ్యం.

### - మొక్కలను నాటడమే కాదు, బాధ్యతగా సంరక్షించాలి..: ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



నరసన్నపేట మార్చి 15 మేజర్ న్యూస్ :

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడంతో బాధ్యత తీరిపోదని వాటిని పరిరక్షించే బాధ్యత కూడా ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పేర్కొన్నారు. శనివారం నరసన్నపేట తహసిల్దార్ కార్యాలయంలో ' స్వర్ణాంధ్ర –స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని 16 మొక్కలను స్వయంగా నాటారు. అనంతరము 'స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర' కోసం అధికారులు, కూటమి నాయకులు మరియు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి స్వచ్ఛ్ ఆంధ్ర సాధనకు పరిసరాల పరిశుభ్రత తో పాటు, పర్యావరణ కలుషిత ప్లాస్టిక్ నిషేధానికి ప్రజలందరూ కట్టుబడి ఉండాలని, ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా

## ఎటువంటి బిల్లులు లేని లారీలు సీజ్- మైన్స్ ఏడి అశోక్ కుమార్



మునగపాక మార్చి 15 మేజర్ న్యూస్

మైన్స్ బిల్లులు లేకుండా ప్రయాణం చేస్తున్న అతిపెద్ద బండరాళ్ల రెండు లారీలను శనివారం నాగులపల్లి జంక్షన్ లో అనకాపల్లి మైన్స్ ఏ డి అశోక్ కుమార్ తన సిబ్బందితో పట్టుకొని కేసు నమోదు చేసి తన సిబ్బందిని లారీలో కూర్చోబెట్టి మునగపాక పోలీస్ స్టేషన్కు తరలించారు, ఈ రెండు లారీలకు వెనకాతల నెంబర్ ప్లేట్ లేకపోవడం గమనార్హం అని ప్రజలు ఆశ్చర్యం వెలిబుచ్చారు, నెంబర్ ప్లేట్లు లేని లారీలపై ఆర్టీవో, ఆర్ అండ్ బి, పోలీస్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమని ప్రజల విస్మరిస్తున్నారు, అనకాపల్లి బైపాస్ నుంచి అచ్చుతాపురం ప్రయాణం ప్రజలకు ఎప్పుడు బతుకుతామో, ఎప్పుడు ఏ యాక్సిడెంట్ అవుతుందోనో భయంతో ప్రజలు ప్రయాణం చేస్తున్నారు. గతంలో సూర్య ప్రతినిధి నెంబర్ ప్లేట్లు లేని అధిక లోడు లారీలు పై అధికారులకు ఎందుకంత ప్రేమ? అనే వార్తకు స్పందించి పట్టుకున్న రెండు లారీలను మైన్స్ ఏడి అశోక్ కుమార్ ను ప్రజల హర్షం వెలిబుచ్చారు, నిద్ర మత్తులో ఉన్న ఆర్టీవో, ఆర్ అండ్ బి, పోలీస్ శాఖ అధికారులు మేలుకొనాలని ప్రజలు గుర్తు చేస్తున్నారు

## క్లస్టర్ విధానంతో రెవెన్యూ సేవలకు విఘాతం.

### - సచివాలయ పునర్వ్యవస్థీకరణపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి.- తాహసిల్దార్ వినతి పత్రం అందించిన వీఆర్వోలు.



నరసన్నపేట మార్చి 15 మేజర్ న్యూస్ :

రాష్ట్రంలో గ్రామ వార్డు సచివాలయాల రేషనైజేషన్ పేరుతో జరుగుతున్న క్లస్టర్ విధానంతో రెవెన్యూ అధికారుల విధులలో సమస్యలు ఏర్పడతాయని, పని భారం పెరుగుతుందని, రెవెన్యూ ఉద్యోగుల భాగస్వామ్యం లేకుండా చేపడుతున్న క్లస్టర్ విధానం రూపకల్పన వల్ల గ్రామీణ ప్రాంతాలలో భూ సమస్యలకు, రెవెన్యూ సేవల సమర్థవంత నిర్వహణకు ఇబ్బందులు ఏర్పడతాయని, ప్రభుత్వం పునరాలోచన చేయాలని, పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాలలో భూ విస్తీర్ణంలో తేడాలు, ఒక్కొక్క సచివాలయానికి 6 నుంచి 8 కిలోమీటర్ల మధ్య దూరం ఉంటుందని రెండు సచివాలయాలను కలిపి క్లస్టర్ విధానం రూపకల్పన వల్ల భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి అవరోధం కలుగుతుందని, ఒక్కొక్క సచివాలయానికి ఒక్కొక్క రెవెన్యూ అధికారి ఉండేలా మార్పులు తీసుకునేందుకు, డి డి వో లుగా తహసీల్దారులని కొనసాగించే విధంగా, రెవెన్యూ ఉద్యోగుల జాబ్ చార్ట్ కు ఎటువంటి లోపం కలగకుండా ప్రభుత్వానికి తమ సమస్యలను తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తూ రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నరసన్నపేట వీఆర్వోలు మెమోరాండం అందజేశారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టిలోకి తీసుకువెళ్తామని, నియోజకవర్గ స్థాయిలో శాసనసభ్యులకు, జిల్లా కలెక్టర్కు విజ్ఞాపన పత్రాలు అందించాలని, క్లస్టర్ విధాన రూపకల్పనలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి మారేళ్ళ అప్పలనాయుడు అన్నారు.

## వాకింగ్ ట్రాక్ నిర్మాణపు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.



నరసన్నపేట మార్చి 15 మేజర్ న్యూస్:

నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 8 లక్షల రూపాయలతో నిర్మించనున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో స్థానిక డిగ్రీ కళాశాల సిబ్బంది క్రీడా మైదానం అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరడంతో దీనిపై దృష్టి సారించమన్నారు. ఈ క్రమంలోనే ఎనిమిది లక్షలు మంజూరు చేసి ట్రాక్ నిర్మాణం త్వరలో పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. నడక ఆరోగ్యానికి ప్రాథమిక అవసరమని, వాకింగ్ ట్రాక్ నిర్మాణం వల్ల ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టి. సత్యనారాయణ , ఎంపీడీవో బి. మధుసూదనరావు , డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. లత కూటమి నాయకులు రోనంకి కృష్ణం నాయుడు గొద్దు చిట్టిబాబు , సాసు పల్లి కృష్ణ బాబు, జామి వెంకట్రావు, ఉన్న వెంకటేశ్వరరావు, బోయిన సతీష్, కింజరాపు రామారావు, పలువురు ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మే 7వ తేదీ నుండి శ్రీవారి బ్రహ్మోత్సవాలు..




నరసన్నపేట మార్చ్ 15 మేజర్ న్యూస్ :

నరసన్నపేట పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం లో వార్షిక బ్రహ్మోత్సవాలను మే 7వ తేదీ నుండి 16వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి కృష్ణమాచార్యులు తెలియజేశారు. బ్రహ్మోత్సవాల్లో, స్వామి వారి విశేష కళ్యాణ మహోత్సవంలో, పాల్గొనదలచిన భక్తులు ఆలయ ప్రధాన అర్చకులను సంప్రదించవలసిందిగా ఆయన సూచించారు. 12వ తేదీ సోమవారం గరుడ ఉత్సవం, 16వ తేదీ శుక్రవారం స్వామి వారి విశేష కళ్యాణ మహోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలకు సంబంధించి ప్రత్యేక బ్రోచర్ ను ఆలయ చైర్మన్ వీరభద్ర స్వామి, కృష్ణ ప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు సాయి కృష్ణమాచార్యులు, మావుడూరు జగదీష్ బాబు జ్యోస్యుల జగన్నాథ శర్మ విడుదల చేశారు.

# రాజుల చెరువుకు రాజయోగం ఎప్పుడో .

**- చరిత్ర కలిగిన చెరువు కనుమరుగు.- కాలువ కాలగర్భంలో కలిసిపోయింది.- నేతల మాటలు నీటిలో మూటలు.- అధికారంలో ఎవరు ఉన్నా చెరువు అభివృద్ధి సున్న.- త్రాగునీటి చెరువు నేడు మురికి కూపం.**



**నరసన్నపేట మార్చి 15 మేజర్ న్యూస్:**

రాజుల చెరువుకు రాజయోగం దక్కేనా? చెరువు అభివృద్ధికి చర్యలు చేపడతారా? అధికారం కోసం నేతలు ఇచ్చిన హామీలు నీటిలో మూటలు గానే మిగిలేనా? పేటవాసుల మదిలోని ప్రశ్నలు. నరసన్నపేట నడిబొడ్డున ఉన్న రాజుల చెరువు పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని చెరువును అభివృద్ధి చేస్తామని, ఎందరో ముఖ్యమంత్రులు, మంత్రులు, శాసనసభ్యుల హామీ నేటి వరకు అమలు కాకపోవడం, చెరువు చుట్టూరా ఆక్రమణలు పెరిగిపోవడం. కోర్టుల ఉత్తర్వులు సహితము ఉల్లంఘిస్తూ చెరువును కబ్జా చేసుకుంటూ ముందుకు సాగుతున్న వైనం పట్ల పట్టణ ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాజుల చెరువు సంపూర్ణంగా ఆక్రమణకు గురవుతుంది. చెరువుకు మంచినీటిని సరఫరా చేసే కాలువ ఆక్రమణదారుల అస్తగతమైంది. అలనాటి మేటి చెరువు నేడు మురికి కూపంగా మారిపోయింది.చరిత్ర కలిగిన చెరువు కనుమరుగు.రాజుల కాలం నాటి చెరువు, నేడు ఆక్రమణలతో కృంగి కుషించిపోతుంది. పాలకుల ప్రగల్భాలు తప్ప ఎటువంటి అభివృద్ధికి నోచుకోని రాజుల చెరువును చూసి ఆనాటి చిన్నారులు నేటి పెద్దలు ముక్కున వేలేసుకుంటున్నారు. అధికారులు, ప్రతిపక్షాలు పాలక పక్షాలు ఎవరికి అందినంత వారు దోచుకుంటూ ( ఆక్రమించుకుంటూ) చరిత్ర కలిగిన చెరువుకు మంగళం పాడేందుకు ఎప్పుడో తెర తీశారు. అత్యంత విలువ కలిగిన స్థలం కావడంతో ఆక్రమణదారులు ఇష్టానుసారము చెరువును ఆక్రమించుకుంటున్నారు. చెరువుగట్లపై ఒకవైపు పెద్ద కాలనీ, ఒకవైపు వాణిజ్య సముదాయాలు నిర్మాణాలు చేసి చెరువు గర్భంలోకి సంపూర్ణంగా ఆక్రమించుకున్నారు. నరసన్నపేట పట్టణంలోని గొట్టిపల్లి సర్వేనెంబర్ 219 /1బి లో దాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో రాజుల చెరువు ఉండేది. పూర్వీకులు ఈ చెరువులో నీటిని త్రాగడానికి ఉపయోగించేవారు. ప్రస్తుతం చెరువులోకి వెళ్ళడానికి వీలు లేకుండా ఆక్రమణలు ఉన్నాయి. రాజుల చెరువును రక్షించాలని స్వచ్ఛంద సంస్థలు కోర్టులో ఫిర్యాదు చేసినా , పట్టించుకునే వారే లేరు. ఆక్రమణదారులు వారి దుకాణంలోని వ్యర్థాలను చెరువు గర్భంలో పడేస్తూ చెరువును కాలుష్య భరితముగా మార్చేశారు. మురికి కూపాన్ని తలపిస్తుంది. రాజుల చెరువు అభివృద్ధిపై గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజుల చెరువు గట్టుపై నుండి 10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించినా నేటికీ పురోగతి లేదు. చెరువు అభివృద్ధికి ఐదు కోట్లు సరిపడుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ కోరగా ముఖ్యమంత్రి 10 కోట్లు ప్రకటించారు. అయినప్పటికీ నేటికీ ఆచరణలోకి రాలేదు. కళాశాల రహదారి వైపు ఆక్రమాల పెరిగి రోడ్డు ఇరుకుగా మారి రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. చెరువు చుట్టూ ఉన్న ఆక్రమణలకు వత్తాసు పలుకుతూ అధికారుల సైతం ముందుకు కదులుతున్నారు. రాజుల చెరువును అభివృద్ధి చేసి, గట్టుపై వాకింగ్ ట్రాక్ నిర్మించి , పార్క్ వలె అభివృద్ధి చేస్తామని గతంలో పాలకులు అనేకమార్లు హామీలు గుప్పించినా నేటికీ అది అమలయ్యే తరుణము రాలేదు. రాష్ట్ర పాలకులు నరసన్నపేట వచ్చిన ప్రతిసారి రాజుల చెరువు ప్రస్తావన వస్తూనే ఉంది. సంవత్సరాలు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. అధికారులు ఆక్రమణలు తొలగించడానికి ప్రయత్నించిన ప్రతిసారి రాజకీయ ఒత్తిళ్లతో ఆదిలోనే హంసపాదు అవుతుంది. 50 ఎకరాల విస్తీర్ణంతో ఉన్న రాజుల చెరువు నేడు 5 ఎకరాలు కూడా లేకపోవడం విడ్డూరం. అయినా ఎటువంటి చర్యలకు తీసుకోకుండా చూసి చూడనట్టు వ్యవహరిస్తూ కాలముతో పాటు పరిగెడుతున్న అధికారులు, పాలకులు, ప్రజలూ చూస్తూనే రాజుల చెరువు కాలగర్భంలో కలిసిపోతుంది. దీనిని నిలువరించేదెవరు? అనే ప్రశ్న సగటు నరసన్నపేట వాసి మదిలో మెదులుతూనే ఉంది. ఆక్రమణలు తొలగిస్తారా? రాజుల చెరువు పూర్వవైభవాన్ని తీసుకు రాగలరా? పట్టణ ప్రజలకు స్వేద తీర్చే పార్కు నిర్మించగలరా? అనే ప్రశ్నలు ఎందరో హృదయాల్లో అంకురిస్తూ మోడు బారిపోతున్నాయి. ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పగలిగే నాయకులు ఉన్నారా? ఇచ్చిన హామీలు నెరవేరుస్తారా?వేచి చూడాలి. ఆక్రమణలు తొలగించి అభివృద్ధి చేయాలని పర్యావరణహితులు ఆకాంక్షిస్తూ ఉంటే, ఆక్రమణదారులు మాత్రం దొరికినంత చోటు ఆక్రమించుకుంటూ చెరువు గర్భంలోకి చొచ్చుకు పోతున్నారు. రెవెన్యూ రికార్డులో చెరువు లేకపోవడం దీనికి శాపం అయింది. గత కొన్ని ఏళ్లుగా ఈ చెరువు తన రూపును కోల్పోతూ ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్ళిపోతుంది. దీనిని నిలవరించండని నరసన్నపేట పట్టణవాసులు వేడుకుంటున్నారు

# మహిళల సౌకర్యార్థం పింక్ టాయిలెట్స్



**శ్రీకాకుళం, మార్చి 15, మేజర్ న్యూస్:**

శ్రీకాకుళం పట్టణంలోని డే అండ్ నైట్ జంక్షన్ వద్ద, ఏడు రోడ్లు జంక్షన్ వద్ద ఉన్న జిల్లా గ్రంథాలయంలో , ఉమెన్స్ కాలేజీలో పింక్ టాయిలెట్లు ఏర్పాటుకు శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పబ్లిక్ ప్రాంతాల్లో మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా టాయిలెట్ ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా జిల్లా గ్రంథాలయం వద్ద వివిధ ప్రాంతాల నుంచి ఈ కార్యాలయానికి సమాచారం కోసం వస్తుండడం వల్ల వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ టాయిలెట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఉమెన్స్ కాలేజీలో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసే దిశగా ఈ టాయిలెట్స్ నిర్మాణం జరుగుతాయని తెలిపారు. ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పన దిశగా పనిచేస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుందరపు చొరవతో కృష్ణంరాజు కాలువ గేట్లు మరమ్మత్తు కి మోక్షం



**మునగపాక మార్చి 15 మేజర్ న్యూస్**

గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని విధంగా ఎప్పుడూ మరమ్మత్తులతో ఉండే కృష్ణంరాజు కాలువ, తిమ్మడి కాలువ, రాజు గురువు కాలువ, టెక్కలి వారి దిబ్బ వద్ద ఉన్న కాలువ ఈ నాలుగు కాలువ తలుపులు మరమ్మతుకు గురికావడంతో స్థానిక ఎమ్మెల్యే సుందర విజయకుమార్ సహకారంతో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ని శనివారం పంపించి కృష్ణంరాజు కాలువ వైస్ చైర్మన్ పెంటకోట శ్రీరామ్ మూర్తి ప్రతి కాలవను చూపించి నివేదికలు తయారు చేయమన్నారు, సకాలంలో నీరు అందక రైతులు ఇబ్బందులు పడడంతో సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి రైతులకు అందుబాటులో తీసుకొస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో కృష్ణంరాజు కాలువ వైస్ చైర్మన్ పెంటకోట శ్రీరామమూర్తి, టెక్కలి సూర్య అప్పారావు, టెక్కలి నూకసూరి, బొడ్డేడ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కారం

## -ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, మార్చి 15, మేజర్ న్యూస్:**

నియోజకవర్గంలో ప్రజలు వారి సమస్యలను నేరుగా తమ దృష్టికి తేవాలని సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు శ్రీకాకుళం గార శ్రీకాకుళ పట్టణంలోని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వములో ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తున్నామని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా వారి సమస్యలను తెలపవచ్చని తక్షణమే చర్యలకు ఆదేశాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని, సమస్యలు పరిష్కారం వెంటనే జరుగుతుందని తెలిపారు. సమస్యలు పరిష్కరించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రజా దర్బార్ కు అధిక సంఖ్యలో ప్రజల వచ్చి సమస్యలపై వినతలు సమర్పించారు

# ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా సహాయం



**శ్రీకాకుళం, మార్చి 15, మేజర్ న్యూస్:**

పేదలకు అత్యుత్తమ వైద్యం అందించడమే ముఖ్యమంత్రి సహాయనిది లక్ష్యమని అందులో భాగంగా శ్రీకాకుళం నియోజకవర్గంలో 14 మందికి,20 లక్షల 70 వేల 6 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు. శనివారం శ్రీకాకుళం విశాఖ ఏ కాలనీలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు సిఫార్సు చేసిన వెంటనే సహాయనిది నుంచి ఆర్థిక సహాయం అందించడం, ఓ గొప్ప విషయమని, పేదలకు అత్యుత్తమ వైద్య సేవలుకు రియంబర్స్మెంట్ చేయడం జరిగిందని, గతంలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గంలో ఒక్కసారి ఇంతమందికి చె క్కులు పంపిణీ చేయడం ఇదే మొదటిసారి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మునగపాక రామాలయం ప్రారంభం



**మునగపాక మార్చి 15 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక అంబేద్కర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల, వినాయక,ఆంజనేయ సాయిబాబా, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వేద పండితుల మంత్రోత్సవాలతో శనివారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఎలమంచిలి మాజీ శాసనసభ్యులు యు వి రమణ మూర్తి రాజు ( కన్నబాబు), వైసిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ సుభాషిని దంపతులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్,మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరుశురాం,పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు,వినాయక, సీతారామాంజనేయ, విగ్రహాల, ఖర్చు మాజీ శాసనసభ్యులు యు వి రమణ మూర్తి రాజు, సమకూర్చగా, శ్రీ సాయినాధుని విగ్రహం ఖర్చు సర్పంచ్ దిమ్మల అప్పారావు అందజేశారు, గుడి నిర్మాణం ప్రారంభంలో మాజీ ఎమ్మెల్యే కన్నబాబు తన సొంత నిధులు 5,34,000/,అందజేశారు,సీతారాముల వారి ఉత్సవ విగ్రహాల ఖర్చు 65,000/ బొడ్డేడ ప్రసాద్ సుభాషిని దంపతులు విరాళంగా సర్పంచ్ దిమ్మల అప్పారావు కు అందజేశారు, అనంతరం మధ్యాహ్నం భక్తులకు భారీ అన్న సమారాధన నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఆడారి గణపతి అచ్చం నాయుడు, కోనపల్లి రామ మోహన్ రావు, డొక్కా నాగభూషణం, దిమ్మల నూకరాజు, పిల్లి అప్పారావు, బేలా లక్ష్మణరావు, గణేష్, రాజాన బుజ్జిబాబు, శివ, వినోద్, ఆడారి కాశి బాబు, మల్ల సంజీవరావు, మల్ల కాశి సురేష్, మొల్లేటి నారాయణరావు, మద్దాల వీరు నాయుడు, బి గణేష్, సూరిశెట్టి రాము, కాండ్రేగుల జగన్ తదితరులు పాల్గొన్నారు

# సంపూర్ణంగా పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి.



**డుంబ్రిగుడ, మార్చి 15, మేజర్ న్యూస్:-**

యుక్త వయస్సులోనే నాణ్యతతో కూడిన సంపూర్ణమైన పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని స్థానిక ఐసిడిఎస్ సీడీపీవో నీలిమ అన్నారు. మండలంలోని కిల్లోగుడ ఇంగ్లీష్ మీడియం బాలికల ఆశ్రమ పాఠశాలలో కిషోర వికాసం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో కిషోరివికాసం పేరు ఆకారంలో పాఠశాల ఆవరణలో కూర్చొబెట్టారు. అనంతరం పోషకాహారం, ఉన్నత చదువులపై అవగాహన కల్పించారు. విద్యార్థుల పరిరక్షణకు సబీ గ్రూపులను ఏర్పాటు చేయించారు. అనంతరం కిల్లోగుడ అంగన్వాడీ కేంద్రంలో ఆ పంచాయతీ సర్పంచి తౌడమ్మ సమక్షంలో స్వచ్ఛత హీ సేవా, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ప్రధానోపాధ్యాయిని కళావతి, ఉపాధ్యాయుడు రాము, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగులపల్లి లో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర



**మునగపాక మార్చ్ 15 మేజర్ న్యూస్**

మండలంలోని నాగులపల్లి గ్రామంలో ప్రతి శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామ పురవీధుల్లో పంచాయతీ కార్యదర్శి ఎన్ రమేష్, సెక్రటరీ నాగేశ్వరరావు పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్మికులతో తడి చెత్త,పొడి చెత్త ట్రాక్టర్లో చేరవేసి, వీధులను పరిశుభ్ర చేసి, బ్లీచింగ్ పౌడర్ చెల్లి గ్రామాన్ని సుందరవందంగా తయారు చేశారు, అలాగే పి ఫోర్ సర్వే కూడా వేగవంతం చేయాలని తోటి సచివాలయ సిబ్బందితో చేయించారు, పంచాయతీ స్టాప్ పరదేశి, సూరి అప్పారావు, ఈశ్వరరావు, గాంధీ, తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా ముగిసిన పరీక్షలు

**డుంబ్రిగుడ, మార్చి 15, మేజర్ న్యూస్:-**

మండల కేంద్రంలోని డుంబ్రిగుడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఇంటర్ ద్వితీయ ఏడాది పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష కేంద్రంలో అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు. శనివారం ముగిసిన ఇంటర్ ద్వితీయ ఏడాది పరీక్షలో 179మందికి గాను. 178 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని చీఫ్ సూపరిడింటెంట్ పూర్ణేశ్వరరావు తెలిపారు.

# దేముని గుమ్మం శ్రీ వెంకటేశ్వర ఆలయంలో అన్నసమారాధన.

## -ప్రారంభించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్.సుజాత.



**అనకాపల్లి, మార్చి 15, మేజర్ న్యూస్:**

దేముని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్.సుజాత ప్రారంభించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవంలో భాగంగా మధ్యాహ్నం 12 గంటలకు దేవాలయ ప్రయాణం నందు భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్ సుజాత స్వామివారిని దర్శించుకున్న అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని పెద్దలు చెబుతుంటారు, సాక్షాత్తు కలియుగ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం అనంతరం అన్నదానం చేయడం దేవాలయానికే కాక ఈ ప్రాంత ప్రజలు భక్తులు, సుఖ సంతోషాలతో ఉంటారని, అన్నదానం అనేది ఎంతో మహత్యం కలిగినదని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, కార్య నిర్వహణాధికారి %u% రాజ సులోచన, దేవాలయం ప్రధాన అర్చకులు పులకడం గిరిబాబు, ధర్మకర్తలు గోలి మురళి, సిహెచ్ నూకరాజు, వేదుల సూర్యప్రభ, కొణతాల అరుణ, నిమ్మకాయల తులసి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నూకాంబిక అమ్మవారి హుండీ లెక్కింపు.

## -సుమారు 45 లక్షల నగదు.-20.500 గ్రాముల బంగారం.1925 గ్రాముల వెండి.



**అనకాపల్లి, మార్చి 15, మేజర్ న్యూస్:**

శ్రీ నూకాంబిక అమ్మవారికి భక్తులు హుండి ద్వారా గతేడాది అక్టోబర్ 28 నుండి మార్చి 15 వరకు మొత్తం 138 రోజులలో సమర్పించిన ముడుపులు, మొక్కుబడులను శనివారం శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానము ఉత్సవ మండపములో హుండీ లెక్కింపు నిర్వహించారు. సదరు లెక్కింపులో నగదుగా రూ. 44,65,787/- లు, బంగారం 20.500 మిల్లి గ్రాములు, వెండి 1 కేజి 925 గ్రాములు వచ్చినదన్నారు. హుండీ లెక్కింపులో ఆలయ సహాయ కమీషనరు %d% కార్యనిర్వహణాధికారి వెంపలి రాంబాబు, జిల్లా ఏసి సుధారాణి, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ వసంత కుమార్, కూటమి నాయకులు పర్యవేక్షణలో లెక్కింపు నిర్వహించారు. ఈ హుండీల లెక్కింపులో దేవస్థానము సిబ్బంది, పూజారులు, శ్రీవారిసేవ సభ్యులు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్ సిబ్బంది, అనకాపల్లి టౌన్ పోలీసులు, భక్తులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు జంతి రహదారి నిర్మాణం

**జిల్లా పరిషత్తు నిధులతో రూపురేఖలు మారిన సిసి రోడ్డు**



తెర్లాం, మార్చి 15 ( మేజర్ న్యూస్)

మండల పరిధిలోని పాములవలస గ్రామంలో ఎట్టకేలకు జంతి రహదారి నిర్మాణం శ్రీకారం చుట్టారు. కొన్ని దశాబ్దాలుగా రహదారి సౌకర్యము లేక నడిమి వీధి వాసులు రహదారి మార్గం లేక నరకం చూసామని సర్పంచ్ ప్రతినిధి చప్ప ఈశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లారు. ఆ విషయం తెలుసుకున్న సర్పంచ్ ప్రతినిధి చప్ప ఈశ్వరరావు కృషి వలన రహదారి నిర్మాణానికి మోక్షం కలిగిందని ఆ వీధి వాసులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ నిధులు ఐదు లక్షలు వెచ్చించి సిసి రోడ్డుకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ చప్ప సుధా ఈశ్వర్ రావు ఎంతో చొరవ తీసుకొని ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన ఆ రహదారి నిర్మాణాన్ని చేపట్టాలని ఆ వీధివాసుల కల నెరవేర్చాలని ఆశయంతో చేపట్టిన రహదారి నిర్మాణం చురుగ్గా జరుగుతోంది. ఎన్ని ప్రభుత్వాలు ఎంతమంది పాలకులు మారిన ఆ రహదారి నిర్మాణానికి ఏ ఒక్కరూ చొరవ చూపకపోవడంతో వర్షాకాలంలో మోకాలు నీటిలో నడవాల్సి వచ్చేదని ఆ రహదారి పొలాలకు స్మశానానికి అవసరమని తెలిసిన ఏ ఒక్క ప్రజా ప్రతినిధి పట్టించుకోకపోవడం దురదృష్టంగా వారు భావించారు. ఇప్పటికే మా తల సహకారం అయిందని రహదారి నిర్మాణం చేపట్టిన సర్పంచ్ ప్రతినిధి చప్ప ఈశ్వరరావు ఆ వీధివాసులు ధన్యవాదాలు తెలిపారు.

# అర్జున్ వలస పాఠశాలలో స్మార్ట్ క్లాస్ రూమ్ ప్రారంభం



రణస్థలం, మార్చి 16, మేజర్ న్యూస్:

యూత్ క్లబ్ బెజ్జిపురం స్వచ్ఛంద సేవా సంస్థ ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ బెంగళూరు వారి సహకారంతో ఎడ్యుకేట్ ఫార్వర్డ్ వారు రణస్థలం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - అర్జునవలస లో స్మార్ట్ క్లాస్ రూమ్ కొరకు అవసరమైన లక్ష రూపాయలు విలువగల ప్రొజెక్టర్, లాప్టాప్, స్క్రీన్, స్పీకర్స్ ను మండల విద్యాశాఖాధికారి ఎ. త్రినాధరావు గారు, బి. లావణ్య గారు మరియు వై. సి.బి - ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ యం.ప్రసాద రావు గారి చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.భాస్కరరావు గారికి అందజేసి స్మార్ట్ క్లాస్ రూమ్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వై. సి. బి - ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పి. మాధవి మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల సెక్రటరీ సిహెచ్. జనార్ధన రావు మరియు బెజ్జిపురం యూత్ క్లబ్ కమ్యూనిటీ నిర్వాహకులు వై.శంకరరావు, ఎ. రమణమూర్తి గారు పాల్గొనడం జరిగింది. అలాగే స్మార్ట్ క్లాస్ రూమ్ ఇన్చార్జ్ గా బి. నరసింహులు గారిని నియమించడం జరిగింది.

# విద్యార్థులచే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రపై ర్యాలీ



సారవకోట, మార్చి 15, మేజర్ న్యూస్:

సార వ కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్ఎం ఆర్ రామకృష్ణ ఆధ్వర్యంలో పాఠశాల స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై ర్యాలీ ప్రతిజ్ఞ పరిసరాలు పరిశుభ్రత వంటి కార్యక్రమాలు నిర్వహించారు ఇదే మాదిరిగా సారవకోట మండలంలో ఉన్న మొత్తం 85 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఆవరణల చుట్టూ ఈ కార్యక్రమం శనివారం నిర్వహించినట్లు ఎంఈఓ ఎంవి రమణ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 కే భూలక్ష్మి పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు.

# పలు పనులు కార్యక్రమాలపై పరిశీలించిన అధికారులు

సారవకోట, మార్చే 15, మేజర్ న్యూస్:

సారవకోట మండలంలో సవర కురుడింగే రోడ్డు అలుదు మంచినీటి సరఫరా ప్రధాన ట్యాంకు గ్రామాలలో వీధి కాలువలు అలాగే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు శనివారం ఎంపీడీవో పి వ ఎం మోహన్ కుమార్ ఈఓపిఆర్డి ప్రభాకర్ రావు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో సిహెచ్ నారాయణరావు కలిసి ఈ కార్యక్రమాలు నిర్వహించి పరిశీలించారు ఈ కార్యక్రమాలు పర్యవేక్షణలో స్థానిక పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు



# పరిశుభ్రత కొరవడింది

**- స్వచ్ఛంద్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎంపీడీవోకు విన్నవించిన వ్యాపారస్తులు**

కోటబొమ్మాళి, మార్చి 15, మేజర్ న్యూస్:

కొత్తపేట గ్రామ ప్రధాన రహదారిలోని పరిశుభ్రత కొరవడిందని వ్యాపారులు, గ్రామస్థులు ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్ దృష్టికి తీసుకువచ్చారు. శనివారం జరిగిన స్వచ్ఛంద్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ఆదికారులు ముందు పారిశుభ్రత గూర్చి



వివరించారు. ముఖ్యంగా పారిశుద్య కార్మికులు నెలకు ఒక సారి వచ్చి రోడ్డు శుభ్రపరిచి చెత్తను తొలగిస్తున్నారని, ఆ తరువాత చెత్తకుప్పలకు అగ్గి మంటలు వేసి వెళ్లిపోతున్నారని వారు తెలిపారు. షాపులు నుంచి వారికి ప్రతీనెల డబ్బులు కూడా ఇస్తున్నామన్నారు. ఏదిఏమైన అధికారులు పరిశు భ్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలని వారు అంతా కోరారు.

# ప్రభుత్వ ఆదేశించిన అన్ని సర్వేలు సకాలంలో పూర్తిచేయాలి

**ఎంపీడీవో ఫణీంద్రకుమార్**



కోటబొమ్మాళి, మార్చి 15, మేజర్ న్యూస్:

ప్రభుత్వం ఆదేశించిన అన్ని సర్వేలు సకాలంలో పూర్తిచేయాలని ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్ అన్నారు. మండలం చీపుర్లపాడు సచివాలయాన్ని శనివారం అకస్మికంగా సందర్శించి ఉద్యోగుల హాజరు , ప్రస్తుతం నిర్వహిస్తున్న వర్క్ ఫ్రం హెూం, పి-4 సర్వేలో ప్రగతి, ఇంటిపన్ను వసూలు, స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణఆంధ్ర కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, ఉద్యోగులంతా సమయపాలన పాటించాలని, అన్ని సర్వేలు సకాలంలో పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి రవీంద్రబాబుని ఆదేశించారు. అలాగే కన్నేవలస పంచాయతీ కార్యదర్శి వనజకు చెత్త నుంచి సంపద కేంద్రం నిర్మాణంను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ జే. అనందరావు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్ని వదిలేసి సంపాదించే సంపాదన

# ఏదీ కూడా నా దృష్టిలో సంపాదన కాదు

సారవకోట, మార్చి 15, మేజర్ న్యూస్:

పిల్లల్ని వదిలేసి సంపాదించే సంపాదన ఏదీ కూడా నా దృష్టిలో సంపాదన కాదు మైత్రి ఎడ్యుకేషన్ సొసైటీ అద్ద పనస బీవీకే పాఠశాల కరస్పాండెంట్ వాడ పున్నయ్య మాస్టారు అధ్యక్షతన డాక్టర్ మాకేన సతీష్ వ్యక్తిత్వ వికాస నిపుణులు బెంగుళూరు వారి ఆధ్వర్యంలో మనుషులు యొక్కవ్యక్తిత్వ వికాసం పై ప్రస్తుతం లోకంలో జరుగుతున్న జనరేషన్ గురించి మరియు అనారోగ్యాల గురించి తత్వం గురించి ఆలోచన విధానం గురించి పలు రకాల జబ్బులు గురించి డబ్బులు సంపాదన గురించి మనుషులకు ఉన్న అలవాట్లు గురించి సెల్ ఫోన్లు వాడకం వలన జరిగే అనర్థాలు నష్టాలు గురించి మనిషి జీవన శైలి గురించి మంచి అలవాట్లు గురించి ముందుగా మనసులు చిన్నచిన్న విజయాలను ముందు అలవాటు పడితే అవే పెద్ద పెద్ద విజయాలను సాధించ గలరని మరి పిల్లలు ప్రస్తుత మనోభావాలు గురించి ప్రస్తుత మానవుడు పలు రకాల గురించి ఎలా అలవాటులకు గురవుతున్నారని ప్రతి వ్యక్తికి ముందుగా మనుషులుటీ బి పెరాలసిస్ క్యాన్సర్ వ్యాధి బారిన పడి మరణిస్తున్నారని పిల్లలు కు తల్లిదండ్రులు పెంపకం పట్ల మనిషి ఆత్మవిశ్వాసం సమస్యలు గురించి మనిషి మనోభావాలు గురించి పిల్లలు పెంపకమే ఒక కల అని కలయే ఒక పెంపకం మనుషులు ప్రేమాభిమానాలు గురించి ఎలా ఉండాలో అనేక విషయాలు గురించి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎం.వి రమణ దుర్గాప్రసాద్ అమ్మడు మార్పు వెంకటరమణ ప్రసన్నకుమార్ ఈ తల్లిదండ్రుల మైత్రి సభకు హాజరై నారు.

# స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సహకారం

మెలియాపుట్టి. మార్చి 15. మేజర్ న్యూస్ :

పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ను సాధిద్దామని తద్వారా స్వర్ణాంధ్ర సాకారం అవుతుందని మెలియాపుట్టి మండల స్పెషల్ ఆఫీసర్ ఎల్. మధు అన్నారు. శనివారం మెలియాపుట్టి మండలం జోదూరు గ్రామ సచివాలయం ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయం ఆవరణలో



అధికారులు, ఉపాధి వేతన దారులు పరిసరాలను పరిశుభ్రం చేశారు. సచివాలయ ప్రాంగణంలో అధికారులు మొక్కలు నాటారు. అలాగే మెలియాపుట్టి వ్యవసాయ కార్యాలయం ఆవరణలో మొక్కలను తొలగించి పరిశుభ్రత చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీ. నరసింహ ప్రసాద్, టిడిపి నాయకులు భాస్కర్ గౌడ్, జీరు బుడ్డు,ఉపాధి ఏపీ ఓ.టి రవి, ఎం ఈ ఓ లు ఎస్ దేవేంద్రరావు, పద్మనాభరావు, ఏవో ఎస్ . దాన కర్ణుడు,ఈసీ ఆదినారాయణ రెడ్డి , బిటి నాయుడు,హౌసింగ్ ఏఈ గణేష్ ,వెలుగు ఏపిఎం త్రినాధమ్మ,సచివాలయ సిబ్బంది ,తదితరులు ఉన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వార్షికోత్సవం



సారకోట, మార్చి 15, మేజర్ న్యూస్:

అర్లి గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వార్షికోత్సవము ఆదివారం జరుగును మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమము నిర్వహించబడును రాత్రికి కళాకారుల చే నాటకారంగా కళా ప్రదర్శన ప్రదర్శింపబడును ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించబడును వివిధ రకాల పూజా కార్యక్రమాలు స్థానిక సర్పంచ్ తాడేల రామదాసు పూర్ణిమ మరియు గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడును.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



కోటబొమ్మాళి, మార్చి 15, మేజర్ న్యూస్:

ప్రజల నుంచి స్వీకరించే ప్రతి వినతను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం నిమ్మాడ తన కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినత పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు వివరించారు. అలాగే విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని పలువురు రైతులు మంత్రికి కోరగా త్వరలో రైతులకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని రైతులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలలా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జెడ్పీ హెచ్ స్కూలుకు బెంచీలు వితరణ

మెలియాపుట్టి. మార్చి 15. మేజర్ న్యూస్:

మెలియాపుట్టి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సుమారు మూడు లక్షల రూపాయలు విలువ చేసే విద్యార్థులకు అవసరమైన బెంచీలను గ్రామస్తులు పాఠశాలకు శనివారం అందజేశారు.గత మూడేళ్లుగా 10వ



తరగతి పరీక్షలకు బెంచీలు సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాసేందుకు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు . ఈ నేపథ్యంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బూరగాన చిన్నబాబు పలుమార్లు ఉన్నతాధికారులతో పాటు గ్రామ పెద్దలు దృష్టికి తీసుకువెళ్ళడంతో మాజీ ఎంపీపీ మాడుగుల రామారావు,రాజామోహన్ మాస్టర్ తదితరులు సుమారు మూడు లక్షలు పైగా విరాళాలు సేకరించి విద్యార్థులకు అవసరమైన బెంచీలు తయారు చేయించారు. ఈ బెంచీలు వారు మండల స్పెషల్ ఆఫీసర్ ఎల్ మధు, ఎంపీడీవో పీ నరసింహ ప్రసాద్ కు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణపతి రావు కు అందజేశారు.విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలప్రారంభం



సారవకోట, మార్చి 15, మేజర్ న్యూస్:

సారవకోట మండలంలో సార్వకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం సారవకోట ఆలుదు తరలి గిరిజన ఆశ్రమం పాఠశాల చిన్న కట్టాలపాడు సవర బొంతుగిరిజన బాలికల ఆశ్రమం పాఠశాల సారవకోట కేజీబీవీ బాలికల పాఠశాల నవ తేజ ప్రైవేట్ పాఠశాల ల చదువుకున్న మొత్తం విద్యార్థులు 301 10వ తరగతి పరీక్షలలో సోమవారం నుండి జరుగు పబ్లిక్ పరీక్షలో పాల్గొంటున్నట్లు మరియు బుడితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 176 మంది విద్యార్థులు ఇదే పాఠశాలలో పబ్లిక్ పరీక్షలకు హాజరు అవుతున్నట్లు ఎంఈఓ ఎంవి రమణ తెలిపారు అలాగే పరీక్షలు రాసే గదులలో తగిన సౌకర్యాలు పై పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు శనివారం విద్యార్థులకు వీడ్కోలు సభలు మరియు హాల్ టికెట్లు హెచ్ఎంలు పంపిణీ చేశారు.

# శ్రీ కోదడ్డ పనస స్వయంభు అయ్యప్పస్వామి

సారవకోట, మార్చి 15, మేజర్ న్యూస్

సారవకోట మండలం శ్రీకాకుళం జిల్లా ఆంధ్ర ప్రదేశ్ ఈరోజు అనగా తేదీ 15 మార్చి 2025న శ్రీ గణేష్ గురు స్వామి శ్రీకాకుళం వారిచే స్వామివారికి పూజ అభిషేకములు ఘనముగా నిర్వహించడం జరిగినది.

# ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలి

శ్రీకాకుళం, మార్చి 15, మేజర్ న్యూస్

గిరిజనలు సాగుచేస్తున్న కొండపోడు వ్యవసాయం లో ముఖ్యముగా చీపురు కు గిట్టుబాటు ధర కల్పించి దళారులు వ్యవస్థను అరికట్టండి ఉమ్మడి జిల్లాలు శ్రీకాకుళం మరియు మన్యం పార్వతీపురం జిల్లాలో ఎక్కువుగా గిరిజనలు కొండపోడు లలో చీపురు పంట ను పండిస్తున్నారు.గిరిజనలు ప్రస్తుతం చీపురు అమ్ముకోడానికి సరైన గిట్టుబాటు ధర లేక దళారులువచ్చి చీపురు 20 రూపాయలు లేదా 30 రూపాయలకు తీసికుంటాం ( కొంటాం ) అని ప్రతి గిరిజన గ్రామాలు, గూడలు వచ్చి అడుగుచున్నారు.కొండపోడు ఎంతో కష్ట పడి బాగు చేసి చీపురు పంట పండిస్తే చీపురకు కనీసం గిట్టుబాటు ధర లేక దూరపు ప్రాంతాలకు తీసికి వెళ్లలేక అమ్ముకో లేక దళారులు వ్యాపారస్తులు అందరు ఏకమై మద్దతు ( ఎక్కువ ) ధర కు అడకగా వారు అడిగిన ధరకు ఇవ్వలేక గిరిజనలు దళారులు చేతిలో మోష పోతున్నారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి చొరవ చూపించి చర్యలు తీసికొని గిరిజనలు పండించిన చీపురు కు మద్దతు ధర కనీసం 120 రూపాయలు ధర కు కొనుగోలు చేసేటట్లు ద్వారా గాని వెలుగు సంస్థ ద్వారా గాని కొనుగోలు చేసే టట్లు చర్యలు తీసుకోని గిరిజనలు పండించిన చీపురు పంటను దళారులు చేతిలో మోష పోకుండా చర్యలు తీసికుంటారని గిరిజన ఐక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి. లక్ష్మీనారాయణ గిరిజన సంఘాలు, గిరిజన రైతులు తరుపున గిరిజనలు పండించిన చీపురకు మద్దతు ధర కల్పించి ఆదుకుంటారని కోరుచున్నాము.

# స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పునర్వినియోగ వస్తువులపై అవగాహన

**- ఎంపీడీవో ఫణీంద్రకుమార్**

కోటబొమ్మాళి, మార్చి 15, మేజర్ న్యూస్:

ప్రతి నెలలో మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర (స.స) కార్యక్రమంలో ప్రతి ఒక్కరు సింగిల్ యూజ్ (పునర్వినియోగ) వస్తువుల వాడకంపై పరిషత్ అభివృద్ధి అధికారి కుప్పిలి ఫణీంద్రకుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మండల పరిషత్ సిబ్బంది, వెలుగు,




ఉపాధిహామీ సిబ్బందితో మండల పరిషత్ కార్యాలయం నుంచి కొత్తపేట వరకు ర్యాలి నిర్వహించి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి ప్లాస్టిక్ నిషేదంపై పలు దుకానదారులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉపాధి హామీ వేతనదారులతో జంగిల్ క్లియరెన్స్తో పాటు, పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. అలాగే మండలంలో వివిధ గ్రామాల్లో కంపోస్టు పిట్స్, ఇంకుడు గుంతల నిర్మాణం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ జే.అనందరావు, సూపరెండెంట్ మంగరాణి, ఉపాధిహామీ ఏపీవో జి. హరిప్రసాద్, చీపుర్లపాడు టీడీపీ నాయకులు చల్ల రాము, పలువురు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసిన

# సర్పంచుల సంఘం అధ్యక్షులు



రణస్థలం, మార్చి 16, మేజర్ న్యూస్:

రాష్ట్ర మంత్రివర్యులు, శ్రీకాకుళం జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు శనివారం కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. గత ప్రభుత్వం పంచాయతీలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, అలా కాకుండా కూటమి ప్రభుత్వం పంచాయతీలకు పెద్దపీట వేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్నందున ధన్యవాదాలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ చాంబర్ ఉపాధ్యక్షులు అన్నేపు రామకృష్ణ, ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట రమణ , పైడి భీమవరం సర్పంచ్ ప్రతినిధి రౌతు శ్రీనివాసరావు , మధుపాం సర్పంచ్ భాగాది అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రబీ సీజన్లో రైతులకు తప్పని క(న)ష్టాలు

**- నీరు లేక ఎండిపోతున్న వరి - అందోళనలో అన్నదాత**



కోటబొమ్మాళి, మార్చి 15, మేజర్ న్యూస్:

అప్పులు చేసి పంట కోసం పెట్టుబడి పెట్టిన రైతులు సాగుకు నీరులేక అందోళన చెందుతున్నారు. ఈ ఏడాది రబీ సీజన్లో వరి, వేరుశెనగ, జొన్న సాగు చేసిన రైతులకు కష్టాలు తప్పడం లేదు. నవంబర్, డిసెంబర్ నెలల్లో పంటలు వేసుకున్న రైతులు సాగునీరు అందించేందుకు అవస్థలు పడుతున్నారు. జనవరి నెల నుంచి ఇప్పటి వరకు ఇంజిన్ల ద్వారా సాగునీరు అందించి పంటను కాపాడుకుంటూ వచ్చారు. అయితే ప్రస్తుతం చెరువులు, కాలువలు ఎండిపోవడంతో చెరువుల్లో గుంతలు తవ్వినా వచ్చేనీరు సరిపోకపోవడంతో పంట మధ్యలో సాగునీరు అందించలేక దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిరదని వాపోతున్నారు. వరి పంటకు ఎన్ను వచ్చే సమయంలో ఇలాంటి దుస్థితి ఏర్పడిరదని విచారణ వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ ఏడాది మార్చి నెలాఖరు వరకు వంశధార ప్రధాన కాలువ ద్వారా రైతులకు సాగునీరు అందేది. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికే సాగునీరు అందించలేని దుస్థితి ఏర్పడడంతో కూటమి ప్రభుత్వం తీరుపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరి వరకు అయినా ప్రధాన కాలువ ద్వారా సాగునీరు అందిస్తారనే ఆశతో రైతులు విస్తరంగా పంటలు వేసుకున్నారు. పాలకులు, అధికారులు సాగునీరు ఇవ్వలేని దుస్థితితో ఉంటారని అనుకోలేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే వంశధారనది, రిజర్వాయర్లో నీటి నిల్వలు పూర్తిగా తగ్గిపోయాయని, జనవరి నెలాఖరు నాటికే నీరు తగ్గినప్పటికీ రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందించేందుకు ప్రయత్నాలు చేశామని, గత కొన్ని రోజులుగా



వర్షాలు లేకపోవడం వలన ఇబ్బందికర పరిస్థితులు ఏర్పాడాయని వంశదార అధికారులు చెబుతున్నారు. కాగా సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని, ఇప్పటికే అప్పులు చేసి పెట్టుబడులు పెట్టామని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అర్థికంగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.